19-02Pg1exHMNWJQETC.qxd:19-02Pg1exHMNWJQETC.qxd 1/1/02 6:45 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
19-2-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 18 పేజీలు: 14 వెల: 6.50

మహాకుంభ్‌లో ఇప్పటికి 55 కోట్ల మంది పుణ్యస్నానం 5లో

లోయలో పడిన బస్సు: 51 మంది దుర్మరణం

# ఇక ఆక్వాలో అద్భుత ఫలితాలు



మంగళవారం ఆక్వా టెక్ 2.0 కాన్ క్లేవ్‌లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి అచ్చెన్నాయుడు,సిఎస్ విజయానంద్

## ప్రకృతి సేద్యం ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్త డిమాండ్

### రాష్ట్ర జివిఎలో ఆక్వా వాటా 8.8శాతం: సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఫిబ్రవరి 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆక్వారంగంలో సాంకేతికతను వినియోగించడంతో అద్భుత ఫలితాలు సాధించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి ఆక్వారంగం అభివృద్ధి యంత్రం(గ్రోత్ ఇంజన్)గా నిలుస్తుందని సిఎం అన్నారు. టెక్నాలజీ వాడకం, నూతన పద్ధతులతో ఈ రంగంలో నిలకడగా 30 గ్రోత్‌రేట్ సాధ్యమేనన్నారు. మూడు రోజుల పాటు విజయవాడలోని ఓ హోటల్‌లో జరిగిన ఆక్వా టెక్ 2.0 కాన్ క్లేవ్ మంగళవారం చివరి రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. జిఎఫ్ఎస్‌టి ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ఆయన జ్యోతి ప్రజ్వలన అనంతరం కీలక ప్రసంగం చేసారు. ఆక్వారంగంలో వస్తున్న మార్పులు, అవకాశాలు, సమస్యలు, పరిష్కారాలు, పాలసీలు, టెక్నాలజీ సహకారం వంటి అంశాలపై చర్చించారు. రైతులు, ప్రాసెసింగ్ ఫ్యాక్టరీల యజమానులు, ట్రేడర్లుతో పాటు నిపుణులు ఈ కాన్‌క్లేవ్‌లో పాల్గొన్నారు. ఆక్వాలో ప్రకృతి సేద్యంతో ప్రపంచ వ్యాప్తంగా మన ఉత్పత్తులకు డిమాండ్ ఏర్పడుతుందని సిఎం వివరించారు. ప్రకృతి సేద్యంద్వారా వ్యవసాయంలో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు.ఆక్వాలో కూడా ఆ తరహా విధానాలు అమలు చేయాలన్నారు. ఆక్వా ఫీడ్‌విషయంలో తగు మార్పులు చేయాలని సిఎం అన్నారు. మన ఉత్పత్తులకు వ్యాల్యూ యాడ్ చెయ్యడం ద్వారా రైతులు ఎక్కువ ఆదాయం పొందవచ్చని సిఎం చెప్పారు. ప్రస్తుతం 4 లక్షల ఎకరాల్లో ఆక్వాను సాగు చేస్తున్నారని...202930నాటికి 10 లక్షల >>2



మంగళవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ 2లో

# ఖతార్, భారత్ మధ్య కొత్త వాణిజ్య ఒప్పందం

### వచ్చే ఐదేళ్లలో 28 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం లక్ష్యం

### ప్రధాని మోడీతో ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ బిన్ అమ్మద్ భేటీ



మంగళవారం విజయవాడ సబ్‌జైల్లో వంశీతో ములాఖత్ తరువాత మీడియాతో మాట్లాడుతున్న మాజీ సిఎం వైఎస్ జగన్

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కూలిపోతోంది..

### తీవ్రంగా విమర్శించిన మాజీ సిఎం జగన్

### విజయవాడ సబ్‌జైల్లో ఉన్న వల్లభనేనితో ములాఖత్

### టిడిపి కార్యాలయం తగలబడలేదు: మీడియాతో జగన్

**విజయవాడ.ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కూలిపోతోందని వైకాంగ్రెస్‌పార్టీ నేత,మాజీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు.ఇందుకు వంశీ వంటి తమ పార్టీ నేతలపై పెట్టిన కేసులు నిదర్శనమన్నారు. ప్రభుత్వం తమ పార్టీనేతలపై పెట్టే ప్రతి కేసు ఇల్లీగల్ కేసే, ప్రతి కేసులోనూ వీరే బెదిరిస్తున్నారు. తిరిగి మమ్మల్నే బెదిరిస్తున్నారంటూ తప్పుడు కేసులు పెడుతున్నారు,అసలు ఎవరు, ఎవరిని బెదరిస్తున్నారు. ప్రతి విషయంలోనూ వారే తప్పుడు కేసులు పెడుతున్నారు. పారిశ్రామికవేత్తలను, రాజకీయనేతలను వదిలిపెట్టడం లేదు. ప్రతి ఒక్కరినీ వీరే బెదరించి, అవతలి వారు బెదిరిస్తున్నారంటూ అక్రమ కేసులు పెడుతున్నారు. ఇవ్వన్నీ ఊరికే పోవు. ఇవ్వన్నీ కూడా వీరికి చుట్టుకుంటాయన్నారు. అప్పుడు >>2

# మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు



మంగళవారం ఢిల్లీలో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో భేటీ అయిన మంత్రి దుర్గేష్

### ఢిల్లీలో కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌తో భేటీ అయిన మంత్రి దుర్గేష్

### పూర్తి సాయం అందిస్తామని షెకావత్ హామీ

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త ఆర్థిక సంవత్సరంలో ఏపీకి మరిన్ని పర్యాటక, సాంస్కృతిక ప్రాజెక్టులను కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ వెల్లడించినట్లు రాష్ట్ర టూరిజం, కల్చరల్ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. మంగళవారం విజయవాడ నుండి ఢిల్లీకి వెళ్లిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సాయంత్రం కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు శాస్కి స్కీమ్ ద్వారా అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు నిధులు కేటాయించినందుకు స్వయంగా కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ని కలిసి మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఏపీకి సంబంధించిన పలు పర్యాటక, సాంస్కృతిక ప్రాజెక్టులకు ఆమోదం తెలపాలని కోరగా కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. నూతన ప్రాజెక్టులకు ప్రతిపాదనలు సిద్ధం చేసుకొని వస్తే కొత్త ఆర్థిక సంవత్సరంలో మరిన్ని ప్రాజెక్టులకు ఆమోదం తెలిపేందుకు సంసిద్ధంగా ఉన్నామని కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తెలిపినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.ఈ క్రమంలో దేశంలో ఏర్పాటు చేయనున్న బుద్ధిస్ట్ సర్క్యూట్‌లో భాగంగా ఎపికి ఒక సర్క్యూట్ కేటాయిస్తామని తెలిపారన్నారు. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా సెంటర్ ఎపిలో ఏర్పాటు చేయమని మంత్రి దుర్గేష్ అడగగా అందుకు కేంద్ర మంత్రి షెకావత్ సానుకూలంగా స్పందించారన్నారు. ఎపిలో ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చర్ రిలేషన్స్, లలిత కళా అకాడమీ ఏర్పాటు, జీవీఆర్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ కాలేజీలో కళాక్షేత్ర ఆడిటోరియం, సాహిత్య అకాడమీ రీజినల్ సెంటర్ ఏర్పాటు అంశాలను మంత్రి దుర్గేష్ ప్రస్తావించగా సానుకూలంగా స్పందించారన్నారు. అదే విధంగా శ్రీశైలం మెగా టూరిజం హబ్, సూర్యలంక బీచ్, మచిలీపట్నం, నెల్లూరు మైపాడ్ బీచ్‌లు అభివృద్ధి, మంగళగిరి లక్ష్మీ నర్సింహస్వామి ఆలయం, శ్రీకాకుళంలోని అరసవిల్లి దేవాలయం, నెల్లూరులోని వేదగిరి లక్ష్మీ నర్సింహస్వామి ఆలయం, శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వరాలయాలకు సంబంధించిన పలు ప్రాజెక్టులను కేంద్రమంత్రికి వివరించారు. అరకులో నేషనల్ అడ్వెంచర్ అకాడమీ, గుంటూరులో ఫుడ్ క్రాఫ్ట్ ఇన్ స్టిట్యూట్, అమరావతిలో సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్ మెంట్, తిరుపతి ఐఐటీలో టూరిజం స్టార్టప్స్ కోసం ఇంక్యూబేషన్ సెంటర్ తదితర అంశాలను వెల్లడించగా కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించనట్లు తెలిపారు. త్వరలోనే ఎపికి పర్యాటక ప్రాజెక్టులు కేటాయించి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా పర్యాటకాభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని కేంద్ర మంత్రి తెలిపినట్లు మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు మంచి విజన్ ఉన్న నేతలుగా కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అభివర్ణించినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రాష్ట్ర పర్యాటక రంగంలో పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం న్యూఢిల్లీ పర్యటనకు వెళ్లిన మంత్రి దుర్గేష్ మంగళవారం బిజిబిజీగా గడిపారు. బుధవారం ద్వారకా ఢిల్లీలోని యశోభూమిలో జరిగే సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్ అండ్ టూరిజం ఎగ్జిబిషన్2025 ప్రారంభోత్సవంలో పాల్గొననున్న మంత్రి దుర్గేష్ రాష్ట్ర పర్యాటకరంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను ఎస్ఎటీటీఈ2025 వేదికగా వివరించనున్నారు. ఈ క్రమంలో ఢిల్లీ వేదికగా 28 రాష్ట్రాలు, 50 దేశాల నుంచి వచ్చే ప్రతినిధుల సమక్షంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర పర్యాటకరంగానికి కల్పించిన పరిశ్రమహోదా, నూతన టూరిజంపాలసీ, రాష్ట్రంలో పర్యాటక రంగానికి అనుకూలమైన పరిస్థితులు తదితర వివరాలను వివరించనున్నారు.



# రేపు ఢిల్లీ బాద్‌షా ప్రమాణం

### రామ్‌లీలామైదాన్‌లో భారీ ఏర్పాట్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** రెండున్నరదశాబ్దాల తర్వాత దేశరాజధాని న్యూఢిల్లీరాష్ట్రంలో బిజెపి పాలన పగ్గాలుచేపడుతోంది. ఇందుకోసం ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు సిద్ధం అవుతోంది. 20వ తేదీ రామ్‌లీలా మైదాన్‌లో ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారంచేస్తారు. ఆయనతోపాటే ఎనిమిది మంది కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేస్తారని బిజెపి నేతలు చెపుతున్నారు. కాగాప్రమాణ స్వీకారానికి ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్య మంత్రులు, పార్టీ చీఫ్‌లు ఇతర ముఖ్యులు హాజరవుతున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రక్షణ మంత్రిరాజ్‌నాథ్; హోంమంత్రి అమిత్‌షాలతోపాటు కేంద్రకేబినెట్‌మంత్రులు కూడా హాజరవుతారని బిజెపి కేంద్ర కమిటీ చెపుతోంది. అలాగే భారీ ఎత్తున సినీతారలు, పారిశ్రామికవేత్తలకు కూడా ఢిల్లీసర్కారు ఇప్పటికే ఆహ్వానాలు పంపించింది. ప్రమాణస్వీకారానికి ముందు కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంది. 59 మంది సినీతారలు, ప్రముఖపారిశ్రామికవేత్తలతో పాటు ఇతర దేశాల దౌత్యవేత్తలు, రాయబారులు, 20 రాష్ట్రాలముఖ్యమంత్రులు, డిప్యూటీసీఎంలు, కేంద్రమంత్రులు,బిజెపి నాయకులు పలువురు పాల్గొంటున్నారు.

# ఆంధ్రా వర్సిటీ విసిగా ప్రొ. జిపి రాజశేఖర్

### మరికొన్ని వర్సిటీలకూ విసిల నియామకం

**విజయవాడ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్టంలోని పలు విశ్వవిద్యాలయాలకు వైస్ చాన్సలర్లను నియమిస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆంధ్రా వర్సిటీ విసిగా ప్రొఫెసర్ జి.పి రాజశేఖర్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన ఐఐటి ఖరగ్‌పూర్‌లో గణితశాస్త్ర అచార్యునిగా చేస్తున్నారు. కాకినాడ జేఎన్టీయూ విసిగా ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్‌ను నియమించారు. ప్రస్తుతం ప్రసాద్ వరంగల్ నిట్‌లో సివిల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ ఉన్నారు. యోగి వేమన వర్సిటీకి విసిగా ప్రొపెసర్‌గా పి.ప్రకాశ్‌బాబును నియమితులయ్యారు. ప్రస్తుతం ఈయన హెచ్‌సియూ స్కూల్ ఆప్ లైఫ్ సైన్సెస్‌లో బయో టెక్నాల >>2

# పిఎస్‌లలో సిసి కెమెరాల వివరాలివ్వండి

## ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు




**విజయవాడ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని పోలీస్‌స్టేషన్లలో సిసి టీవి కెమెరాల పనితీరుపై నివేదిక ఇవ్వాలని ఎపి ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. 1392 పోలీస్‌స్టేషన్లు రాష్ట్రంలో ఉన్నాయి. వాటిలో1001 స్టేషన్లలో మాత్రమే కెమెరాలు ఏర్పాటు చేయడంపై వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది. 81 జైళ్లలో 1226 కెమెరాలు అమర్చగా 788 మాత్రమే పనిచేస్తున్నాయని, పాడైన వాటి మరమ్మతులకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు స్టేషన్ ప్రాంగణం మొత్తం కనిపించేలా సిసి కెమెరాలు ఏర్పాటు చేశారా,లేదా అనేది పరిశీలించి రాష్ట్ర ఐటీ విభాగ ఉన్నతాధికారికి నివేదికలు సమర్పించాలని డీఎస్పీలందరికీ సూచించింది. ఆ నివేదికలను తమ ముందుంచాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. పోలీస్‌స్టేషన్లు జైళ్లలో సిసి కెమెరాల ఏర్పాటు వీడియో స్టోరేజ్ సామర్థ్యం ఎంత? ఎన్ని రోజులు ఫుటేజ్‌ను భద్రపరుస్తున్నారు. తదితర వివరాలతో అఫిడవిట్ వేయాలంది. ఈ కేసులో విచారణను మార్చి 10కి వాయిదా వేసింది.హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్.రఘునందన్‌రావు, జస్టిస్ కుంచం మహేశ్వరరావుతోకూడిన ధర్మాసనం సోమవారం ఈ ఉత్తర్వులిచ్చింది. అన్ని ఠాణాలు కారాగారాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు రాష్ట్రంలో పూర్తిగా అమలు కాలేదంటూ న్యాయవాది తాండవ యోగేష్ గతంలో హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం వేశారు. సిసి కెమెరాల ఏర్పాటు ప్రక్రియ పూర్తి చేయాలంటూ 2019 జులై 15న కోర్టు ఉత్తర్వులిచ్చింది. వాటికి అధికారులు కట్టుబడలేదంటూ యోగేష్ వేసిన కోర్టుధిక్కరణ వ్యాజ్యంపై సోమవారం హైకోర్టు విచారణ జరిపింది. ప్రభుత్వ న్యాయవాది విష్ణుతేజ వాదనలు వినిపిస్తూ లాకప్ ఉన్న పోలీస్‌స్టేషన్లలో కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. పాడైన వాటిని బాగుచేసే బాధ్యతను రెండు ఏజెన్సీలకు అప్పగించామన్నారు. పిటిషనర్ వాదనలు వినిపిస్తూ ఇప్పటికీ 391 స్టేషన్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయలేదన్నారు. కటారు గోపిరాజు అనేవ్యక్తిని అక్రమంగా నిర్బంధించారంటూ పల్నాడు జిల్లా మాచవరం పోలీసులపై దాఖలైన పిటిషన్‌ను సైతం పైన పేర్కొన్న కోర్టుధిక్కరణ కేసుతో కలిసి విచారిస్తామని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులో సిసి టివి ఫుటేజ్ కాలిపోయిందంటూ మాచవరం పోలీసులు గతంలో కోర్టుకు నివేదించారు.

# బోర్డు సభ్యుడికి 'రూల్స్' వర్తించవా?

### తన కోసం మహాద్వారం తెరవాలంటూ ఆలయ సిబ్బందితో దురుసుగా ప్రవర్తించిన కర్ణాటక మెంబర్ నరేశ్ కుమార్



**తిరుమల,ఫిబ్రవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి సన్నిధిలో విఐపిలూ సామాన్యభక్తులేనని, హడావిడి, ఆర్భాటం చేయొద్దని స్వయంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు హితవుపలికినా మార్పుమాత్రం కనిపించడంలేదు. ఇందుకు తాజా నిదర్శనంగా దేవుని దర్శనం చేసుకుని ఆలయం వెలుపలకు రావడానికి పడికావలి ముందున్న మహాద్వారం గేట్‌ద్వారా బయటకు వచ్చేందుకు బోర్డు సభ్యుడు రావడం, అక్కడ విధుల్లో ఉన్న ఉద్యోగి నిరాకరించడంతో రగడ చోటుచేసుకుంది. మంగళవారం ఉదయం ఈ సంఘటన ఆలయం ప్రాంగణంలోనే జరిగింది. అయితే ఆ బోర్డుసభ్యుడి వెనుకనే వచ్చిన ఇద్దరు అధికారులు కూడా ఈ తతంగంపై నోరుమెదపకపోవడం మరీ చోద్యంగా మారింది. కర్నాటకకు చెందిన బోర్డుసభ్యుడు నరేశ్‌కుమార్ మంగళవారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి వెళ్లాడు. స్వామివారిని దర్శనం చేసుకుని ఆశీస్సులందుకున్నాడు. వేదపండితుల వేదాశీర్వచనం అనంతరం ఆయన ఆలయం వెలుపలకు రావడానికి మహాద్వారం గేట్ వద్దకు చేరాడు. ఆ సమయంలో గేట్‌లో విధుల్లో ఉన్న ఓ అటెండర్ స్థాయి ఉద్యోగి ఈ గేట్ తెరవడానికి లేదని, పై అధికారుల ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ ఆలయం వెలుపలగేట్‌ద్వారా వెళ్లాలని కోరాడు. అయితే తానూ బోర్డుసభ్యుడినని ఆయన సిబ్బందిపై విరుచుకుపడ్డాడు. తానే వచ్చినా గేట్ తెరవవా అంటూ >>2

# ఎర్రచందనానికి గ్లోబల్ టెండర్లు

## రూ. 500 కోట్ల ఆదాయంపై ప్రభుత్వం ఆదేశాలు



**రాజంపేట అర్బన్ ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా అటవీ శాఖ వద్ద పేరుకుపోయి ఉన్న నిల్వలను విక్రయించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం రాష్ట్రంలో స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం నిల్వలను గ్లోబల్ టెండర్ల ద్వారా విక్రయించేందుకు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ఎండి డాక్టర్ ఆర్.పి. ఖజురియ టెండర్ ఉత్తర్వులను జారీ చేశారు. 1990 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అటవీ శాఖ వద్ద ఉన్న ఎర్రచందనం నిలువలను విక్రయించే ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీకారం చుట్టాయి. తాజాగా కూటమి ప్రభుత్వం 21 సారి టెండర్లను ఆహ్వానించింది. గత ఏడాది నవంబర్లో కూడా విక్రయించాలని టెండర్లను పిలిచింది.అయితే ఆశించిన స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో స్పందన లభించలేదు. దీంతో అనుకున్న స్పందన లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ఎర్రచందనం విక్రయించేందుకు వెనక్కు తగ్గింది. తాజాగా మరోసారి 905 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం దుంగలను విక్రయించేందుకు టెండర్లను ఆహ్వానించడం జరిగింది. అంతర్జాతీయ మార్కెట్లో ఏ గ్రేడ్ ఎర్రచందనం విలువ 75 లక్షలకు తక్కువ లేదని సమాచారం. అయితే గత నవంబర్లో జరిగిన టెండర్లలోఅంతర్జాతీయ మార్కెట్లో గతంలో రాష్ట్రంలో నిలవలను కైవసం చేసుకునేందుకు కొందరు సిండికేట్‌గా మారినట్లు కూడా ప్రచారం ఉంది. అందుకే టెండర్లలలో ఎర్రచందనం నిల్వలను కొనుగోలు చేసేందుకు తక్కువ రేటు కోట్ చేసినట్లు తెలుస్తోంది. తాజాగా టెండర్ ప్రక్రియ ప్రకారం ఈనెల 28న మొదటి విడత ఈ టెండర్ కం వేలం జరగనుంది. రెండో విడత మార్చి 13న నిర్వహిస్తారు. ఇప్పటికే రాజంపేట, భాకరాపేట, పీలేరు ప్రాంతాల నుంచి ఎర్రచందనం దుంగలను తిరుపతి సెంట్రల్ డిపోకు తరలించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఎర్రచందనం స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకున్న 5300 మెట్రిక్ టన్నులు ఉన్నాయని అధికారిక వర్గాల ద్వారా తెలిసింది. కనీసం ఈ ఏడాది 500 కోట్ల రూపాయల ఆదాయం లభించే అవకాశాలు ఉన్నట్లు శాఖ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే ఏమాత్రం ఆదాయం వస్తుందో వచ్చే నెలకి గాని తెలియదు.

# హైకోర్టులో వల్లభనేని పిటిషన్

**విజయవాడ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ హైకోర్టులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పిటిషన్ దాఖలు చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి కాసరనేని వెంకట పాండురంగారావుపై గత ఏడాది జరిగిన దాడికి సంబంధించి నమోదైన కేసులో పోలీసులు తనను ఇరికించే అవకాశం ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు వంశీ ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టును కోరారు. పాండురంగారావుపై దాడి ఘటనలో తనకు ఎలాంటి సంబంధంలేదు. పోలీసులు రాజకీయ కారణాలతో తనను నిందితునిగా చేర్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. తనతో పాండురంగారావుకు గతంలో ఉన్న రాజకీయ విభేదాలతో ఇప్పుడు తనను లక్ష్యంగా చేసుకుని ఈ కేసులో ఇరికించాలన్న ఉద్దేశంతో పోలీసులు ముందుకు వెళ్తున్నారని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు వల్లభనేని వంశీ.



మంగళవారం ప్రయాగ రాజ్ త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు చేస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ దంపతులు, కుమారుడు అకీరానందన్, మిత్రుడు త్రివిక్రమ్

# కుంభమేళా పవిత్ర సంగమంలో పుణ్య స్నానాలు చేసిన పవన్ దంపతులు

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతి:** డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ప్రయాగ్‌రాజ్ త్రివేణి సంగమంలో మహాకుంభ మేళా సందర్భంగా కుటుంబ సమేతంగా పుణ్యస్నానాలు చేశారు. మంగళవారం ఉదయం హైదరాబాదు నుంచి నేరుగా ఆయన సతీసమేతంగా ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్ వద్ద త్రివేణి సంగమం చేరుకున్నారు. పవన్ సతీమణి అన్నా లెజినోవా, కుమారుడు అకిరానందన్ తదితరులు అక్కడ పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం మహా కుంభమేళాలో... పితృదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.144 ఏళ్లకు ఒకసారి వచ్చే మహాకుంభమేళాకు రావడం తన అదృష్టమని ఆయన తెలిపారు. భారతీయ సాంస్కృతీక జీవనం అపూర్వమన్నారు. నదులు, నదాలను పూజించడం, పుణ్యస్నామాచరించడం భౌతికంగాను, ఆధ్యాత్మికంగా ఆనందాన్ని పంచుతా యన్నారు. సనాతన ధర్మాన్ని పాటించడమంటే మనని మనం గౌరవించుకోవడం, ఇతరులను కించపర్చడం కాదన్నారు.అది గ్రహిస్తే సనాతన ధర్మంపై ఎవ్వరు కువిమర్శలు చేయలేరన్నారు. ప్రతి ఒక్క హిందువు తప్పనిసరిగా పుణ్యస్నానం చేసి తరించాలని ఆయన సూచించారు. పవన్ కల్యాణ్ వెంట ఆయన సతీమణి అన్నా లెజినోవా,కుమారుడు అకీరానంద్‌తో పాటు మిత్రుడు, ప్రముఖ సినీ దర్శకుడు తివిక్రమ్ శ్రీనివాస్ కూడా ఉన్నారు.



మంగళవారం ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద కుటుంబసభ్యులతో పుణ్యస్నామాచిరించిస్తున్న మంత్రి సవిత

# త్రివేణి సంగమంలో పుణ్యస్నామాచరించిన మంత్రి సవిత

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికతకు, సంప్రదాయాలకు కుంభమేళాలు పునాదులని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత అభిప్రాయపడ్డారు. మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదని, కోట్లాదిమంది భారతీయుల సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. మంగళవారం ప్రయాగ్ రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద భర్త సి.వెంకటేశ్వరరావు, కుమారుడు జగదీష్‌తో కలిసి మంత్రి సవిత పుణ్య స్నానాలు ఆచరించారు. ఈ సందర్భంగా గంగానదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు కుంకుమ, పువ్వులు సమర్పించి హారతి ఇచ్చారు. పితృదేవతలకు తర్పణాలు వదిలి, బ్రాహ్మణులకు వస్త్ర దానం చేశారు. అమృత ఘడియల్లో పవిత్ర నదుల్లో పుణ్య స్నానాలు ఆచరించడం వల్ల మోక్షం లభిస్తుందని పురాణాలు, వేదాలు చెబుతున్నాయి. కుంభమేళాలు భారతీయ ఆధ్యాత్మికతకు, సంస్కృతీ సంప్రదాయాలకు పునాదులు వంటివి. ముఖ్యంగా ధర్మంపై విశ్వాసం పెంపుదలకు, ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జనకు మార్గం చూపుతాయని కోట్లాదిమంది నమ్మకంఖి అని ఒక ప్రకటనలో మంత్రి సవిత తెలిపారు.

## జ్ఞానేశ్ నియామకంపై రగడ

# అర్ధరాత్రి సిఇసియా?

### సుప్రీం ఉత్తర్వులు బేఖాతరు చేయడమే..

### హడావుడి ప్రకటన ప్రధానికి తగునా?

### ప్యానెల్ మీటింగ్‌లో డిస్సెంట్‌నోట్ ఇచ్చానన్న రాహుల్

### పిటిషన్లపై 'సుప్రీం'లో నేడు విచారణ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ పదవికి పేరునుఖరారుచేసి అర్ధరాత్రిపూట ప్రకటించడంపై రాహుల్ గాంధీ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు. సిఇసి ఇతర కమిషనర్ల నియామకానికి ఏర్పాటుచేసిన ముగ్గురుసభ్యుల ప్యానెల్ ప్రధానిమోడీ అధ్యక్షతన పనిచేస్తుంది. కమిటీలో హోంమంత్రి అమిత్‌షా, విపక్షనేత రాహుల్‌గాంధీ, న్యాయశాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్‌లు ఉన్నారు. కమిటీ ఎంపిక సమయంలోనే సుప్రీంలో కేసు నడుస్తున్నందున ఉత్తర్వులు వచ్చేంతవరకూ వేచి ఉండాల్సిందిపోయి హడావిడిగా అర్ధరాత్రిపూట ప్రకటించడం ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్‌షాలకు ఎంతమాత్రం తగదని గౌరవప్రదం కానేకాదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం సోమవారం రాత్రిపొద్దుపోయాక సిఇసిగా జ్ఞానేష్ కుమార్‌ను నియమిస్తున్నట్లుప్రకటించారు. ఇప్పటివరకూ ఆయన పనిచేసిన కమిషనర్ పోస్టుకు వివేక్‌జోషి అనే అధికారిని నియమిస్తున్నట్లు ప్రకటించారు. సమావేశంలోనే రాహుల్‌గాంధీ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు ఉత్తర్వులు వచ్చేంతవరకూ వాయిదా వేయాలని కోరారు. సుప్రీంకోర్టులో ఈ పిటిషన్లు బుధవారం విచారణకురానున్నాయి. అయినాకూడా ప్యానెల్ నిర్ణయాన్ని మార్చుకోక పోవడంతో రాహుల్ తన అసమ్మతి నోట్‌ను ప్రకటించారు. ప్యానెల్ సమావేశంలో తాను డిస్సెంట్‌నోట్ ఇచ్చానని స్వతంత్ర ప్రతిపత్తి ఉన్న ఎన్నికల సంఘం కార్యనిర్వాహక ప్రమేయం లేకుండా స్వేచ్ఛగా ఉండాలని, ఎన్నికల కమిషనర్, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ నియామకాలను రాజకీయ జోక్యంనుంచి మినహాయించాలని డిమాండ్‌చేసారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులను సైతం ధిక్కరించారని, కమిటీనుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించారని మోడీ ప్రభుత్వం కోట్లాది మంది ఓటర్ల సమైక్యత, ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతను లాగేసుకుంటున్నదని ఆయనపేర్కొన్నారు.

2023 సంవత్సరం మార్చిరెండోతేదీ సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పునుప్రకటిస్తు సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకాలను ప్రధానమంత్రి, విపక్ష నేత, సుప్రీంచీఫ్‌జస్టిస్‌ల ఆధ్వర్యంలోని కమిటీ సిఫారసులతో జరగాలని ఆదేశించిన అంశాన్ని గుర్తుచేసారు. సుప్రీంకోర్టు తీర్పు మిలియన్లకొద్దీ ఓటర్ల సమైక్యత ఎన్నికల ప్రక్రియను దెబ్బతీస్తోందన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు ఎవనువెంటనే ప్రభుత్వం 2023 ఆగస్టులో ఒకచట్టాన్ని తెచ్చి సుప్రీంకోర్టు ఉత్తర్వుల స్ఫూర్తిని దెబ్బతీసిందని అన్నారు. సుప్రీం ప్రధాన న్యాయమూర్తిని తప్పించడం న్యాయవ్యవస్థనుంచి తమ అధీనంలోకి రాజ్యాంగాన్ని తీసుకోవడమేనని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను ఒక ప్రజాప్రయోజన వ్యాజ్యంద్వారా సవాల్‌చేసారు. ఈనెల 19వ తేదీ సుప్రీంలో ఈ పిటిషన్ విచారణకు వస్తోంది. కాంగ్రెస్ పార్టీపరంగా సుప్రీంకోర్టు ఆదేశాలు వచ్చేంతవరకూ సిఇసి, కమిషనర్ల నియామకాలను పక్కనపెట్టాలని డిమాండ్‌చేస్తున్నట్లు రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## ప్రొ. జిపి రాజశేఖర్

>> జీలో సీనియర్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. రాయలసీమ వర్సిటీ వెంకట బసరవరావు, అనంతపురం జేఎన్టీయూ హెచ్.సుదర్శనరావు, తిరుమల పద్మావతి మహిళా వర్సిటి ఉమ, మచిలీపట్నం కృష్ణా వర్సిటీ కె.రాంజీ, ఆదికవి నన్నయ వర్సిటీ ప్రసన్న , విక్రమ సింహపురి వర్సిటీ అల్లం శ్రీనివాసరావు వీరంతా మూడేళ్ల పాటు ఆయా వర్సిటీలకు వీసీగా కొనసాగనున్నారు.

## 'రూల్స్' వర్తించవా?

>> చిందులు తొక్కాడు. అంతటితో ఆగకుండా మాటదురుసుగా వ్యవహరించాడు. ఈ విషయం తెలుసుకున్న కొందరు ఉద్యోగులు అక్కడకు చేరుకున్నారు. విఎస్ఒ అల్లంసురేంద్ర, ఆలయ సెక్యూరిటీ మహాద్వారం గేట్‌వద్దకు చేరుకుని బోర్డు సభ్యుడిని సర్దిచెప్పారు. చివరకు వారే దగ్గరుండి ఆయన్ను వమద్వారంగేట్ ద్వారానే బయటకు సాగనంపారు. కాగా టిటిడి ఉద్యోగి తీరుపై బోర్డుసభ్యుడు ఆగ్రహం వ్యక్తం చేయడం మరీ కొసమెరుపు.మహాద్వారం గేట్‌ద్వారా ఆలయం లోపల అర్చకులు, పండితులు, స్వాములు, అత్యవసర ఉద్యోగులు, పరకామణి కార్మికులు మాత్రమే అనుమతి ఉంటుంది. అలాంటిది బోర్డు సభ్యుడు ఇలా వ్యవహరించడం భక్తులను ఆశ్చర్యానికి గురిచేసింది.

## పోలీసు నియామక నిబంధనల సవరణ

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పోలీస్ నియామక నిబంధనలను సవరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఎస్ఐ (సివిల్) పోస్టులను 65 శాతం (గతంలో 55 శాతం) డైరెక్టర్ రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాలని సూచించింది. ప్రమోషన్ ద్వారా 30 శాతం, బదిలీల ద్వారా 5 శాతం భర్తీ చేయాలని పేర్కొంది. గత ఏడాది జులై 1 నుంచి ఏర్పడిన ఖాళీలను ఈవిధానంలో భర్తీ చేయాలని ఆదేశించింది.

రాష్ట్ర, కేంద్ర అవార్డులు పొందినవారికి కేటగిరీలను బట్టి 525 మార్కులు ఇచ్చి నియామకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది.

# ఇక ఆక్వాలో అద్భుత ఫలితాలు

>> ఎకరాలకు పెరగాలని సీఎం ఆకాంక్షించారు. అయితే కాలుష్య రహితంగా ఆక్వా ప్రయాణం సాగాలన్నారు. ఆక్వాలో ప్రధాన సమస్యగా ఉన్న కాలుష్యానికి పరిష్కార మార్గాలు ఉన్నాయని..వాటిని రైతులు, ఉత్పత్తి దారులు పాటించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ సాగు వివరాలను రిజిస్టర్ చేసుకోవాలన్నారు..అలా కాకుండా ఇష్టానుసారంగా చేస్తానంటే మాత్రం నిబంధనల ప్రకారం వ్యవహరిస్తామని చెప్పారు. ఆక్వాకు ప్రాధాన్యం అనేది తమ అభిమతమన్న సిఎం...నిబంధనల అమలకు కూడా అంతే ప్రాధాన్యం ఇస్తామని...పొల్యూషన్ విషయంలో కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఆక్వాను ప్రధాన ఆదాయ వనరుగా మార్చేందుకు ఉన్న అవకాశాలు, అధిగమించాల్సిన అవరోధాలపై ఈ సదస్సుల్లో చర్చించారు. రైతులను చైతన్య పరిచేలా...టెక్నాలజీ వాడకం పెంచేలా మూడు రోజుల పాటు పలు అంశాలపై ఇక్కడ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు.

**ఆక్వాసాగుకు రాష్ట్రం అనుకూలం..**

ఆక్వా రంగంపై నాకు ప్రత్యేక మైన శ్రద్ధ ఉంది....మన రాష్ట్రం ఆక్వా సాగుకు అత్యంత అనుకూలం. 2014 - 19 మధ్య కాలంలో నాడు ఆక్వా రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరుగా నిలిచింది. రాష్ట్ర జివిఎ(స్థూల విలువ జోడింపు)లో 8.8 శాతం ఆక్వా వాటాగా ఉంది. వియత్నాం వంటి దేశాల్లో మన కంటే తక్కువ ప్రొడక్షన్ ఉన్నా...వాల్యుయేషన్‌లో వాళ్ల ముందు ఉన్నారు. వియత్నాం ఆక్వా ఉత్పత్తుల్లో 3.9 మిలియన్ టన్నుల ఎగుమతులతో 13 బిలియన్ డాటర్లు ఆర్జిస్తుండగా, మనం 5 మిలియన్ మెట్రిక్ టన్నులు ఎగుమతి చేస్తూ 3 బిలియన్ డాలర్లు మాత్రమే ఆర్జిస్తున్నాం. మనం కూడా ఆ దిశగా ప్రయాణం చేయడానికి ఇలాంటి సదస్సులు ఉపయోగపడతాయి. మన ఉత్పత్తులను ప్రాసెస్ చేయడం ద్వారా మంచి ధరలు పొందవచ్చు. దీనికి పరిష్కారం వేస్ట్ టు వెల్త్. దీని ద్వారా సమస్యలు పరిష్కారం చూపవచ్చు అని సీఎం అన్నారు

**పభుత్వం నుంచి అన్నిరకాల ప్రోత్సావాం.**

వ్యవసాయ,అనుబంధాల రంగంల్లో ఉత్పత్తి సామర్ధ్యం పెంచడంతో పాటు సాంకేతికతను అందుకు వినియోగించుకోవాలన్నారు.టెక్నాలాజీ ద్వారా మార్కెటింగ్,ఆదాయం వృద్ధి చేసుకోవాలన్నారు.1995లో ఐటీ అన్నాను..నేడు ఎఐ అంటున్నాను. మనం టెక్నాలజీని స్వాగతించాలన్నారు. ఖర్చులు తగ్గించుకునేందుకు, నాణ్యత పెంచేందుకు ఎఐను ఆక్వారంగంలోనూ విరివిగా వాడాలి. రొయ్యల రైతులు రకరకాల వైరస్‌ల కారణంగా నష్టపోతుంటాయి. వీటి సమాచారాన్ని ఎఐ ద్వారా విశ్లేషించి ఏ జబ్బులు వచ్చే అవకాశం ఉందనేది కూడా తెలుసుకోవచ్చు.

తద్వారా సరైన మందులతో ముందుగానే తగు చర్యలు తీసుకోవచ్చు. ఎఐ అనేది నేను చెపుతుంటే కొందరు అర్థం చేసుకోవడం లేదు. కానీ తప్పదు ఏఐ టూల్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి. టెక్నాలజీ, అవకాశాలను అందిపుచ్చుకుంటేనే సత్వర ఫలితాలు వస్తాయి. డాటా ఆధారంగా రాబోయే రోగాన్ని ముందే కనిపెట్టి చెప్పవచ్చు. మరోవైపు పంటల ఉత్పత్తితో పాటు...ప్రాసెసింగ్ ఉంటేనే అగ్రో బేస్డ్ ఇండస్ట్రీకి భవిష్యత్ ఉంటుంది. ఆ దిశగా జరిగే ప్రయత్నాలకు ప్రభుత్వం అన్ని రకాలుగా పోత్సాహం అందిస్తుంది" అని సిఎం అన్నారు.

# రెడ్‌క్రాస్ సేవలు ప్రశంసనీయం

### కరోనా సంక్షోభంలో ప్రజలకు మరింత చేరువైన సంస్థ: గవర్నర్ నజీర్



మంగళవారం రెడ్ క్రాస్ సోసైటీ నూతన కార్యవర్గం మర్యాదపూర్వకంగా రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ కలుసుకున్న దృశ్యం

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** సంతృప్త సేవా కార్యక్రమాలు అందించడంలో రెడ్‌క్రాస్ ప్రశంసనీయంగా వ్యవహరిస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్‌నజీర్ వ్యాఖ్యానించారు.కరోనా సంక్షోభకాలంలో రెడ్ క్రాస్ అపూర్వ సేవా కార్యక్రమాలను నిర్వహించిందన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ తన సమాజ హిత కార్యక్రమా లను విస్తృత పరచి ప్రజలకు సేవలు మరింత చేరువ చేయాలని పిలుపునిచ్చారు. ఏపీ రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ కు నూతన చైర్మన్ గా ఎన్నికైన వై. డి. రామారావు, కోశాధికారిగా ఎన్నికైన పి. రామచంద్ర రాజు లు ప్రధాన కార్యదర్శి ఏకేఫరిడా తో కలిసి మర్యాదపూర్వకంగా రాజ్ భవన్ లో గవర్నర్ ని కలుసుకున్నారు.ఈ సందర్భంగా గవర్నర్ వారిని అభినందిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 20 రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రాలలో ప్రజలకు నాణ్యమైన రక్త సేవలు అందుతున్నాయన్నారు.

# ఖతార్, భారత్ మధ్య కొత్త వాణిజ్య ఒప్పందం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** భారత్ ఖతార్‌లమధ్య వచ్చే ఐదేళ్లలో 28 బిలియన్ డాలర్లమేర ద్వైపాక్షిక వాణిజ్యం జరగాలని రెండుదేశాలు అవగాహనకు వచ్చాయి. భారత్‌లో రెండురోజులపాటు పర్యటించిన ఖతార్ ఎమిర్ షేక్ తమిమ్ బిన్ హమద్ అల్‌థాణి ప్రధానిమోడీతో ద్వైపాక్షిక భేటీ జరిపారు. వాణిజ్యం,పెట్టుబడులు, ఇంధన రంగాల్లో పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలనినిర్ణయించారు. రెండుదేశాల ప్రజలమధ్య సత్సంబంధాలు మరింత పెరగాలని అభిలషించారు. ఖతారి ఎమీర్ తనతోపాటే భారీ ప్రతినిధుల బృందాన్ని తీసుకురావడంతో భారత్‌లో ఉన్న పెట్టుబడుల అవకాశాలు వారికి తెలుస్తాయని చెప్పారు. వ్యూహాత్మక భాగస్వామ్యంపై రెండుదేశాలమధ్య ఒప్పందంజరిగింది. ఇరువురునేతల భేటీ తర్వాత విదేశాంగశాఖ కార్యదర్శి అరుణ్‌కుమార్ ఛటర్జీ మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లలో రెండువైపులా రెట్టింపు ద్వైపాక్షిక వాణిజ్యం జరగాలని లక్ష్యం విధించినట్లు తెలిపారు. ఖతార్‌నుంచి ఎమీర్‌తోపాటు మంత్రులు, సీనియర్ అధికారులు, పారిశ్రామికవేత్తలు అనేక మంది వచ్చారు. గతంలో మార్చిలో ఖతార్ ఎమీర్‌ను భారత్‌లోపర్యటించాలని ఆదేశంలోపర్యటించిన ప్రధానిమోడీ ఆహ్వానించారు. మంగళవారం ఉదయం ఎమీర్‌ను రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధానిమోడీలు సాదరంగా ఆహ్వానించారు. సాయంత్రం ఎమీర్ గౌరవార్థం రాష్ట్రపతిముర్ము తేనీటి విందు ఇచ్చారు. అనంతరం ఎమీర్, ప్రధానిమోడీలతో కలిసి హైదరాబాద్ హౌస్‌లో చర్చలు జరిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం వంటిఏ కీలకంగా చర్చల్లో ప్రస్తావ నకు వచ్చాయన్నారు. ప్రస్తుత వాణిజ్యం రెండుదేశాలమధ్య 14 బిలియన్ డాలర్లవరకూ సాగుతోందని, వచ్చే ఐదేళ్లలో రెట్టింపుచేయాలని నిర్ణయించారు. ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ భారత్‌లో 1.5 బిలియన్ డాలర్లు పెట్టుబడుల్పు పెట్టింది. జాయింట్ బిజినెస్ ఫోరమ్ ఆధ్వర్యంలో భేటీలుకూడా జరిగాయి.

## ప్రజాస్వామ్యం కూలిపోతోంది..

>>వారి పరిస్థితి అతి దారుణంగా తయారవుతుందన్నారు. రాష్ట్రంలో దిగజారిపోయిన లా అండ్ ఆర్డర్‌కు వల్లభనేని వంశీ అరెస్ట్ అద్దం పడుతోందన్నారు. మంగళవారం మధ్యాహ్నం విజయవాడ సబ్ జైల్లో ఉన్న వల్లభనేని వంశీతో జగన్ ములాఖత్ అయ్యారు గన్నవరం టిడిపి ఆఫీసుపై దాడి కేసులో సాక్షులను బెదిరించారన్న కేసులో వంశీ అరెస్ట్ అయి జైలులో ఉన్నారు. జైలులో వంశీని జగన్ పరామర్శించారు. జగన్‌తో పాటు వంశీని కలిసిన వారిలో తలశిల రఘురాం, వంశీ సతీమణి పంకజశ్రీ ఉన్నారు.మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్నినానికి విజయవాడ జిల్లా జైల్లోకి వెళ్లేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. జగన్‌తో పాటు వంశీని కలిసేందుకు మాజీఎంఎల్ఏల్లో సింహాద్రి రమేష్‌ను మాత్రమే జైల్లోకి వెళ్లేందుకు అనుమతించారు పోలీసులు. దాదాపు అర్ధగంట ములాఖత్‌లో జగన్ వంశీతో మాట్లాడారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతుంటే అరెస్ట్ పరిణామాలు చూస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని, వంశీని అరెస్ట్ చేసిన తీరు దారుణం అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి జరిగిందని ఫిర్యాదు చేసిన సత్యవర్ధన్ కేసును ఉపసంహారించుకున్నాడు. వంశీ తప్పు చేయలేదని సత్యవర్ధన్ చెప్పినప్పటికీ తప్పుడు కేసు పెట్టారని అన్నారు. టిడిపి నేత పట్టాభి రెచ్చగొట్టడంవల్లే గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి జరిగింది. మొదట్లో వంశీ పేరు ఎక్కడా లేదు. దాడి ఘటనలో వంశీ లేరు. వంశీని 71వ నిందితుడిగా ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఘటన జరిగినప్పుడు అక్కడి నుంచి వెళ్లిపోయానని సత్యవర్ధన్ చెప్పాడు. సత్యవర్ధన్‌ను తీసుకెళ్లి తెల్లకాగితంపై సంతకం చేయించుకున్నారని జగన్ ఆరోపించారు.పట్టాభి రెచ్చగొట్టడం వల్లే గన్నవరం టిడిపి ఆఫీస్‌పై దాడి జరిగిందన్నారు. టిడిపి పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందన్నారు జగన్. వంశీకి నెలల తరబడి బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారంటూ కొత్త విషయాన్ని బయట పెట్టారు. వంశీకి బెయిల్ రాదని టిడిపి నేతలు ముందుగా వ్యాఖ్యానిస్తున్నా రంటే కేసులు ఎంత కఠిన చట్టాలతో పెట్టాలని చూస్తున్నారన్నారు.

సత్యవర్ధన్ కోర్టును తప్పుదోవ పట్టించారంటూ, ఆ మర్నాడే 11న విజయవాడ, పటమట పీఎస్‌లో సత్యవర్ధన్ మీద ఒక ఎఫ్ఐఆర్ పెట్టి, దాన్ని వారి కుటుంబ సభ్యులకు చూపించి, బెదిరించారు.ఆ మర్నాడు ఫిబ్రవరి 12న సత్యవర్ధన్ అన్నతో సత్యవర్ధన్ వద్ద ఉన్న రూ.20 వేలు లాక్కుని, అతడిని కిడ్నాప్ చేశారని, దీనిని ఎవరో చూసి తమకు చెప్పారంటూ పోలీసులకు ఒక ఫిర్యాదు చేయించి వెంటనే కేసు రిజిస్టర్ చేశారు.ఆ మరుసటి రోజు ఫిబ్రవరి 13వ తేదీ తెల్లవారుజామున వల్లభనేని వంశీని అరెస్ట్ చేశారు. ఇక్కడ ఆశ్చర్యకర విషయం ఏమిటంటే,అదే రోజు 13వ రోజు సాయంత్రం సత్యవర్ధన్ స్టేట్‌మెంట్ నమోదు చేసి, అందులో వంశీపై చెప్పించారు.అంటే కనీసం ఎవరైతే కిడ్నాప్ అయ్యారని చెబుతున్నారో.. అతడి స్టేట్‌మెంట్ నమోదు చేయక ముందే, వంశీని తెల్లవారుజామునే అరెస్ట్ చేశారంటే ఎంత కుట్రపూరితంగా ఈ అరెస్ట్ జరిగిందో అర్థమవుతోందన్నారు.



మంగళవారం మహాకుంభ్‌మేళాలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు కుటుంబ సమేతంగా పుణ్యస్నానాలు ఆచరిస్తున్న దృశ్యం

# కల్తీనెయ్యి సూత్రధారులే ఇక కీలకం!

## ఆ నలుగురికీ రిమాండ్

**తిరుమల, ఫిబ్రవరి 18ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూప్రసాదం తయారీలో కల్తీనెయ్యి సరఫరా చేశారనే ఆరోపణల కేసులో పాత్రధారులు నలుగురికీ సిబిఐ సిట్ కస్టడీ ముగిసింది. మంగళవారం సాయంత్రం ఆ నలుగురు ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, షోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక) సిఇఒ అపూర్వ వినయ్‌కాంత్ చావ్డాలను తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి వైద్యపరీక్షలు చేయించారు. వారి ఆరోగ్యం బాగానే ఉందని వైద్యులు నిర్ధారించడంతో వారిని కోర్టులో హాజరుపరచారు. న్యాయమూర్తి మళ్లీ వారికి రిమాండ్ ఆదేశించడంతో తిరుపతి సబ్‌జైల్‌కు తరలించారు. కాగా ఈ నలుగురినీ బెయిల్‌పై విడుదల చేయించేందుకు అవసరమైన చర్యలు తీసుకుని న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. సోమవారం సాయంత్రం బెయిల్ పిటిషన్ పరిశీలించిన న్యాయమూర్తి బుధవారం (నేడు)కు వాయిదా వేశారు. కల్తీనెయ్యి కేసులో సిబిఐ సిట్ బృందం లోని సిబిఐ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, డిఐజి మురలీరాంభా నేతృత్వంలోని తిరుపతి అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీలు, సిఐలు నలుగురు నిందితులను కస్టడీకి తీసుకుని ఐదురోజులు విచారణ చేశారు. టెండర్లు దక్కించుకోవడం, ఆ తరువాత నెయ్యిని నిబంధనల మేరకు సరఫరా చేయకపోవడం వంటి ఘటనల్లో అసలు కీలక సూత్రధారుల్ని పట్టుకునేందుకు సిట్ సిద్ధమవుతోంది. ఇప్పటికే ఉన్న ఆధారాలతో మరిన్ని సమాధానం రాబట్టిన సిట్ అధికారులు ఇద్దరిని కీలకసూత్రధారులుగా ప్రస్తుతానికి నిర్ధారించింది. ఆ ఇద్దరికీ నోటీసులు జారీచేసి శుక్రవారం లేదా శనివారం విచారణకు పిలుస్తోందనేది సమాచారం తెలుస్తోంది. కల్తీనెయ్యి వినియోగించారనే సంచలన భాగోతంలో పలు రకాలుగా పలు కీలక విషయాలు తెలిసినా ప్రత్యేకంగా నలుగురిని అరెస్టుచేసి రిమాండ్ నుండి కస్టడీకి తీసుకుని లోతుగా విచారణచేశారు.

చాలావరకు పొంతనలేని సమాధా నాలుఇవ్వడం, తమకు గుర్తులేదు, అప్పట్లో ఎవరో చెప్పారు,మేం నెయ్యిపంపాము అనే వివరాలు ఇవ్వడంతో సిబిఐ సిట్ అధికారులు ఖంగుతినే పరిస్థితి నెలకొంది. వేర్వేరుగా విచారణ చేస్తున్నా సమాధానాలు రాబట్టడంలో కొంత సహనంతో వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలోని పూర్వ టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, టిటిడి ఉన్నతాధికారి, కొనుగోలుకమిటీ ఏమేరకు నిబంధనలు పాటించి నెయ్యిసరఫరాకు టెండర్లు పిలిచారు, టెండర్లలో పాల్గొన్న ఐదు సంస్థలు, కాంట్రాక్టర్ల నుండి కమీషన్లు ఇచ్చుకు న్నారా? ఇందుకు ఎవరు కీలకంగా వ్యవహరించా రని సమాధానాలు సేకరించడంతో తదుపరి ముందుకు వెళ్ళనున్నారనేది ట్విస్ట్.

# విజయ్ కుమార్ ముందస్తు బెయిలుపై వాదనలు

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సమాచార,పౌరసంబంధాల శాఖ మాజీ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి ముందస్తు బెయిల్‌పిటిషన్‌పై రాష్ట్ర హైకోర్టులో వాదనలు ముగిసాయి. ఒక వర్గం మీడియాకు అనుచిత లబ్ధి చేకూర్చారన్న ఆరోపణలతో ఏసీబీ కేసు నమోదు.అదే విధంగా ఒక దినపత్రిక సిబ్బందిని, కొన్ని మీడియా పక్షాల పనిచేసిన వారికి జౌట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా జీతాలు ఇచ్చారనే అభియోగాలున్నారు.కొందరు మీడియా న్యూస్ యాంకర్లు పేరు పెట్టి విజయభాస్కర రెడ్డిని ఏకవచనంతో పిలిచేవారనని,వారిని ఉద్దేశపూర్వకంగా విజయకుమార్‌రెడ్డి ప్రోత్సా యించారనే ఆరోణలు ఉన్నాయి.వారికి ప్రత్యేక ఫ్యాకేజీలు ఐఅండ్‌పీఆర్ నిధులతోనే కొనుగోలు చేసి ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయిదీంతో ఆయనపై కూటమి ప్రభుత్వం విజిలెన్స్ ద్వారా తుమ్మా విజయకుమార్‌రెడ్డిపై విచారణకు ఆదేశాలు జారీ చేసింది.ఈ నేపథ్యంలో ఏసీబీ నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ మంజూరుకు విజయ్‌కుమార్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్. దాఖలు చేపారు.ఈ క్రమంలో విజయ్‌కుమార్‌రెడ్డి ముందస్తు బెయిల్‌పై తీర్పు రిజర్వ్ చేసినట్టు హైకోర్టు ప్రకటించింది.

## వారం - వర్జ్యం

తేది : 19-02-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
షష్ఠి ఉ.7.33
స్వాతి ఉ.10.39
వర్జ్యం : సా.4.54-6.42
దు.ఉ.12.06-12.52
శుభసమయం : ఉ.9.40-10.30
సా.5.00-6.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. సోదరుల నుండి శుభవార్తలు.

**వృషభం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. వాహనసౌఖ్యం.

**మిథునం:**రుణవత్తిడులు ఎక్కువై ఎదురై చికాకులు పెడతాయి. వాహనసౌఖ్యం.

**కర్కాటకం :** ఇంటాబయటా సమస్యలు వేధిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు.

**సింహం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ధనలాభం.

**కన్య :** మాటల చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకుంటారు. ప్రయాణాలు.

**తుల :** నూతన వస్తు, వస్త్రా, విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం:**వృత్తి, వ్యాపారాలలో లాభాలు సాధిస్తారు. విందు, వినోదాలు.

**ధనుస్సు:** చేపట్టిన పనులలో ఇబ్బందులు ఎదురైన పట్టుదలతో ముందుకు సాగుతారు.

**మకరం:** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరం.

**కుంభం:** ఎంత కష్టపడ్డా ఫలితం ఉండదు. ధనవ్యయం పెరుగుతుంది.

**మీనం :** భాగస్వామ్య వ్యాపారాలలో లాభాలు పొందుతారు. వాహనయోగం.


- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

19-2Pg3exHMNWJQEK.qxd:19-2Pg3exHMNWJQEK.qxd 1/1/02 5:44 AM Page 1



# సీమలో రూ.750కోట్లతో అత్యాధునిక ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ

## 2026నాటికి రేణిగుంట-వాడి సెక్షన్ పూర్తి



**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** రైల్వే మంత్రిత్వ శాఖ రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో సుమారు రూ.750కోట్ల అంచనా వ్యయంతో 536.57కి.మీ రైలు మార్గాన్ని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయనుంది. భారతీయ రైల్వేలోనే అత్యధిక కిలోమీటర్లను ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. ప్రస్తుతం రేణిగుంట-గుంతకల్లు-వాడి సెక్షన్‌లో ప్రస్తుతం రైళ్లు 130కి.మీల వేగంతో రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ రైళ్ల నిర్వహణలో ఎలాంటి అవరోధం,ఆలస్యం కలుగకుండ ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నల్ వ్యవస్థను డబ్లింగ్ రైలు(అప్ అండ్ డౌన్) రైలు మార్గాలను ఏకకాలంలో పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం ప్రణాళిక సిద్ధం చేసింది. గుంతకల్లు రైల్వే డివిజన్‌లో రేణిగుంట-గుంతకల్లు-వాడి మార్గంలో ఏడు రీచ్‌లుగా విభజించి పనులను ప్రారంభించింది. నాల్వార్-యర్మరాస్‌ల మధ్య 85కి.మీ, యర్మరాస్- ఆదోని 78.362కి.మీలు, ఆదోని-గుంతకల్లు 50.577కి.మీలు ఇందులో భాగంగా మొట్టమొదటగా గుంతకల్లు-మొలగవల్లి స్టేషన్ల మధ్య 23కి.మీలలో నాలుగు బ్లాక్‌లను ఏర్పాటు చేశారు. తద్వారా రైళ్ల నిర్వహణకు ఎలాంటి ఆటంకం లేకుండా రైళ్లు సజావుగా రాకపోకలు సాగించేందుకు అవకాశం కలిగింది. గుంతకల్లు-వేములపాడు మధ్య 64.1కి.మీలు, వేముల పాడు- ముద్దనూరు మద్య 63.89కి.మీలు, ముద్దనూరు-నందలూరు మధ్య 94.54కి.మీలు, నందలూరు-రేణిగుంట మధ్య 85.72కి.మీలు చొప్పున గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో మొత్తం 536.57కి.మీల మేర ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను 2026నాటికి పూర్తి చేసేందుకు రైల్వే శాఖ రేయింబవళ్లు అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. ఈ నూతన వ్యవస్థ అమలుతో రైళ్లను ఎలాంటి ఆలస్యం లేకుండా సకాలంలో రైళ్లను సమర్థవంతంగా నిర్వహణ,భద్రత,ఆపరేషనల్ ఎఫిషియెన్సీ మరింతగా పెరుగుతుంది.

# మార్చి 14న పిఠాపురంలో జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ

**విజయవాడ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మార్చి 14న పిఠాపురంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆపార్టీ మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. దీనికి జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ , ఇతర నాయకులు హాజరుకానున్నట్లు తెలిపింది. సార్వత్రిక ఎన్నికల్లో 100శాతం స్ట్రైక్ రేటుతో జనసేన విజయం సాధించిన తర్వాత నిర్వహిస్తున్న తొలి ఆవిర్భావ దినోత్సవ సభ ఇదేనని పేర్కొంది.ఈసభకు ఎన్డీఏకూటమి పక్షాలనే తలు హాజరై సందేశాలు ఇచ్చే అవకాశం ఉంది.

# ఇఎస్ఐ ఆస్పత్రిలో అధికారుల నిర్లక్ష్యంపై కఠినచర్యలు

## రాజమండ్రి హాస్పిటల్లో 9మంది సస్పెన్షన్



హాస్పటల్లో ఆకస్మిక తనిఖీ చేస్తున్న కార్మికశాఖ మంత్రి సుభాష్

**సచివాలయం, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :** ఈఎస్ఐ ఆస్పత్రిలో విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశించారు.ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ తక్షణమేచర్యలు తీసుకున్నారు. విధులను సక్రమంగా నిర్వహించని కారణంగ 5గురు వైద్యులు,4గురు కార్యాలయ సిబ్బందిని సస్పెండ్ చేశారు.సోమవారం నిర్వహించిన ఆకస్మిక తనిఖీలో,కొందరు వైద్యులు,సిబ్బంది హాజరు నమోదుచేసుకొని తమ కర్తవ్యాలను నిర్వర్తించకుండా ఆస్పత్రి నుంచి వెళ్ళి పోతున్నట్లు గుర్తించారు.మంత్రి హాజరు నమోదు పుస్తకాలను పరిశీలించగా కొందరు హాజరు నమోదు చేయకపోవడం,కొందరు హాజరు నమోదుచేసి వెంటనే వెళ్ళిపోవడం,మరికొందరు సమస్యలకు సరైన సమాధానం ఇవ్వకపోవడం వెల్లడైంది.ఈ వ్యవహారాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్న మంత్రి, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్‌ను తక్షణమే చర్యలుతీసుకోవాలని ఆదేశించారు.ఫలితంగా బాధ్యతారహితంగా వ్యవహరించిన సిబ్బందిపై సస్పెన్షన్ ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని ఈఎస్ఐ బీమా చందాదారులు మరియు వారి కుటుంబ సభ్యులకు నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి అన్నారు. రోగుల సంరక్షణలో ఏదైనా నిర్లక్ష్యం లేదా క్రమ శిక్షణా రాహిత్యాన్ని సహించ బోమని,ప్రస్తుతం విచారణ కొనసాగుతోందని, నివేదిక ఆధారంగా మరిన్ని చర్యలు తీసుకో బడతాయని మంత్రి తెలిపారు.

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్,అన్ని వైద్య సిబ్బంది, ఆస్పత్రి సిబ్బందిని తమ విధులను నిబద్ధత, సత్ప్రవర్తనతో నిర్వహించాలని, ఈఎస్ఐ పథకం కింద లబ్దిదారుల సంక్షేమానికి కృషిచే యాలని కోరారు.

# శివరాత్రి సందర్భంగా ప్రత్యేక బస్సులు

**విజయవాడ, ఫిబ్రవరి18, ప్రభాతవార్తప్రతినిధి:** మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఏపీ పర్యాటక(టూరిజం)శాఖమంచికబురుచెప్పింది. రాష్ట్రంలోని ప్రధాన నగరాలను ఆయా శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులను నడపనుంది. విజయవాడ నుండి శ్రీశైలానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది.రాజమండ్రి నుండి ప్రత్యేక టూరిజం బస్సులుబయలు దేరనున్నాయి. మూడురోజులపాటు ఏపీ టూరిజం ఆధ్వర్యంలో శ్రీశైలంయాత్ర కొనసా గుతుంది.టూరిస్టులను తీసుకువెళ్లే ప్రదేశాలు శక్తిపీఠం శ్రీశైలంభ్రమరాంబటెంపుల్, శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆలయం, త్రిపురాంతకేశ్వరి స్వామి టెంపుల్, బాలా త్రిపురసుందరి దేవి టెంపుల్. మహాశివరాత్రిసందర్భంగా అక్కడికివెళ్లాలను కునే భక్తులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

# ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థికి బ్రాహ్మణ సంఘటన మద్దతు

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్ఎల్సీ కూటమి అభ్యర్థికి తమ సామాజిక వర్గం మద్దతు ఉంటుందని బ్రాహ్మణ కార్పరేషన్ మాజీ ఛైర్మన్ వేమూరి అనంద సూర్య ప్రకటించారు. రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర కార్యలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద సూర్య మాట్లాడుతూ విద్యాధికుడు మాజి మంత్రి కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను ఎమ్ఎల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్య ఓటువేసి ప్రతి ఒక్కరూ ఆయన గెలుపునకు దోహదపడాలని ఈ సందర్భంగా మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనంద సూర్య పిలుపునిచ్చారు.సకల జనుల శ్రేయస్సే ఎన్‌డిఏ కూటమి ప్రధాన ఎజెండాగా పరిపాలన కొనసాగిస్తున్న ఈ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు ప్రాధాన్యత సం తరించుకొని ఉందని యువతి



ఎన్నికల ప్రచార పత్రాన్ని ఆవిష్కరిస్తున్న బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి అనంద సూర్య

యువకులు విద్యార్థికులు ఉద్యోగులు ప్రతి ఒక్కరు విజ్ఞతతో ఆలోచించి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపుకు దోహదపడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఆలపాటి ఎన్నికల ప్రచార పోస్టరును వేమూరి అనంద సూర్య ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గార్లపాటి విజయకుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వారణాసి దుర్గా సారథి, అందుకూరి శ్రీమన్నారాయణ, రాచూరి విజయలక్ష్మి, నందిరాజు ప్రకాష్ , కల్పన, రాజ హనుమంతరావు, పెండ్యాల సుబ్బారావు,వల్లి, భమిడిపాటి కుమార్ శర్మ పలువురు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సూక్ష్మ సేద్య పరికరాలు

**విజయవాడ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన రైతులకు 100 శాతంరాయితీపై సూక్ష్మ సేద్య పరికరాలు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గరిష్ఠంగా అయిదెకరాల వరకు రూ.2.18 లక్షలు మించకుండా ఈ పథకాన్ని అమలు చేస్తారు. రాష్ట్రీయ కృషి వికాస యోజన లో భాగంగా సూక్ష్మ సేద్య ప్రాజెక్టు కింద బిందు, తుంపర సేద్య రాయితీ వివరాలపై వ్యవసాయ, సహకార శాఖ ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వైకాపా ప్రభుత్వ హయాంలో సూక్ష్మ సేద్య పథకాన్ని మూడేళ్లపాటు అటకెక్కించారు. దీంతో అన్నదాతలు రూ.లక్షలు ఖర్చుపెట్టి సొంతంగా పరికరాలు అమర్చుకోవాల్సి వచ్చింది. 2022లో పథకాన్ని ప్రకటించి 2022-23,2023-24 సంవత్సరాల్లో నామమాత్రంగా అమలుచేశారు. దానికిరూ.1150కోట్ల మేర బకాయిలు పెట్టారు.

# రేషనలైజేషన్‌పై పునరాలోచించాలి


**విజయవాడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** గ్రామ వార్డు సచివాలయాల రేషనలైజేషన్‌లో విఆర్ వోలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, వెంటనే గ్రామ వార్డు సచివాలయం రేషనలైజేషన్‌పై పునరాలోచించాలని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెవెన్యూ వ్యవస్థలో కీలకంగా గ్రామస్థాయిలో రైతులకు ప్రజలకు అనుసంధానంగా వుండి రైతుల భూ సమస్యలు, ప్రజలకు సంబంధించిన అన్ని సర్టిఫికెట్లు ఇవ్వడంలో కీలకపాత్ర పోషిస్తున్న విఆర్ఓలకు గత ప్రభుత్వంలో రీసర్వే పేరిట పనిఒత్తిడికి లోనై సూసైడ్ చేసుకున్నారని, కూటమి ప్రభుత్వం వస్తే విఆర్‌వోలపై పనిఒత్తిడి తగ్గి ప్రమోషన్లు, డిఎ బకాయిలు, పాత బకాయిలు, ఐఆర్ ప్రకటిస్తారని ఆశతో ఉద్యోగులంతా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేశారన్నారు. కానీ కొంతమంది అధికారులు ఇస్తున్న తప్పుడు నివేదికల వల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా వుందన్నారు. 90శాతం రెవెన్యూ సేవలందిస్తున్న విఆర్‌వోలకు స్టేషనరీ, సిస్టంస్ వంటివి ఇవ్వకపోయినా రాత్రి పగలు తేడా లేకుండా విశ్రాంతి దినాల్లో కూడా సేవలందిస్తున్నారని, వారికి రెండు సచివాలయాలు ఒక విఆర్ఓకు కేటాయించడం ద్వారా పనిఒత్తిడి పెరిగిపోతుందని, సకాలంలో పని పూర్తవకపోతే దీనిపై అధికారులు తప్పుడు నివేదికలు ఇస్తారని, దానివల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే అవకాశముందని, కాబట్టి ఈ సచివాలయాల పునర్వ్యవస్థీకరణపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు.

# నడకమార్గంలో తెలంగాణ భక్తుడు మృతి

**తిరుమల,ఫిబ్రవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి కాలి నడకన శ్రీవారి మెట్లమార్గంలో వస్తున్న తెలంగాణ భక్తుడు గుండెపోటుకు గురై మృతి చెందాడు. ఈ సంఘటన మంగళవారం మధ్యాహ్నం జరిగింది. తెలంగాణ హైదరాబాద్ షాద్ నగర్‌కు చెందిన వెంకటేశ్(50)మంగళవారం మధ్యాహ్నం కొండకు నడకన వస్తున్నాడు. శ్రీవారిమెట్లమార్గంలో వస్తున్న అతను 200 మెట్లు ఎక్కినతరువాత తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. గుండెపోటు రావడంతో కిందవాలిపోయాడు. తోటిభక్తులు గమనించి వెంటనే వైద్య అధికారులకు, విజిలెన్స్‌కు తెలిపారు. వెంటనే చంద్రగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతను మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

# విజయవాడలో కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ బెంచ్

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ బెంచ్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు అందుబాటులోకి వచ్చింది. క్యాట్ బెంచ్‌ను విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ భవన్‌లో ప్రారంభించారు. ఇంతవరకు ఆంధ్రప్రదేశ్‌లో సర్క్యూట్ బెంచ్ లేకపోవడంతో రాష్ట్రంలోని ఉద్యోగులు, అఖిల భారత సర్వీసు అధికారులు తమ సర్వీసు పరమైన అంశాల్లో న్యాయం కోసం ఢిల్లీలోని ప్రిన్సిపల్ బెంచ్‌ను,లేని పక్షంలో హైదరాబాద్‌లోని క్యాట్‌ను ఆశ్రయించాల్సి వచ్చేది. ఇప్పుడు రాష్ట్రంలోనే సర్క్యూట్ బెంచ్ అందులోకి వస్తుండడంతో ఇకపై వారంతా ఆ బెంచ్‌ను ఆశ్రయించేందుకు అవకాశం ఏర్పడింది.ఈ బెంచి ప్రారంభం పూర్తయి కార్యకలపాలు అందుబాటులోకి వచ్చాయి. క్యాట్ ఛైర్మన్ జస్టిస్ రంజిత్ వంసతరావు మోరే, క్యాట్ సభ్యులు షాలినీ మిశ్రా వర్చువల్‌గా ఈ బెంచి





ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్ క్యాట్ హెచ్ఓడీ, జ్యుడీషియల్ మెంబర్ డాక్టర్ లతా బి పాట్నే, అడ్మినిస్ట్రేటివ్ సభ్యులు వీఎస్‌కే కౌముది, రిజిస్ట్రార్ నవీన్‌కుమార్ తదితరులు ప్రారంభ కార్యక్రమానికి హాజరయినట్లు ఈ బెంచ్ ఇన్‌ఛార్జి డాక్టర్ లతా బి. పాట్నే తెలిపారు. ప్రతి నెల 3వ వారం 5 రోజులపాటు విజయవాడలోని క్యాట్ సర్క్యూట్ బెంచ్ అందుబాటులో ఉంటుందని విజయవాడ బెంచ్ అన్ని రకాల సదుపాయాలతో ఏర్పాటైందని అన్నారు. అమరావతి రాజధాని ప్రాంతంలో క్యాట్ బెంచ్ ఏర్పాటు కోసం సీఆర్‌డీఏ స్థలం కేటాయించిందని అక్కడ నిర్మాణాలు పూర్తయ్యే వరకు ఆటోనగర్ స్టాలిన్ కార్పొరేట్ ఐదో అంతస్తులో ఈ బెంచ్ కార్యకలాపాలు కొనసాగుతాయని రిజిస్ట్రార్ నవీన్‌కుమార్ పేర్కొన్నారు.

# కల్తీ నెయ్యి పై కొరడా.. ఆత్రేయపురంలో ఫుడ్ కంట్రోల్ అధికారులు దాడులు



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ఆత్రేయపురం కేంద్రంగా అడ్డు అదుపు లేకుండా సాగుతున్న కల్తీ నెయ్యి వినియోగంపై ఫుడ్ కంట్రోల్ అధికారులు సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ బి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్లు రొక్కయ్య సుబ్బారావు ప్రసాద్ శ్రీకాంత్ చౌదరి లు ఏకకాలంలో నిర్వహించిన ఈ దాడుల్లో ఎటువంటి బ్రాండ్లు లేని 150 కేజీలు కల్తీ నెయ్యి, ముడి సరుకులు సీజ్ చేశారు. కల్తీ నెయ్యి వినియోగించి అమ్మకాలు సాగిస్తున్న పూతరేకుల దుకాణాలపై దాడులు నిర్వహించి ఇరువురిపై కేసులు నమోదు చేశారు. అయితే ఫుడ్ కంట్రోల్ అధికారులు నిరక్ష్య వైఖరితోనే ఆత్రేయపురం కేంద్రంగా కల్తీ నెయ్యితో తయారుచేసిన పూతరేకుల అమ్మకాలు అడ్డు అదుపు లేకుండా సాగు తున్నాయని ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలి పశువుల వ్యర్థా లతో తయారు చేసిన నెయ్యిని వినియోగించి పూతరేకులు తయారీ జరుగుతుందని ఫిర్యా దులు అందిన ఫుడ్ కంట్రోల్ అధికారులు నిమ్మ కునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. నిడదవోలు కేంద్రంగా వాహనాల్లో కల్తీ నెయ్యి డబ్బాలను తరలిస్తున్న ఫుడ్ కంట్రోల్ అధికారులు పట్టించు కోకపోవడం ఈ అనుమానాలు తావిస్తుంది. కొందరు బడా వ్యాపారులు ఫుడ్‌కంట్రోల్ అధికారులను మచ్చిక చేసుకొని ఈ కల్తీనెయ్యి దందా సాగిస్తున్నారని దీంతో ప్రజల ఆరోగ్యానికి భద్రత లేకుండా పోయిందని పలువురు వాపో తున్నారు. పూతరేకులు అమ్మకాల్లో ఆత్రేయ పురం బ్రాండ్ ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెం దింది. ఆత్రేయపురం పూతరేకుల బ్రాండ్ కు మచ్చ తెచ్చేలా పూతరేకులు తయారీలో కల్తీ నెయ్యి వినియోగిస్తున్న అక్రమార్కులపై తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా ఫుడ్ కంట్రోల్ అధికారులు అడపాదడపా దాడులతో సరిపెట్టకుండా నిరంతరం ఆత్రేయపురం సరఫరా అవుతున్న కల్తీ నెయ్యి సరఫరా దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# తిరుమల సమాచారం



## నవీముంబైలో అమ్మవారి ఆలయానికి స్థలం కేటాయించండి

### సిఎం చంద్రబాబుద్వారా మహారాష్ట్ర సిఎంకు వినతి

**తిరుమల,ఫిబ్రవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** వాణిజ్యరాజధాని ముంబైలోని నవీముంబైలో పద్మావతి అమ్మవారి ఆలయానికి, టిటిడి సమాచార కేంద్రం నిర్మించేందుకు స్థలం కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా మహారాష్ట్ర సిఎం దేవేంద్రపడ్నవీస్‌కు విజ్ఞప్తి చేశారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. నవీముంబైలో ఇప్పటికే శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మాణం కోసం 3.61 ఎకరాల స్థలాన్ని లీజు ప్రాతిపదికన కేటాయించారని, అయితే మరో 1.50 ఎకరాల స్థలంలో అమ్మవారి ఆలయాన్ని కూడా నిర్మించాలని టిటిడి నిర్ణయించిందన్నారు. ఈ మేరకు స్థలాన్ని కేటాయించాలని,బాంద్రాలో టిటిడి సమాచార కేంద్రానికి కూడా కొంత స్థలాన్ని కేటాయించాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



## వారణాశిలో వేడుకగా శ్రీనివాసకల్యాణం

### గోవిందనామస్మరణలతో ప్రతిధ్వనించిన ప్రాంతం

**తిరుమల,ఫిబ్రవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** నిత్య కల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఆలయంలో నిర్వహించే రీతిలోనే ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో భాగంగా వారణాశిలో మంగళవారం శ్రీనివాసకల్యాణాన్ని నిర్వహించారు.బిర్లమందిర్ బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం ప్రాం గణంలో ఆలయ అర్చకులు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి ఉత్సవర్లను కల్యాణ వేదిక వద్దకు వేంచేపుచేశారు. అక్కడఉదయం 11 నుండి 12గంటల వరకు వేదపండితులు వేద మంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ విశ్వక్సేనారాధన, పుణ్యాహ వచనం, కంకణ ధారణ, అగ్నిప్రతిష్టాపన, యజమాని సంకల్పం, భక్త సంకల్పం, మాంగళ్య పూజ, మంగళసూత్ర ధారణ మొదలైన ఘట్టా లతో శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. చివరగా స్వామిఅమ్మవార్లకు నక్షత్రహారతి,మంగళహారతి సమర్పించడంతో కల్యాణం విజయవంతంగా ముగిసింది. అక్కడ తిలకించిన భక్తులు పులకించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ శ్యామలరావు దం పతులు, హెచ్‌డిపిపి ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, పారుపత్తేదార్ బాల సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలకు టిటిడి పాలన ఆదర్శం

### దర్శన నిర్వహణ వ్యవస్థ పటిష్టం

### ఆలయ కన్వెన్షన్ ఎక్స్‌పోలో టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల,ఫిబ్రవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** హిందు సనా తనధర్మాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు అనేక కార్యక్రమాలు తిరుమల తిరుపతి దేవస్థానం చేపడుతోందని, దేశంలోని అన్ని దేవాలయాలకు తిరుమల ఆలయం నిర్వహణ ఆదర్శమని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. మినీ సచివాలయంగా కొనసాగుతున్న టిటిడిలో 66 శాఖలు ద్వారా భక్తులకు విశేష సేవలందిస్తున్నట్లు చెప్పారు. సరాసరి రోజుకు 70వేల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. తిరుపతిలో జరుగుతున్న ఆలయ కన్వెన్షన్ ఎక్స్‌ఫో (ఐటిసిఎక్స్)సదస్సులో రెండవరోజు మంగళవారం సాయంత్రం టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి పాల్గొన్నారు. ఆలయాల నిర్వహణ, భక్తులకు దర్శనం చేయిస్తున్న తీరు, వసతి కల్పన భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు, టిటిడి ఉద్యోగులు సిబ్బంది సేవలు ,వివిధ సంస్థలు,ట్రస్ట్‌లు నిర్వహణగురించి స్పష్టంగా వివరించారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ఏడాదికి సగటున 2.50కోట్లమంది భక్తులు దర్శించుకోవడం జరుగుతుందన్నారు. వస్తున్న భక్తులకు నిరంతరం అన్నప్రసాదాలు, పారిశుధ్యసౌకర్యాలు అందిస్తున్న తీరును వివరించారు. తిరుమలలో భక్తులు వేచివుండేందుకు వైకుంఠమ్ క్యూ కాంప్లెక్స్‌లలో 63కంపార్టుమెంట్లు ఉన్నాయన్నారు. భక్తులకు దర్శనసమయం సుమారుగా 12గంటలు పడుతుందన్నారు. భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం, రోజువారీ వచ్చే భక్తుల సంఖ్య ఆధారంగా దర్శన ప్రణాళికలు మారుతాయన్నారు. 60వేలమంది యాత్రికులకు వసతికల్పించేందుకు 7,600





గదులు, 5 పిఎసిలు ఉన్నాయన్నారు. ప్రతి రోజూ 3.50లక్షలు లడ్డూలు అందుబాటులో ఉంచుతున్నామని అదనపు ఇఒ తెలిపారు. తిరుమలకు వస్తున్న భక్తులకు శ్రీవారి దర్శనం, వసతి,అన్నప్రసాదాలు, పారిశుధ్యసేవలు అందించడమేగాక వివిధ ధార్మిక సామాజిక సంక్షేమ కార్యకలాపాలు కూడా టిటిడి నిర్వహిస్తోందని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా సనాతన ధర్మాన్ని విస్తృతంగా తీసుకెళ్ళేందుకు అన్నమాచార్య, దాస్యసాహిత్యం, ఆళ్వార్‌దివ్యప్రబంధం, హిందే ధర్మప్రచార ,ఇతర ప్రాజెక్టులు ద్వారా ముందుకు తీసుకెళుతున్నామని చౌదరి చెప్పారు. ముఖ్యంగా స్వామివారి నిత్యకైంకర్యాలు, ఆర్జితసేవలు, పూజాకార్యక్రమలు ప్రపంచంలోని భక్తులకు తెలిసేందుకు వీలుగా తెలుగు,తమిళం, కన్నడం, హిందీ,భాషలలో ఎస్వీబిసి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య,విద్యరంగాల్లో విశేష సేవలందించడం జరుగుతోందన్నారు. గోసంరక్షణ, రాబోయే మూడు సంవత్సరాల్లో మరింతగా డిజిటలైజేషన్‌ను వినియోగించి పారదర్శక సేవలందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, వేదిక్‌వర్సిటీ ఉపకులపతి శ్రీరామసదాశివమూర్తి, హెచ్‌డిపిపి కార్యదర్శి శ్రీరామరఘునాథ్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఐటిసిఎక్స్ టెంపుల్‌కన్వెన్షన్ వ్యవస్థాపకుడు గిరీష్ వాసుదేవ్ కులకర్ణి, ఛైర్మన్‌ప్రసాద్‌లాడ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రోపాధ్యాయ సంఘం పూర్వాధ్యక్షుడు నీరుకొండ నరసింహారావు మృతి

**విజయవాడ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ రాష్ట్రోపధ్యాయ సంఘం(ఎస్టీయు) పూర్వాధ్యక్షుడు,పెన్షనర్స్ సంఘ నాయకులు నీరుకొండ నరసింహారావు మృతి చెందారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలోని తన స్వగృహంలో మంగళవారం ఉదయం మృతిచెందారు. ఎస్టియు నేతగా ఉపాధ్యాయులను ఏకత్రాటిపై నడిపి సమస్యల పరిష్కారానికి నిరంతర కృషిచేసారు. అనేకంశాలపై ఆయన ప్రభుత్వంపై న్యాయపోరాటాలు చేసి విజయం సాధించారు. కీలకంగా ప్రతి కేసును ఆయన న్యాయస్థానాల్లో స్వయంగా వాదించే వారు. ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన కాలంలో ఆయన ప్రభుత్వంతో పలు అంశాలపై సంప్రదింపులు జరిపారు.

నందిగామలో ఎస్టియు భవనం రావడానికి ఆయన కృషి ఎంతో ఉంది. రిటైర్ అయిన అనంతరం ఆంధ్రప్రదేశ్ విడిపోయిన సమయంలో కూడా పలు ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఉద్యమం కోసం పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయ హక్కుల కోసం పోరాడారు.

ప్రస్తుతం రిటైర్డ్ ఉద్యోగుల సంఘానికి అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. వీరు లేని లోటు ఉపాధ్యాయ ఉద్యమానికి రిటైర్డ్ ఉద్యోగులకు తీరని లోటని పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

సీపీఐ నేతలు దోనేపూడి శంకర్, అక్కినేని వనజ, ప్రభుత్వవిప్ తంగిరాల సౌమ్య ఆయనకు నివాళులర్పించారు.

వార్త

అజ్ఞానం అహంకారానికి దారితీస్తుంది. అహంకారం తీవ్ర అజ్ఞానానికి దారితీస్తుంది. అజ్ఞానంనఎప్పుడూ మార్పుకు భయపడుతూ ఉంటుంది.

-వి.జాన్సన్

# సంక్షేమమా! సంక్షోభమా?

లక్ష్మీకటాక్షం లేకపోతే జీవనం సాగించడంఎంత దుర్భరంగా ఉంటుందో వేరే చెప్పాల్సిన పని లేదు. వ్యక్తికానీ, కుటుంబం కానీ, ప్రభుత్వంకానీ ఆదాయం లేకుండా నడవడం, నడపడం సాధ్యం కాదనేది జగమెరిగిన సత్యం. అందులోనూ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పుకుంటూ నిరుపేద, బలహీన, బడుగువర్గాల అభివృద్ధికి దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు వివిధ పథకాలపై వెచ్చిస్తున్న ఈ రోజుల్లో నిధులు ఎంత అవసరమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు. అందుకోసం ప్రజల మీద భారం వేయకతప్పదు. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. నిధుల సమీకరణకు అప్పులు, లేక పన్నులు తప్ప మరో మార్గం లేదనేది అందరికీ తెలిసిందే. అటు కేంద్రంలో కానీ, ఇటు రాష్ట్రంలో కానీ అధికారంలో ఎవరున్నా ఏదోఒక రూపంలో ప్రజల వద్ద నుండి డబ్బు వసూలు చేయాల్సిందే. అది సరిపోనప్పుడు అప్పుల బాట ఉండనే ఉన్నది. పన్నులు వేసేందుకు ఒక పద్ధతి ఉండాలి. ఒక విధానం ఉండాలి. ఎన్ని పన్నులువేసినా, మరే రూపంలో నిధులు సేకరించే ప్రయత్నం చేసినా ప్రజలకు అందువల్ల కష్టంఅంత ఉండకూడదు. అందుకే చెప్తారు పిల్లి తన పిల్లలను తీసుకువెళ్లినట్లుగా ప్రజల పట్ల పాలకుల తీరు ఉండాలంటారు. కానీ ప్రస్తుత పరిస్థితులు అలా లేవు. ఇష్టానుసారంగా పన్నులు వేస్తున్నారు. పన్నులు వేసే కొద్దీ ధరలు అందుకోలేనంతగా పెరుగుతున్నాయి. జిఎస్టీ అన్నా మరే రూపంలో వస్తువులపై పన్నులు వేసినా చివరకు కావడి ఎన్ని వంకలు తిరిగినా ఇంటికి చేరాలన్నట్లు పన్నుల భారమంతా ప్రజలు మోయాల్సిందే. దేశంలో పన్నులు ఏ మేరకు వేశారో, ఫలితంగా ధరలు ఏ స్థాయికి పెరుగుతున్నాయో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. అదుపు లేకుండా పెరిగిన ఈ ధరలతో ముఖ్యంగా నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. అపరిమితఆదాయం ఉన్న నల్లధనస్వాములకు ఏ వస్తువు ధర ఎంత పెరిగినా చీకూచింత లేకపోవచ్చుకానీ సామాన్యులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. మరొకపక్క ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకోకుండా ఇష్టానుసారంగా వ్యయం చేస్తుండడంతో అప్పులబాట పట్టడం తప్పడంలేదు. ఓట్లకోసం, అధికారం కోసం జనాకర్షణ పథకాలు కోకొల్లలుగా ప్రకటిస్తున్నారు. ప్రజలు కోరినవేకాదు అభ్యర్థించనివి కూడా ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నారు. అవన్నీ పూర్తి చేయాలంటే ఎన్ని లక్షల కోట్లు అవసరం అవుతాయో ఆలోచించడం లేదు. గతవారంలో దేశ అత్యున్నత న్యాయస్థానం కూడా ఉచితాలపై విచారణ సందర్భంగా పలు వ్యాఖ్యలు చేసింది. అందురూ ఆలోచించాల్సిన సమయమిది. ఇక ఆదాయాన్ని పెంచుకునేందుకు అన్ని రకాల కసరత్తులు చేస్తున్నారు. నిత్యం ఆదాయం పెంచుకునే అన్వేషణ జరుగుతున్నది. యేడాదియేడాదికి మద్యం ఆదాయాన్ని పెంచుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల వరకు పరిశీలించినా ఎక్సైజ్ ఆదాయం ఖజానాకు ప్రధాన ఆర్థిక వనరుగా మారిపోయింది. ఒక్కవిషయాన్ని విస్మరిస్తున్నారు. ప్రభుత్వం రూపొందించే మద్యం విధానాలు, అందువల్ల పెరుగుతున్న ఆదాయం అంతిమంగా సమాజంపై చూపుతున్న దుష్ప్రభావం పరిశీలిస్తే ఆందోళన కలుగుతుంది. మద్యంమత్తులో సొంత తల్లిని చంపేవారు కొందరు అయితే భార్యను హతమార్చేవారు ఇంకొందరు. రకరకాల నేరాలకు మద్యం కారణమవుతున్నది. తాగుడు మూలంగా రహదారి ప్రమాదాలు మహిళలపై అఘాయిత్యాలు, గృహహింస, లైంగిక వేధింపులు లాంటి నేరాలు అంతులేకుండా పెరిగిపోతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో రోడ్డు ప్రమాదాలను తీసుకుంటే యేడాదికి దాదాపు ఇరవై వేల మందికిపైగా అసువులు బాస్తున్నారు. యాభై వేల మందికిపైగా క్షతగాత్రులవుతున్నారు. అందులో కొందరు శాశ్వత వికలాంగులు అవుతున్నారు. వారుకుటుంబానికి భారమై జీవచ్ఛవంలా కాలం గడుపుతున్నారు. చట్టాలు ఎన్ని తెచ్చినా మరెంత మందిని అధికారులను నియమించినా ఇది ఆగడంలేదు. ఇవేకాదు హత్యలు, కిడ్నాపులు లాంటివి జరుగుతున్నాయి. పట్టపగలు నడిరోడ్డులో హత్యలకు వెనుకాడడం లేదు. ఇటు ప్రమాదాల్లో కానీ అటు నేరాల్లో కానీ నిందితులైనవారిలో అధిక శాతం మద్యం మత్తులో ఉండి చేసినవారే ఉన్నారనేది అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. మరొకపక్క ఎన్నోలక్షల కుటుంబాలు మద్యానికి బానిపై రోగపీడితులై మంచానికే పరిమితమై కృంగికృశించి అసువులు బాస్తుంటే ఎన్నో లక్షల కుటుంబాలు చితికిపోతున్నాయి. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని పాలకులు పెంచిపోషించడం, ఆదాయం కోసం ప్రజలతో తాగించడం, ప్రోత్సహించడం ఎంత వరకు సమంజసమో మనసుపెట్టి ఆలోచించాలి. మద్య నిషేధం ఎన్నికల నినాదంగా మిగిలిపోతున్నది. మద్యం ఆదాయం పైనే ఆశలు పెట్టుకుంటున్నారు. మరొకపక్క నాటుసారా కూడా తెలుగు రాష్ట్రాల్లో విజృంభిస్తున్నది. సారా పొయ్యి లు కుగ్రామాల్లోనే కాదు మండల కేంద్రాలకు కూడా విస్తరిస్తున్నాయి. మద్యానికి బానిసలై అనారోగ్యం పాలైన కుటుంబాలకు కుటుంబాలే రోడ్లమీద పడుతుండడంతో ఆనాడే ఆవేదన చెందిన మహాత్ముడు స్వతంత్ర భారతావని నుంచి మద్యం రక్కసిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఆయననే ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో నడుస్తున్నామని చెప్పుకుంటూ వర్ధంతులు, జయంతులు క్రమం తప్పకుండా నిర్వహించుకుంటున్న పాలక పెద్దలు ఆయన అభీష్టానికి వ్యతిరేకంగా మద్యాన్ని ప్రోత్సహిస్తున్నారు. అంతేకాదు ఒకపక్క ప్రజా సంక్షేమం అంటూ అందుకోసం మరొకపక్క ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా సంక్షోభంవైపు నెట్టడం ఏమాత్రం న్యాయం కాదు.

మానవ నాగరికతను చాలా వరకు ప్రభావితం చేసేది ఉత్తమ మహిళలే.



ఎమర్సన్

ఒక మనిషి అభివృద్ధికి, దిగజారడానికి స్వయంకృతమే కారణం అవుతుంది.



అబ్రహాంలింకన్

# విద్య, ఉద్యోగాల్లో అసమానతలు తొలగించలేరా?

**రాష్ట్ర పరిధిలోని చట్టాలకు లోబడి అన్ని రంగాల్లో సమన్యాయం చేసుకోవాలని, ప్రభుత్వ పాలనలో ప్రతినిధు లుగా జనాభా దామాషా ప్రకారం బీసీ ఎస్సీఎస్టీ నాయ కులు ఉన్నప్పుడే ఆయా కులాలకు సామాజిక రాజకీయ ఆర్థిక రంగాల్లో సామాన్యయం జరుగుతుందనే వాస్తవాన్ని నేటి బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు గ్రహించి ఇకనైనా పరి వర్తన చెంది సామాజిక పోరాటాలని రాజ్యాధికార పోరాటం దిశగామల్లించి యుద్ధ ప్రాతిపదికన ఆధిపత్య కులాలకబంధ హస్తాల్లో బందీఅయిపోయిన రాజ్యాన్ని ఉలిక్కిపడేలా సామా జిక రాజకీయ పోరాటాలు చేయాల్సిన తక్షణ అవసరత ఉన్నదనే అంశాన్ని అణగారిన వర్గాల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మేధావులు విద్యావంతులైన నాయకులు, ప్రజలు గ్రహించాల్సిన సత్యం.**

పుల్లెంల గణేష్

భారతదేశ సామాజిక వ్యవస్థలో కులానికి ఉన్న ప్రాధాన్యత ఏంటో జగమెరిగిన సత్యం. నేడు ఆధునిక భారతంలో కూడా ప్రభుత్వ విధి విధానాలను ప్రభుత్వ పథకాలను అమలు చేయాలంటే ప్రతి అంశంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా కులం ప్రభావం ఉంటుంది. ఐతే కులంతో ఆనాటి నుండి నేటివరకు అత్యధికంగా లబ్ధి పొందుతున్నది 10శాతం ఉన్న అగ్రకులాలే. ఎందుకనగా స్వాతంత్రానంతరం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంలో మెజార్టీ నాయకులు అగ్రకులాల నాయకులే. ఐతే కులం మూలంగా అత్యధికంగా వెనుకబాటుకి గురవుతున్నది మాత్రం మెజారిటీగా ఉన్న అణగారిన వర్గాలేనని సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక అంశాలని క్షుణ్ణంగా పరిశీలిస్తే నిరూపణ అవుతుంది. అయితే అగ్రవర్ణాలమని చెప్పుకుంటూ స్వాతంత్రం ముందు స్వాతంత్రం తర్వాత కూడా భారతదేశ పాలన వ్యవస్థలో చక్రం తిప్పుతున్నది మాత్రం 10శాతం ఉన్న అగ్రవర్ణాలైతే 90శాతం పైగా ఉన్న బిసి, ఎస్సీఎస్టీలు ఆనాటి నుండి నేటి వరకు పాలితులుగానే ఉంటున్నారు అనేది చరిత్ర నిరూపిస్తున్నది. కులంలోని తారతమ్యాల కారణంగా ఎస్సీ రిజర్వేషన్ల ఫలాలు రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగా అన్ని కులాలకి సమ పంపిణీ కావడం లేదని ఎస్సీకులాల్లో కూడా చైతన్యవంతులైన కొన్ని సమూహాలు మాత్రమే విద్య, ఉద్యోగ పరంగా లబ్ధిపొందడం, అదే ఎస్సీకులాల్లో అనేక చిన్న చిన్న కులాలు విద్యా, ఉద్యోగాల్లో అత్యంత వెనుకబాటుకు గురవడం అనేది ఒక విధంగా అసమానతలకి దారితీస్తున్నది. ఎస్సీ కులాల రిజర్వేషన్ ఫలాలు సమ పంపిణీ కావాలనే అంశంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మూడు దశాబ్దాలుగా అనేక మంది నాయకులు ఎస్సీ వర్గీకరణ కావాలని సామాజిక న్యాయం కోసం పోరాటాలు చేస్తున్నారు. ఇక ఆనాటి సామాజిక పోరాటాల మూలంగా సామాజికన్యాయం అమలుకై చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేయడం జరిగింది. అప్పుడు ఎస్సీల్లో 59 కులాలు ఉన్నట్టుగా గుర్తించి నాలుగు భాగాలుగా విభజించి ఏ గ్రూపు కులాలకి 1శాతం, బి గ్రూప్ కులాలకి 7 శాతం, సి గ్రూప్ కులాలకి 6శాతం, డిగ్రూప్ కులాలకు 1 శాతం రిజర్వేషన్లు కేటాయించడం జరిగింది. అయితే కొద్ది కాలానికి ఆ వర్గీకరణ అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో సమ పంపిణీ కావడం లేదని సుప్రీంకోర్టు కొట్టి వేసింది. ఇక ఆనాటి నుండి నేటి వరకు కూడా ఎస్సీ వర్గీకరణకై అనేక సామాజిక పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. అందులో భాగంగా గత సంవత్సరం ఆగస్టు1న సుప్రీంకోర్టు ధర్మసనం ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన బెంచ్ కేంద్ర పార్లమెంట్ చట్టంతో సంబంధం లేకుండా ఆయా రాష్ట్రాలే వర్గీకరణ చేసుకోవచ్చని వెసులుబాటు ఇస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది. వర్గీకరణ అమలుకై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలో భాగంగా తాజాగా ఫిబ్రవరి 4న అసెంబ్లీ వేదికగా ఎస్సీ వర్గీకరణ అమలుకై చట్టబద్ధత చేస్తామని హామీ ఇస్తూ, రాష్ట్ర ప్రభుత్వం వేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ ఐన షామిమ్ అక్తర్ ఇచ్చిన రిపోర్ట్‌లోని క్రిమిలేయర్ అంశాన్ని మినహాయిస్తూ, మిగతా అంశాలు అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పడం జరిగింది. అయితే తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తామంటున్న ఎస్సీ వర్గీకరణలో భాగంగా 59 కులాలను గుర్తించి మూడు విభాగాలుగా విభజించారు. వాటిలో



గ్రూప్1 కేటగిరిలో సామాజికంగా ఆర్థికంగా విద్యాపరంగా అత్యంత వెనుకబడిన 15కులాలని చేర్చి 3.288శాతం జనాభాకి 1 శాతం రిజర్వేషన్ కేటాయిస్తామని, గ్రూప్.2 కేటగిరీలో మధ్యస్థంగా లబ్ధిపొందిన కులాలుగా 18 సమూహాలని ప్రధానంగా ఎస్సీఇతర ఉపకులాలని చేర్చి 62.48 శాతం జనాభాకి 9శాతం రిజర్వేషన్లని కేటాయిస్తామని, గ్రూప్3 కేటగిరీలో మెరుగైన ప్రయోజనాలు పొందిన కులాలుగా 26 సమూహాలని ప్రధానంగా ఇతర ఉపకులాలని చేర్చి33.963శాతం జనాభాకి 5శాతం రిజర్వేషన్లని 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్స్ కేటాయిస్తామని తీర్మానం చేయడం జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాధికారం అనే మాస్టర్ 'కీ'తో సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని సందేశాన్ని ఇచ్చాడు. కాబట్టి ఇకనైనా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో దశాబ్దాల కాలంగా ఎస్సీ వర్గీకరణ అమలుకై ఎందరో నాయకులు పోరాటం చేసినప్పటికీ ఆ ఒక్క సమస్యని జీవితకాల సమస్య కాదు. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు కాబోతున్న తరుణంలో ఇక ఇన్నాళ్లుగా వర్గీకరణ కోసం పోరాడిన నాయకులందరూ కూడా రాజ్యాధికార పోరాటంపైదృష్టిపెట్టి తెలంగాణ రాష్ట్రంలో మెజారిటీగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు ఏకమై బహుజన రాజ్యాధికారాన్ని సాధించుకోవడమే ముందున్న అంతిమ లక్ష్యం అని భావించాలి. ఎందుకంటే అణగారిన వర్గాలకి తెలంగాణ రాష్ట్రంలో నేటి వరకు రాజ్యాధికారం లేకపోవడం మూలంగా రాజకీయ, సంపద, భూభాగ, వ్యాపారం ఇలా అనేకరంగాల్లో సమాన వాటా దక్కక తీవ్రంగా నష్టపోయినట్టుగా అనేక గణాంకాలు నిరూపిస్తున్నాయి. ఒకప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అగ్రకులాలు ఎస్సీ, ఎస్టీలపై చేసిన అనేక దాడుల సంఘటనల్లో ఒకరికొకరు అన్నదమ్ముల వలె కలిసి పోరాడి హక్కులకై, న్యాయం కోసం ఉద్యమించారు. ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడమే జీవితకాల లక్ష్యంగా ఆయా నాయకులు భావించకుండా, ఒకనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బహుజన రాజ్యస్థాపనకై రాజకీయ రణరంగాన్ని సృష్టించిన దళిత, బహుజన నాయకులు నేడు అంతేస్థాయిలో బహుజన రాజ్యాధికార భూకంపనలు సృష్టించాల్సిన అత్యవసరత ఉన్నదనే సత్యాన్ని అణగారిన వర్గాల నాయకులు గ్రహించాలి. ఎస్సీ వర్గీకరణతో రాష్ట్రస్థాయిలోని ప్రభుత్వ ఆధ్వర్యంలోని విద్యా ఉద్యోగాల్లో అవకాశాన్ని దక్కించుకోగలం కానీ కేంద్ర స్థాయి ఉద్యోగాల్లో సమాన వాటాకి రాష్ట్రస్థాయి చట్టాలు సరిపోవు కాబట్టి అంతిమంగా పార్లమెంటులో జనాభా దామాషాప్రకారం ఆయా కులాల ప్రతినిధులు ఉంటేనే అన్ని సామాజిక వర్గాల వారికి అన్ని రంగాల్లో పంపిణీ జరుగుతుంది. కనీసం రాష్ట్ర పరిధిలోని చట్టాలకు లోబడి అన్ని రంగాల్లో సమన్యాయం చేసుకోవాలని, ప్రభుత్వ పాలనలో ప్రతినిధులుగా జనాభా దామాషా ప్రకారం బీసీ ఎస్సీఎస్టీ నాయకులు ఉన్నప్పుడే ఆయా కులాలకు సామాజిక రాజకీయ ఆర్థిక రంగాల్లో సామాన్యయం జరుగుతుందనే వాస్తవాన్ని నేటి బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు గ్రహించి ఇకనైనా పరివర్తన చెంది సామాజిక పోరాటాలని రాజ్యాధికార పోరాటం దిశగామల్లించి యుద్ధ ప్రాతిపదికన ఆధిపత్య కులాలకబంధ హస్తాల్లో బందీఅయిపోయిన రాజ్యాన్ని ఉలిక్కిపడేలా సామాజిక రాజకీయ పోరాటాలు చేయాల్సిన తక్షణ అవసరత ఉన్నదనే అంశాన్ని అణగారిన వర్గాల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మేధావులు విద్యావంతులైన నాయకులు, ప్రజలు గ్రహించాల్సిన సత్యం. •

# ఉచిత పథకాలతో సామాన్యుడిపై భారం

తిరుమలశెట్టి సాంబశివరావు

ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మధ్య మాటల సందర్భంలో క్షీణించిన రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితుల్లో, తాము ఇచ్చిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలను తక్షణమే అమలు చేయటం కష్టమని వెల్లడించారు. మంచిదే, అయితే ఈ మహిళా ఉచిత బస్సు ప్రయాణం బదులు వైసీపీ ప్రభుత్వం పెంచిన చార్జీలని గత తెలుగుదేశ ప్రభుత్వ స్థాయికో, నష్టం వచ్చినా ప్రభుత్వమే భరిస్తూఇంకా సాధ్యమైన మేర తగ్గిస్తే ప్రయాణీకులందరికీ లాభమేగాక ప్రజారవాణా పెరిగి ట్రాఫిక్ఇక్కట్లు, వాహన ప్రమాద మరణాలు, జల, వాయు కాలుష్యాలు తగ్గి, పర్యావరణానికిమేలు చేస్తుంది. విదేశీ, చమురు దిగుమతుల భారమూతగ్గుతుంది. కనుక ఈ దిశగా ప్రభుత్వం పునరాలోచన చేయాలి. మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం అని వూరించిన కర్ణాటక ప్రభుత్వం కూడా పెరిగిన ఉచిత భారాన్ని చార్జీలను పెంచి ప్రజలపై మోపబోతుందనే వార్తలు వచ్చాయి. అసలు రాజకీయపార్టీలు ప్రకటించే జనాకర్షక పథకాల భారాన్నిమోసేది అధికార పార్టీలనేతలో, తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేసే విపక్షపార్టీ నేతలోకాదు, తామేనని తెలుసు గనుక మెజార్టీ ప్రజలు తరచూ సుపరిపాలన వైపే మొగ్గుతుంటారు. సూపర్ సిక్స్‌విజన్ 2047వంటి పథకాల కంటే స్వచ్ఛమైన పరిపాలన కోసం మన రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీని గెలిపించారు. ఒకప్పుడు పశ్చిమ బెంగాల్‌లో జ్యోతి బసు, త్రిపురలో మాణిక్ సర్కార్, ఒరిస్సాలో నవీన్ పట్నాయక్ లాంటి వారు దక్షత, నిజాయితీ గల నేతలనే నమ్మికతో ప్రజలు 20సంవత్సరాలు పైగా ఏకధాటిగావారిని గెలిపించారు. రాష్ట్రంలో కూడా రౌడీయిజాన్ని, అవినీతిని నియంత్రించిన క్రమశిక్షణ గల నేతలుగా భావించి యన్టీఆర్, చంద్రబాబును ఎన్నోసార్లు గెలిపించారు. అయితే విద్యుత్ చార్జీల పెంపు, బషీర్ బాగ్ కాల్పుల ఘటనతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిపక్షాలు ఏకమైన ఫలితంగా 2004 ఎన్నికల్లో కొద్ది తేడాతో టీడీపీ ప్రభుత్వం ఓడిపోయింది. ఇక ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశామని గొప్పగాచెప్పుకున్నా, ప్రతిపక్షాల అనైక్యత, ముఖ్యంగా ప్రజారాజ్యం, టీఆర్ఎస్ భారీగా చీల్చటంతో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం రెండోసారి అతికష్టమ్మీద గట్టెక్కింది. ఇక అనుచిత ఉచిత పథకాలకు సానుకూలంగా లేని బిజెపి కూడా గత మూడు సార్వత్రిక ఎన్నికల్లో దేశభక్తి, పౌరులంతా ఒక్కటే, నిజాయితీ వంటి నినాదాలతోనే విజయం సాధించింది కదా. ఐనా నేటి మన నాయకులు ప్రజల ధనమే అనే ధీమాతో, మంచి అనిపించుకోవడానికి పోటీపడి ఎన్నికల వేళ హామీలు ఇస్తున్నారు. ఇకనైనా అప్పుల ఊబిలో వున్న రాష్ట్రప్రభుత్వం కూడా ఉచితాల మాయ నుండి బైటపడి తక్షణ ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి. నేడు ప్రజలు చౌక రుణాల సౌకర్యం వంటి వాటితో భారీగా పెరిగిన వాహన వినియోగం, ట్రాఫిక్ వంటి సమస్యలతో అవస్థలు పడుతున్నారు. రాష్ట్ర విభజన వేళ రెండు ప్రభుత్వాలు పోటీపడి పెంచిన జీతభత్యాల ఫలితంగా ఖజానాపై వ్యయం భారీగా పెరిగి లక్షలాది ఖాళీలను భర్తీ చేయకపోవటంతో తగినంత మంది సిబ్బందిలేరని అధికారులూ, ఉద్యోగులూ గతంలో వలే తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించకపోవటంతో పురపాలన గాడితప్పింది. కార్లు, కాన్వాయిల్లో తిరిగే ప్రజాప్రతినిధులకు ఈ సమస్యలపై సరైన అవగాహన లేకపోవచ్చు. కనుక ఇకనైనా వాటిపై తక్షణ చర్యలు చేపట్టాలి. మన ప్రతిపక్షాలు కూడా ప్రతి ప్రభుత్వనిర్ణయాన్ని రాద్ధాంతం చేసే అలవాటు మానుకోవాలి. పెన్షన్, రేషన్ కార్డులు వంటి వాటిలో అక్రమాలపై విచారణ జరిపించాలని ప్రభుత్వం భావిస్తుంటే పేదలపై పిడుగు అంటూ కొందరు అర్థం లేని వ్యాఖ్యలు చేస్తున్నారు. అసలు ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకానికి రేషన్ కార్డు కావాలని డిమాండ్ చేస్తున్నందునే తెల్లరేషన్ కార్డులు తీసుకోటం, ఫలితంగా రేషన్ బియ్యం పక్కదారి పట్టటం చూస్తున్నాం. అయితే పాశ్చాత్య జల్సా సంస్కృతి పెరగటం, అధిక పన్నుల భారం మోస్తున్నాం గనుక కొంత వరకైనా గిట్టుబాటు చేయాలని మరి కొందరు సంపాదనా పరులు కూడా సంక్షేమ పథకాలు పొందుతున్నారు. మన వంతుగా సొంత లాభం కొంత మానుకుంటేనే సమాజం చైనా, జపాన్ వంటి దేశాలవలే త్వరితగతిన అభివృద్ధి చెందుతుంది. మన పిల్లల్ని కష్టపడి, కష్టపెట్టి చదివిస్తే అప్పుడు తెలుసుకోకపోయినా పెరిగి ప్రయోజకులై తమ పెద్దల గురించి గొప్పగా చెప్పుకుంటారు మరి అక్రమాలతో వందల కోట్లు సంతానానికి పంచినా వారి గురించి గొప్పగా చెప్పుకోరు, చెప్పుకోలేరు. అలాగే మంత్రులు, ప్రజా ప్రతినిధులు కూడా తాము ఆదర్శంగా ఉంటూ ఉచిత పథకాల దుష్ఫలితాలను వివరిస్తే ప్రజలు తప్పక అర్థంచేసుకుంటారు. ఐతే అవసర మైన సంక్షేమ పథకాలనుమాత్రం నిజమైన పేదలకే వర్తింప జేస్తూ, ఇలా ఆదాచేసిన ప్రజా ధనంతో గతప్రభుత్వం భారీగా పెంచిన విద్యుత్ బిల్లులు, బస్సుచార్జీల భారం తగ్గిస్తే ఎటువంటి రాయితీ పథకాలు ఆశించనీ, స్థిరమైన ఆదాయం లేని సామాన్య, అన్నివర్గాల ప్రజలు హర్షిస్తారు. •

# స్థానిక సమస్యల పరిష్కారమే పంచాయతీరాజ్ లక్ష్యం!

రామ కిష్టయ్య సంగన భట్ల

భారత దేశంలోని అతి ప్రాచీన వ్యవస్థ పంచాయతీ రాజ్ వ్యవస్థ. గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలనా వ్యవస్థే పంచాయతీ. ఇదే స్థానిక స్వపరిపాలనా సంస్థల వ్యవస్థ. ప్రాచీన కాలంలో పనిచేస్తున్న గ్రామ పాలనా వ్యవస్థ నాటి సాంఘిక పరిస్థితుల కనుగుణంగా గ్రామ వృత్తి పనివారల ప్రతినిధులతో పనిచేయగా, బ్రిటిష్ పాలనకాలంలో గవర్నర్ జనరల్ రిప్పన్ ప్రోత్సాహంతో స్థానిక స్వపరిపాలనా సంస్థలు రూపు దిద్దుకున్నాయి. 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలు కొంత వీటికి బలం చేకూర్చాయి. భారత దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రంరాజస్థాన్ కాగా, 1959 నవంబరు 1న, ఆంధ్రప్రదేశ్‌లో దేశంలోనే రెండవదిగా, మహబూబ్ నగర్ జిల్లా, షాద్‌నగర్లో ప్రారంభమైంది. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ, బ్లాకు స్థాయిలో పంచాయతీ సమితి, జిల్లాస్థాయిలో జిల్లా పరిషత్ ఏర్పడింది. 1986లో బ్లాకు స్థాయి వ్యవస్థని మండల పరిషత్‌గా మార్చారు. కేంద్ర ప్రభుత్వ చొరవతో ప్రయోగాత్మక ప్రాతిపదికగా, సమాజ వికాసాభివృద్ధి కార్యక్రమం (కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) 1952లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో బాగా వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, రవాణా సౌకర్యాలు, కుటీర పరిశ్రమలు అనే ఐదురంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. 1953లో ఈ పథకాన్నే జాతీయ విస్తరణ సేవా పథకం (నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ స్కీమ్)గా దేశ మంతటా అమలు చేశారు. ఈ కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడానికి బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన నిపుణుల కమిటీని 1956లో నియమించారు. ఈ కమిటీ తన నివేదికను 1957లో సమర్పించింది. ఈకమిటీ సిఫారసులే పంచాయతీరాజ్ వ్యవస్థ (ప్రజాస్వామ్య వికేంద్రీకరణ) ఏర్పాటుకు మూలాధారం అయినాయి. బల్వంతరాయ్ మెహతా (1900 ఫిబ్రవరి 19, 1965 సెప్టెంబరు 19) స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక కార్యకర్త, పంచాయితీ రాజ్ నూతన వ్యవస్థ మార్గదర్శకుడు. ఆయన బర్డోలి సత్యాగ్రహ భాగస్వామి. గుజరాత్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా పనిచేశాడు. స్వయం పాలన కోసం ప్రజల పోరాటం ఆయన జీవితాశయం. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ సంబంధంగా 'బల్వంతరాయ్ మెహతా కమిటీ' సిఫార్సులు దేశంలో అమలు పరచబడి, ప్రాచుర్యం పొందిన పంచాయితీ రాజ్ అనే విప్లవాత్మక కార్యక్రమంతో మెహతా గుర్తింపు పొందాడు. స్వాతంత్ర్యం తరువాత మెహతా భారత దేశ లోక్‌సభకు పార్లమెంటు సభ్యునిగా రెండుసార్లు ఎన్నికయ్యాడు. పార్లమెంట్ అంచనా కమిటీ అధ్యక్షుడుగా ఉన్నాడు. ప్రణాళిక ప్రాజెక్ట్స్ కమిటీ అధ్యక్షుడుగా రాష్ట్రాలలో మూడు అంచెల వ్యవస్థ స్థాపన కోసం మెరుగైన విధానానికి అద్భుతమైన నివేదికను సిద్ధం చేశాడు. తద్వారా



భారతదేశపు పంచాయితీ రాజ్ ఫాదర్‌గా ప్రశంసించ బడ్డాడు. 1952, అక్టోబరు 2న ప్రవేశపెట్టిన సమాజ అభివృద్ధి కార్యక్రమం ప్రాతిపదికగా, జాతీయాభివృద్ధి మండలి 1957, జనవరి, 16న బల్వంత్‌రాయ్ గోపాల్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 1953, అక్టోబరు 2న ప్రవేశపెట్టిన జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం పథకాలు ఎంతవరకు విజయవంతం అయినాయో సమీక్షించి, గ్రామ పరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమయ్యే సంస్థాగత ఏర్పాటును సిఫార్సు చేసింది. బల్వంతరాయ్ మెహతా కమిటీ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రజల భాగస్వామ్యం అనే అంశాలతో 3 అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను సిఫారసు చేస్తూ, తన నివేదికను 1957, నవంబరు 24న జాతీ యాభివృద్ధి మండలికి సమర్పించింది. కమిటీ నివేదికను జాతీయాభివృద్ధి మండలి 1958, జనవరిలో ఆమోదించింది. ఈ నివేదికలోని అంశాల అమలు వివిధ రాష్ట్రాలు పంచాయతీ రాజ్ సంస్థ ఏర్పాటుకు ప్రయత్నించాయి. భారత దేశంలో 1959 అక్టోబరు 2న రాజస్థాన్‌లోని నాగూర్ జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థను లాంచనంగా ప్రారంభించారు. రాజస్థాన్ రాష్ట్రంలో, నాగోర్ జిల్లాలోని, సికార్ అనే ప్రాంతంలో ఈ విధానాన్ని ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభిస్తూ చేసిన వ్యాఖ్యానం"నేడు ప్రారంభమవుతున్న స్థానిక స్వపరిపాలనా సంస్థలు భారత ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా పనిచేస్తూ జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, భవిష్యత్ నాయకత్వానికి పాఠశాలలుగా తోడ్పడతాయి. మూడు అంచెల విధానాన్ని ప్రారంభించిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 1959, నవంబరు 1న ఆంధ్రప్రదేశ్లోని రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెహ్రూప్రారంభించారు. బల్వంతరాయ్ మెహతా కమిటీ చేసిన ముఖ్యమైన సిఫార్సులు దేశంలో 3 అంచెల పంచాయతీ రాజ్ విధానం ఏర్పాటు చేయాలి, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్, బ్లాకు స్థాయిలో పంచాయతీ సమితి, గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ ప్రజల భాగస్వామ్యం కల్పించడానికి పంచాయతీరాజ్ వ్యవస్థను నెలకొల్పాలి. గ్రామ పంచాయతీ వ్యవస్థకు ప్రత్యక్ష ఎన్నికలను నిర్వహించాలి. ఈ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికన కాకుండా, స్వతంత్ర ప్రాతిపదికపై జరపాలి. స్థానిక సంస్థలకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి నియమబద్ధంగా ఎన్నికలు జరపాలి. స్థానిక సంస్థలకు తగిన అధికారాలను, ఆర్థిక వనరులను సమకూర్చాలి. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పథకాలన్నీ స్థానికసంస్థల ద్వారానే నిర్వహించాలి. స్థానిక స్వపరిపాలనలో జిల్లా కలెక్టరు కీలకపాత్ర పోషించాలి. కింది స్థాయిలో మినహాయించి, మాధ్యమిక, ఉన్నత స్థాయిల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహించాలి. అధికారాల, పరిపాలనా, వనరుల, ప్రణాళికా, ప్రజాస్వామ్య వికేంద్రీకరణలు జరగాలి. పంచాయతీలకు రాష్ట్రప్రభుత్వం గ్రాంట్లు మం జూరు చేయాలని బల్వంత్‌రాయ్ మెహతా కమిటీసూచించింది. స్థానిక సమస్యలను స్థానికంగా పరిష్కరించడం, ప్రజలను రాజకీయంగా చైతన్యం చేయడం పంచాయతీ రాజ్ వ్యవస్థ ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్యసాధన కోసం స్వాతంత్ర్యానంతరం కేంద్రరాష్ట్రప్రభుత్వాలు తనవంతు కృషిచేస్తూనే ఉన్నాయి. •

# ప్రజావాక్కు



### మహాకుంభమేళాలో మరిన్ని మృతులు

ఫిబ్రవరి 15 శనివారం ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో మహా కుంభ మేళాకుఏర్పాటుకు చేయబడిన ప్రత్యేకరైళ్ళలో వేలమంది భక్తులు పుణ్యస్నానాల కోసం పడిగాపులు పడుతూండగా ముందుగా నిర్ణయించిన ప్లాట్ ఫాం కాకుండా మరొకదానికి వస్తుందనే ప్రకటన వినగానే ఆతృత, కంగారు, భయంఒక్కసారిగా ఆవహించి ఓవర్ బ్రిడ్జ్ మీదకు రాగానే ఒక్కసారిగా తోపులాటకు గురిఅవగా అందులో చివరిసారి సమాచారం అందేసరికి 18 మంది చనిపోగా మరెంతో మందికి తీవ్రగాయాలయ్యాయని వార్తలొచ్చాయి. తొక్కిసలాటకు మరొక కారణం ఏంచెబుతున్నారంటే రెండు రైళ్ళ పేర్లు ఒకేలా అనిపించడంతో దీనిలో తామెక్కవలసిన రైలేదో తెలియరాలేదు. ఒకదాని పేరు ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ మరొక దాని పేరు ప్రయాగ్ రాజ్ స్పెషల్. మహా కుంభమేళాఏమోగాని తొక్కిసలాటలలో, రోడ్డు ప్రయాణాలలో చాలామంది మృతి చెందారు.

-ఎన్. రామలక్ష్మి,సికింద్రాబాద్

### వేతనాలు వెంటనే చెల్లించాలి

ఉపాధిహామీ కూలీలవేతనాలు చెల్లింపులో జాప్యం చోటు చేసుకుంటుంది. ఇది ఒకరకంగా కూలీలసంఖ్య తగ్గడానికి కారణం అవుతోంది. చట్టంప్రకారం పని చేసిన 15 రోజులలో వేతనాలు అందాలని నిర్దిష్టంగా పేర్కొన్న అందుకు తగిన అడుగులు పడ్డ దాఖలాలు లేవు. ప్రభుత్వం ఇప్పటికే ఆరు వారాల కూలీలు బాకీపడి ఉన్నది. కాబట్టి తొందరగా స్పందించి వేతనాలు విడుదలచేయాలి. వేతనాలు అందితేనే కూలీల సంఖ్య పెరిగి పని దినాలు పెరిగే అవకాశం ఉందని గమనించాలి.

- భారత అవినాష్, జనగామ

### మార్పులు జరగడం సహజం

పది సంవత్సరాలు అంతకుపై బడి అధికారంలో ఉన్న ప్రభుత్వాలపై సహజంగా ఏర్పడే వ్యతిరేకత ఈ సమయంలో ప్రభుత్వంలో ఉన్నవారు చేసే అవినీతి పనులు, తప్పులు, అపరిష్కృత సమస్యలు వంటివి ప్రతిపక్షాలు అధికారంలోకి రావడానికి కారణం అవుతాయి. ఇటీవల ఢిల్లీ, అంతకుముందు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో జరిగింది అదే. అయితేఇలా జరగడం కొత్తకాదు. ఎనిమిదో అద్భుతమూ కాదు. భవిష్యత్తులోనుఇలానే జరుగుతుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### మంత్రుల విశ్వసనీయత ప్రశ్నార్థకం?

రాష్ట్ర ప్రభుత్వ పలుశాఖల్లో టెండర్లు, అనుమతులు, బిల్లుల చెల్లింపు, అధికారుల బదలీలు వంటివి మంత్రులకు తెలియకుండానే జరిగిపోతున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. ఆ పైన దిద్దుబాట్లు, రద్దులు, విచారణకు ఆదేశిస్తున్నారు. ముఖ్యమంత్రి మంత్రులను శాఖలపై పట్టుపెంచుకోమని ప్రతి సందర్భంలోనూ చెప్పటం మీడియా ద్వారా చూస్తున్నాం! తాజాగా మంత్రుల అనుచరులు నియోజకవర్గాల్లో దందాలు చేస్తున్న వార్తలు వస్తున్నాయి! ఇప్పటికే చాలామంది కూటమి ఎమ్మెల్యేలు అవినీతి కార్యకలాపాలతో కార్యకర్తలకు అందుబాటులో లేకుండాపోయారు. పరిస్థితి చక్కదిద్దకుంటే ముఖ్యమంత్రి ఎంత కష్టపడినా బూడిదలో పోసిన పన్నీరు అవుతుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### పరీక్షాపే చర్చ

నిరుపేద విద్యార్థులకి బలవర్ధక ఆహారం, ఆర్థిక సాయం, పుస్తకాలు, పెన్నులు, యూనిఫారం ఇలావారికి అవసరమైన వాటినన్నిటిని అందించటం ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి అక్కడి పరిస్థితులను గమనించడం, క్రమశిక్షణ అలవర్చటం వంటి పనులని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకి విద్యాధికారులకి అప్పగించాలి. ఈ మధ్య కొందరు సినీప్రముఖులు, రాజకీయ నాయకులు మారుమూల గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తున్నారు. అలానే నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులను ధనవంతులు కలెక్టర్లు, మంత్రులు దత్తత తీసుకొని వారికి విద్యాదానం చేయాలని ప్రభుత్వం సంకల్పించాలి. ఇవన్నీ చేస్తేనే విద్యారంగానికి విద్యార్థులకు న్యాయం జరుగుతుంది.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### పెరుగుతున్న శబ్దకాలుష్యం

గ్రామాల్లో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి. కరెంట్ కోతలు విధిస్తున్నారు. లోవోల్టేజి సమస్య. అపరిశుభ్రమైన మురికి కాలువలు. మైకులు, డిజెల ద్వారా శబ్ద కాలుష్యం అధికం. దోమల బెడద. రెసిడెన్షియల్ ఏరియాలో అక్రమంగా వెల్డింగ్ షాపులు, కారంమిల్లులు నిర్వహిస్తున్నారు. ఆటో, ట్రాక్టరు డ్రైవర్లు టేప్‌రికార్డర్‌లో అధిక శబ్దంతో పాటలు పెడుతున్నారు. పొద్దున్నే వీధి వ్యాపారస్తులు గట్టిగా కేకలు వేస్తూ నిద్రాభంగం కలిగిస్తున్నారు. శబ్దకాలుష్యాన్ని అరికట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఇది ఒక్కరితో ముగిసిపోయేది కాదు.

-పుట్లూరి రాంనర్సింహా రెడ్డి, నల్లగొండ జిల్లా

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

19-2Pg5.qxd:19-2Pg5.qxd 1/1/02 5:44 AM Page 1



## ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దిశగా..

# అమెరికా-రష్యా తొలివిడత చర్చలు షురూ!



### సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లోని ప్యాలెస్‌లో సమావేశాలు

**రియాద్, ఫిబ్రవరి 18:** అమెరికా-రష్యా దేశాలు యేళ్లతర్వాత తొలిసారి ఉక్రెయిన్ యుద్ధ ముగింపుకోసం అధికారికంగా చర్చలు మొదలు పెట్టాయి. సౌదీ అరేబియా రాజధాని రియాద్ లోని దిర్హియా ప్యాలెస్ వీటికి వేదికైంది. అమెరికా-రష్యా విదేశాంగ మంత్రులు మార్కో రూబియో, సెర్గీ లవ్రోవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుద్ధానికి ఎలా ముగింపు పలకాలన్న అంశం వీరి మధ్య ప్రధానంగా చర్చకు వచ్చింది. అమెరికా పశ్చిమాసియా దూత స్టీవ్ విట్‌కాఫ్, జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్జ్ ఈ చర్చల్లో పాల్గొన్నారు. మరోపక్క రష్యా తరపున క్రెమ్లిన్ ప్రతినిధి యూరీ ఉస్కోవ్ కూడా హాజరయ్యారు. సౌదీ అరేబియా మంత్రి ఫైజల్ బిన్ ఫర్హాన్ అల్ సౌద్, జాతీయ భద్రతా సలహాదారు ముసాద్ బిన్ మహమ్మద్ అల్ అబియన్ ఈ చర్చల్లో భాగం కావడం విశేషం. 2022 జెనీవాలో మీటింగ్ తర్వాత ఉభయ దేశాల దౌత్యవేత్తలు భేటీ కావడం ఇదే తొలిసారి. ఈ సమావేశంపై అమెరికా స్పందిస్తూ.. ఇది చర్చల ప్రారంభం కాదని.. యుద్ధం ముగింపునకు రష్యా సిద్ధంగా ఉందో లేదో తెలుసుకోవడానికని పేర్కొన్నారు. ఇక మాస్కో ప్రతినిధి మాట్లాడుతూ తాము అమెరికాతో సంబంధాలను సాధారణంగా చేసుకోవడానికి ఇవి ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

**అమెరికన్ జాతీయుడికి స్వేచ్ఛ..**

మాదక ద్రవ్యాలు కలిగి ఉన్నాడనే ఆరోపణలపై ఈనెల 7న రష్యాలోని వ్నుకోవ్ విమానాశ్రయంలో అరెస్టయిన కలోబ్ బేయర్స్ అనే 28 యేళ్ల యువకుడినివదిలిపెట్టారు. ఈవిష యాన్ని రష్యా మీడియా సంస్థలు వెల్లడించాయి. కలోబ్ ఇస్తాంబుల్ నుంచి తన ప్రేయసితో ప్రయాణిస్తుండగా కస్టడీలోకితీసుకొన్నారు. అతడిపై నేరం రుజువైతే 10 యేళ్ల జైలు శిక్ష పడేది. మాస్కో-వాషింగ్టన్ల మధ్య ఉద్రిక్తతలు తగ్గించే చర్యల్లో భాగంగా అతడిని విడుదలచేసినట్లు తెలుస్తోంది.

**జెలెన్‌స్కీతో చర్చలకు పుతిన్ ఓకే: క్రెమ్లిన్**

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో చర్చలు జరిపేందుకు పుతిన్ ఓకేచెప్పారు. అవసరం అనుకుంటే వీరి మధ్య చర్చలు ఉంటాయని క్రెమ్లిన్ వెల్లడించింది. అదే సమయంలో అధ్యక్షుడిగా జెలెన్‌స్కీ చట్టబద్ధతను ప్రశ్నించింది. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పేందుకు మంగవారం సౌదీ అరేబియా వేదికగా కీలక సంప్రదింపులు మొదలైన సంగతి తెలిసిందే. అమెరికా, రష్యా ప్రతినిధుల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో తాజా స్పందన వచ్చింది. 2022 నుంచి రష్యా-ఉక్రెయిన్ యుద్ధం జరుగుతోంది. తాను అధికారంలోకి వస్తే ఆ యుద్ధాన్ని ఆపేస్తానని పలుమార్లు చెప్పిన డొనాల్డ్ ట్రంప్.. అధికారాన్ని చేపట్టిన వెంటనే ఆ దిశగా చర్యలు చేపట్టారు. దానిలో భాగంగానే అమెరికా-రష్యాలు యేళ్ల తర్వాత తొలిసారి ఉక్రెయిన్ యుద్ధం ముగింపు కోసం అధికారికంగా చర్చలు మొదలుపెట్టాయి.



# మహాకుంభ్‌మేళాలో 55 కోట్లమంది పుణ్యస్నానం

**మహాకుంభ్‌నగర్, ఫిబ్రవరి 18:** ప్రయాగరాజ్‌లో భారీ ఎత్తున కొనసాగుతున్న కుంభమేళాకు ఊహించని రీతిలోభక్తులు వస్తున్నారు. మంగళవారం సాయంత్రానికి 55 కోట్లమందికిపైగా భక్తులుత్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపి ప్రభుత్వం ఒకప్రకటన చేసింది. మానవ చరిత్రలో ఏమతపరమైన సాంస్కృతిక సామాజిక కార్యక్రమంలో ఇంత భారీగా జనం పాల్గొనలేదని వెల్లడించింది. దేశ విదేశాలనుంచి భారీగా సామాన్యులు ప్రముఖులు తరలివచ్చి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. గతనెల 13న ప్రారంభం అయిన ఈ ఆధ్యాత్మిక వేడుక ఈనెల 26వ తేదీవరకూ కొనసాగుతున్నది. భారత్‌లోని 110 కోట్లమంది సనాతనుల్లో సుమారు సగంమంది పవిత్ర గంగానదిలో స్నానం ఆచరించారని తెలిపింది. 26 నాటికి ఈ సంఖ్య 60 కోట్లు దాటుతుందని అంచనావేసింది. తొలుతకుంభమేళాకు 45కోట్లమందిమాత్రమే వస్తారనిఅంచనా వేస్తే ఊహించనిరీతిలోభక్తులు పోటెత్తారు. 14వ తేదీకే 50 కోట్లమార్కును అధిగమించి తాజాగా 55 కోట్లమార్కును చేరుకుంది. 29న మౌని అమావాస్యరోజే సుమారు 8కోట్లమంది ప్రయాగ్ రాజ్‌కు రాగా మకర సంక్రాంతి రోజున 3.5 కోట్లమంది జనవరి 30న రెండుకోట్లమందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపి సర్కారు తెలిపింది.

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాడు కుటుంబ సమేతంగా కుంభమేళాలో పాల్గొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ కూడా కుటుంబసమేతంగా త్రివేణి సంగమంలో స్నానం చేసారు. మహాకుంభమేళా అనేది ప్రపంచంలోనే అతిపెద్ద మత ఆధ్యాత్మిక వేడుక అని వెంకయ్య పేర్కొన్నారు.సనాతన సంప్రదాయం వారసత్వానికి ఇదో గొప్ప ప్రతీకగా పేర్కొన్నారు. దేశం ఆరోగ్యంగా సౌభాగ్యంగా ఉండాలని గంగా మాతను ప్రార్థించానని వెంకయ్యనాయుడు తెలిపారు.



## గ్వాటెమాలాలో లోయలో పడిన బస్సు

### 51 మంది మృతి, పలువురికి తీవ్రగాయాలు

**గ్వాటెమాలా సిటీ, ఫిబ్రవరి 18:** లాటిన్ అమెరికా దేశం గ్వాటెమాలాలో రాజధాని నగరంలో జరిగిన బస్సుప్రమాదంలో 51 మంది చనిపోయారు. ఇటీవలికాలంలో గ్వాటెమాలా సిటీలో అత్యంత భారీ స్థాయిలోజరిగిన ప్రమాదంగా అధికారులు చెపుతున్నారు. బస్సు ఘాట్‌లోని రైయిలింగ్‌ను ఢీకొని అక్కడినుంచి అత్యంత లోతుగా ఉన్న లోయలో పడిపోయింది. 70 మందికిపైగా ప్రయాణిస్తున్న ఈబస్సులో కిందికి ఒక్కసారిగా పడిపోవడంతో 51 మంది చనిపోయారు. వలంటీర్ ఫైర్‌ఫైటర్స్ గ్రూప్‌నకు చెందిన విక్టర్ గోమెజ్‌మాట్లాడుతూ ఇప్పటి వరకూ శవాగారానికి 51 మృతదేహాలు తెచ్చినట్లుచెప్పారు. మరో పదిమంది తీవ్రంగా గాయపడిన వారిని బస్సునుంచి వెలికి తీస్తున్నట్లు తెలిపారు. గ్వాటెమాలా అధ్యక్షుడు బెర్నార్డో అరెవాలో ఈప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. బస్సు ఘాట్‌రోడ్డులో వెళుతుండగానే మెటల్ రెయిలింగ్‌ను ఢీకొని సుమారు 20 మీటర్ల లోతున్న లోయలోకి పడిపోయిందని మురుగునీరు కలుషిత నీటినదిలోపడిపోయిందని అగ్నిమాపకశాఖ అధికారి కార్లోస్ హెర్నాండెజ్ అన్నారు. బురదనీటినుంచి మృతదేహాలను వెలికితీస్తున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. స్థానిక మీడియా వివరాలప్రకారం బస్సు గ్వాటెమాలా నగరానికి వెళుతోంది. సాన్ ఆగస్టిన్ అకాసాగ్వాస్టాన్‌నుంచి బయలుదేరి 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్వాటెమాలా నగరానికి వస్తున్నట్లు సమాచార మంత్రి మిగ్వేల్ ఎంజెల్ దియాజ్ అన్నారు. 30 ఏళ్ల సర్వీసు ఉన్న ఈ బస్సుకు లైసెన్స్ ఉందని అధికారులు తెలిపారు.దక్షిణ,మధ్య అమెరికా దేశాల్లో రోడ్డు ప్రమాదాలు ఇటీవలికాలంలో పెరిగిపోయాయి. 2018 జనవరిలో పెరూ దేశంలో రాజధాని లిమా వద్ద ఒక బస్సు పడిపోయిన ప్రమాదంలో 52 మంది చనిపోయారు.

# గుజరాత్‌లో పట్టునిరూపించుకున్న బిజెపి



### స్థానిక ఎన్నికల్లోను కాషాయం హవా

**అహ్మదాబాద్, ఫిబ్రవరి 18:** గుజరాత్ రాజకీయ ముఖచిత్రంపై భారతీయ జనతాపార్టీ తన పట్టు పెంచుకుంది. మొత్తం 66 మున్సిపాలిటీలు, మరో రెండు ఉప ఎన్నికల్లో తన సత్తాను చాటింది. బిజెపి మున్సిపాలిటీ ఎన్నికల్లో తన ఆధిపత్యం చాటింది. మొత్తం 1315 స్థానాల్లో బిజెపి గెలిస్తే కాంగ్రెస్ 252 స్థానాలు మాత్రమే దక్కించుకోగలిగింది. స్వతంత్ర అభ్యర్థులు 126 స్థానాల్లో గెలిస్తే ఆప్ అభ్యర్థులు, ఇతరులు 13స్థానాలు నాలుగు స్థానాల్లో గెలిచారు. తాలూకా పంచాయతీ పోల్స్‌లో కూడా బిజెపి ఆధిక్యం ప్రదర్శించింది. 55స్థానాలు గెలిస్తే కాంగ్రెస్ 17 సీట్లకే పరిమితం అయింది. స్వతంత్రులు మరో ఆరుస్థానాలు గెలిచారు. ఇదే తీరు జునాగఢ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా కొనసాగింది. బిజెపి 44 స్థానాల్లోను, కాంగ్రెస్ 11 స్థానాల్లోను గెలిచింది. ఈనెల 16వ తేదీనుంచి ప్రారంభం అయిన ఈ ఎన్నికల్లో వోటర్లు 57శాతం పాల్గొన్నారు. చోర్వాద్ మున్సిపాలిటీలో 76శాతం రికార్డు అయింది. మొత్తం 1844 మున్సిపల్ స్థానాల్లో 167 పోటీలేకుండానే గెలిచాయి. 4374 మంది అభ్యర్థులు మిగిలిన 1677 స్థానాల్లో పోటీచేసారు.

పోటీలేని స్థానాల్లోకూడా బిజెపి డామినేట్ చేసింది. 162 సీట్లలో పోటీలేకుండా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ ఒకటి, ఇతర పార్టీలకు నాలుగు స్థానాలు వెళ్లాయి. బిజెపి వల్సాద్, పార్డి, ధరమ్‌పూర్ మున్సిపాలిటీలను గెలుచుకుంది. అయితే రెబెల్స్‌నుంచి ఎక్కువ చిక్కులు ఎదుర్కొంది. నలుగురు స్వతంత్రులు ధరమ్‌పూర్‌లో గెలవడమే ఇందుకు కారణం. వల్సాద్‌లో బిజెపి 37 స్థానాల్లో 34 గెలిచింది. కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక్కస్థానమే గెలిచింది. జునాగఢ్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బిజెపి 60 స్థానాల్లో 40 గెలుచుకుంది. కాంగ్రెస్ 11 స్థానాలు, ఒకస్థానం స్వతంత్ర అభ్యర్థి గెలిచారు. 2004నుంచి జునాగఢ్‌లో బిజెపి పట్టుతో ఉంది. 2009లో ఒక్కసారి మాత్రమే కాంగ్రెస్ గెలిచింది.

దేవ్‌గఢ్ బారియా నగర్ పాలికా ఎన్నికల్లో హింస ప్రజ్వరిల్లింది. కాపాడి ప్రాంతంలో హాహాకారాలే వినిపించాయి. గుర్తుతెలీని వ్యక్తులు రాళ్లురువ్వారు. రెండుగ్రూపుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్యుద్ధం జరిగింది. అధికారులు ఎక్కడికక్కడ భారీ సంఖ్యలో సిబ్బందిని మోహరించడంతో ఎలాంటి ప్రాణహాని జరగలేదు.

# స్వేచ్ఛ ఉందని ఏదయినా మాట్లాడేస్తారా?

## యూట్యూబర్ రణ్‌వీర్‌పై సుప్రీం ఆగ్రహం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** వాక్ స్వాతంత్ర్యం ఉంది కదాని ఏదైనా మాట్లాడేస్తారా అని యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియాపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. సామాజిక కట్టుబాట్లను గాలికొదిలేసి నోటికొచ్చింది మాట్లాడతారా అని మండిపడింది. ఇండియాస్ గాట్ లాటెంట్ ఈవెెంట్‌లో పాల్గొన్న ఒక వ్యక్తిని తల్లితండ్రుల గురించి శృంగారంపై ప్రశ్నించిన తరుపట్ల దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అల్హాబాదియాపై పలు రాష్ట్రాల్లోకేసులు నమోదయ్యాయి. బెదిరింపులు కూడా ఎదుర్కొంటున్నట్లు చెపుతూ ఆతడు సుప్రీంలో పిటిషన్ వేసాడు. దీనితో మంగళవారం విచారణ జరిపిన సుప్రీంకోర్టు అరెస్టునుంచి ఆతడికి రక్షణ కల్పిస్తూ పలు ప్రశ్నలు వేసింది.

యూట్యూబ్‌షోలో అల్హాబాదియా చేసిన వ్యాఖ్యలు ఆతడి మెదడులో పేరుకుపోయిన మలినాన్ని బయటపెట్టాయి. ఇవి ఆతడి వక్రబుద్ధిని సూచిస్తున్నాయి. మేం ఎందుకు రక్షించాలి. వాక్‌స్వాతంత్ర్యం పేరుతో సామాజిక నిబంధనలకు విరుద్ధంగా నోటికొచినచంది మాట్లాడటానికి ఎవరికీ అనుమతిలేదన్నారు. సామాజిక విలువలంటే ఏమిటో ఉన్న పరిమితులేంటో సమాజానికి ఉన్న విలువలు మీకేమైనా తెలుసా వాటిని గౌరవించడం నేర్చుకోండి అని మండిపడింది. మీరు వాడిన పదాలు ఎంతోమంది మహిళలు, బాలికలు, తల్లితండ్రులనే కాదు సమాజం సైతం సిగ్గుపడేలాచేస్తాయి. నువ్వు నీ అనుచరులు ఆ స్థాయి దుర్మార్గానికి దిగజారారు. ఇది అసభ్యత కాకపోతే మరేంటీ మీపై నమోదయిన ఎఫ్‌ఐఆర్‌లను మేం ఎందుకు కొట్టేయాలి ఎందుకు ఎఫ్‌ఐఆర్‌లను క్లబ్‌చేయాలి అని ప్రశ్నించారు.

పాపులారిటీకోసం ఇలాంటి పదాలు వాడి బెదిరింపులవరకూ తెచ్చుకున్నారు. రణ్‌వీర్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదయినా ఆతడిని అరెస్టు చేయకూడదని అన్నారు. పిటిషనర్ తన పాస్‌పోర్టును ఠాణె పోలీస్‌స్టేషన్‌లో డిపాజిట్ చేయాలి. కోర్టు ఆమోదంలేకుండా ఆతడు దేశం విడిచి వెళ్లకూడదన్నారు. అల్హాబాదియా కానీ ఆతడి స్నేహితులు కానీ తదుపరి ఆదేశాలు వచ్చేవరకూ ఏ ప్రదర్శన చేయకూడదన్నారు. ఎఫ్‌ఐఆర్‌లు నమోదయిన మహారాష్ట్ర, అస్సాం పోలీసులకు అల్హాబాదియా సహకరించాలని ఆదేశించింది.

# కార్యకర్తల మృతికి ప్రతీకారం తీర్చుకుంటా!

### బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ అధినేత మహ్మద్‌యూనస్ ఓఉగ్రవాది అంటూ ఆదేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఘాటు విమర్శలుచేసారు. అవామీ లీగ్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన ఒక బహిరంగ కార్యక్రమంలో హసీనా జూమ్‌కాల్‌ద్వారా కనిపించారు. ఆమె మాట్లాడుతూ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, తాను బంగ్లాకు తిరిగివస్తానని, పార్టీ కార్యకర్తల మరణాలకు ప్రతీకారం తీర్చుకుంటానని ప్రతిజ్ఞచేసారు. అవామి లీగ్ పార్టీ నాయకులు ఓపిగ్గా ఐక్యంగా ఉండాలి. నా దేశానికి తిరిగి వస్తా, పార్టీ కార్యకర్తల మృతికి ప్రతీకారం తీర్చుకుంటా. గతంలో మాదిరిగానే అందరికీ న్యాయంచేస్తా. జులై ఆగస్టుల్లో జరిగిన నిరసనల్లో మరణించినవారు పోలీసుల కాల్పులకారణంగా చనిపోలేదు. ఇపుడు పోస్టుమార్టం నిర్వహిస్తే నిజాలు వెలుగులోకి వస్తాయి. విద్యారులు చేసిన ఆందోళనలకు అనేకమంది పోలీసులు అవామి లీగ్ కార్యకర్తలు, విద్యావంతులు, కళాకారులు హత్యకు గురయ్యారు. అయినా యూనస్ వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆమెప్రశ్నించారు. దేశాన్ని నడపడంలో తనకు ఎలాంటి అనుభవం లేదని గతంలోనే ఆయన అంగీకరించారు. అన్ని విచారణ కమిటీలను రద్దుచేసి దేశాన్ని నాశనంచేస్తున్నారని ప్రభుత్వ కార్యాలయాలపై అధికారులపై దాడులుచేయడం యూనస్ అసమర్థతకు నిదర్శనమన్నారు. ప్రణాళికతోనే నాతండ్రి నివాసాన్ని నాశనం చేసారని, మధ్యంతర ప్రభుత్వం ఏర్పడి ఇన్ని నెలలు గడుస్తున్నా అల్లర్లు ఆగలేదని అన్నారు. దేశ ఆర్థికవ్యవస్థ సంక్షోభంలో ఉంది. శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని ప్రజల భద్రత ప్రమాదంలో ఉందని, ఈ ఉగ్రవాద ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని ఆమె అన్నారు.

ఈసందర్భంగా ఆందోళనల్లో మృతిచెందిన పలువురు పోలీసుల కుటుంబాలతో హసీనా మాట్లాడారు. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో గత ఏడాది ఆగస్టు 5న దేశం వీడిన షేక్ హసీనా భారత్‌లోఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో హసీనాతో పాటు ఆమె మంత్రివర్గంలో ఉన్న నేతలు సలహాదారులు సైనికాధికారులపై నేరారోపణలు నమోదయ్యాయి. ఈ క్రమంలో ఢాకా కేంద్రంగా



ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ ఇప్పటికే ఆమెకు అరెస్టువారంట్ జారీచేసింది. మరోవైపు యూనస్ సర్కారు ఆపరేషన్ డెవిల్‌హంట్‌ను ప్రారంభించింది. దేశాన్ని అస్థిరపరిచే కుట్రదారులను చట్ట ఉల్లంఘనలకు పాల్పడేవారే లక్ష్యంగా ఈ ఆపరేషన్‌చేస్తున్నట్లు బంగ్లాదేశ్ హోంమంత్రి తెలిపారు. హసీనా ప్రభుత్వంలో పనిచేసిన 41 మంది పోలీస్ అధికారులను ముందురోజే బంగ్లాప్రభుత్వం అరెస్టుచేసింది. విద్యార్థుల ఆందోళన సమయంలో వారిని అణిచివేశారంటూ 1059 మంది పోలీస్ అధికారులను సిబ్బందిని ఉద్యోగాలనుంచి తొలగించింది.



## రన్‌వేపై తిరగబడిన విమానం

### 18 మందికి తీవ్ర గాయాలు, ముగ్గురు పరిస్థితి విషమం

**టొరంటో, ఫిబ్రవరి 18:** కెనడాలో అనూహ్యరీతిన చోటుచేసుకున్న విమాన ప్రమాదం ప్రయాణీకులను భయానికి గురిచేసింది. టొరంటో పియర్సన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పెను ప్రమాదం తప్పిందనే చెప్పాలి. విమానం ల్యాండ్ అయినతర్వాత రన్‌వేపై అదుపు తప్పి బోల్తాపడింది. దీనితో 18 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ముగ్గురిపరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. ప్రమాద సమయంలో విమానంలో 80 మంది ప్రయాణీకులున్నారు. వెంటనే అప్రమత్తం అయిన భద్రతా సిబ్బంది రక్షణ చర్యలుచేపట్టారు. క్షతగాత్రులను దగ్గరలోని దవాఖానకు తరలించారు. డెల్టా ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానం అమెరికాలోని మిన్నెపోలీస్‌నుంచి టొరంటోకు వచ్చింది. పియర్సన్ ఎయిర్‌పోర్టులో రన్‌వేపై దిగిన విమానం అదుపు తప్పి బోల్తాపడిందని అధికారులు చెప్పారు.

# వికీపీడియా పేరు మార్చుకుంటే రూ. 8,600 కోట్లిస్తా!

### ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ విరాళం ఆఫర్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 18:** వికీపీడియా ఆన్‌లైన్ వేదికగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలకు విస్తృత సమాచారాన్ని ఉచితంగా అందిస్తోంది. అయితే ఈ ఎన్‌సైక్లోపీడియాను ఓపెన్ చేయగానే విరాళాలకు సంబంధించిన సందేశం దర్శనమిస్తుంది. దీనిపై ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఇప్పటికే పలుమార్లు వ్యంగ్యంగా కామెంట్లు చేశారు. తాను ఆ సంస్థకు బిలియన్ డాలర్లు ఇవ్వడానికి సిద్ధమేనని అన్నారు. కానీ దానికి ఓ షరతు పెట్టారు. తాజాగా మరోసారి మస్క్ ఆ ఆఫర్‌పై ప్రకటన చేశారు. సోషల్ మీడియా యాజమాన్యం దాని పేరును (రాయటానికి వీలులేని ఓ అసభ్యకర పేరుగా) మారిస్తే.. వారికి బిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ. 8,600 కోట్లు) ఇస్తానని అన్నారు.

'వినియోగదారుల నుంచి నిధుల సేకరించాల్సిన అవసరం వికీమీడియా ఫౌండేషన్‌కు ఏముందని



మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? వికీ నిర్వహణకు అంత డబ్బు అవసరం లేదు. మరి దేనికోసం ఆ సొమ్ము అడుగుతున్నారు..?' అని మస్క్‌ప్రశ్నించారు. ప్రపంచ కుబేరుడు ఈ ఆఫర్ ప్రకటించిన విషయమై ఓ యూజర్ స్పందిస్తూ ఆ ఆఫర్ ఇంకా ఉనికిలో ఉందా? అని మస్క్‌ను ప్రశ్నించారు. దీనికి మస్క్ బదులిస్తూ 'అవును ఆ ఆఫర్ ఇంకా ఉంది. కావాలంటే ముందు పేరు మార్చాలి' అంటూ మస్క్ జవాబిచ్చారు.

# షిండే వర్గం ఎమ్మెల్యేల భద్రత కుదింపుపై రేగుతున్న అసమ్మతి

### మహాయుతిలో కమ్ముకుంటున్న నిరసన

**ముంబయి, ఫిబ్రవరి 18:** మహారాష్ట్రలో మహాయుతి రాజకీయాలు గందరగోళంగా మారాయి. సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ నేతృత్వంలోని హోం శాఖ 20 మంది అధికార ఎమ్మెల్యేల వైకేటగిరీ భద్రతను కుదించేందుకు సిద్ధం కావడంతో షిండేవర్గం కారాలు మిరియాలు నూరుతోంది. డిప్యూటి సిఎం ఏక్‌నాథ్‌షిండేకు చెందిన శివసేన 20 మంది ఎమ్మెల్యేల వైకేటగిరీ సెక్యూరిటీని ఉపసంహరించింది. బిజెపి అజిత్‌పవార్ వర్గం ఎమ్మెల్యేలకు కూడా భద్రతను తగ్గించనున్నారు. అయితే శిండేవర్గంతోపోలిస్తే ఆసంఖ్య చాలా తక్కువ అని పార్టీ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర వనరుల దుర్వినియోగాన్ని అరికట్టడంలో భాగంగా ప్రభుత్వం ఈచర్య తీసుకుంటున్నట్లు సమాచారం. గతంలో మహావికాస్ అఘాడి కూటమినుంచి అధికారపార్టీలోచేరిన ఎమ్మెల్యేలకు ఈ వైకేటగిరీ భద్రతను కల్పించారు. తాజాగా ఈభద్రతను తొలగించేందుకు సిద్ధం అయ్యారని ఆరోపిస్తున్నారు. 3నెలల కిందటే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘనవిజయం సాధించిన సంగతి



తెలిసిందే. ఆ తర్వాత సిఎం అభ్యర్థి ఎంపికలో విభేదాలు నెలకొన్నప్పటికీ వాటన్నింటికీ చెక్ పెడుతూ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసారు. ఇటీవల ఇన్‌ఛార్జి మంత్రుల నియామకంలోనూ అధికార కూటమిలో విభేదాలు తలెత్తాయి. రాయ్‌గఢ్, నాసిక్‌లకు ఇన్‌ఛార్జిల నియామకంపై శిండేసేన అభ్యంతరం తెలపడంతో వాటికిబ్రేక్‌పడింది. ఈ పరిణామాలవేళ శిండే నేతృత్వంలోని ఎమ్మెల్యేలకు భద్రతను కుదించాలని నిర్ణయించడం ఇపుడు విమర్శలకు తావిస్తోంది.

# కేన్సర్ చికిత్సకు ఐదారునెలల్లో టీకా

### కేంద్రమంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్

**ఛత్రపతి శంభాజీనగర్, ఫిబ్రవరి 18:** మహిళల్ని తీవ్రంగా ప్రభావితంచేస్తున్న క్యాన్సర్లను ఎదుర్కొనేందుకు ఐదారునెలల్లో టీకా అందుబాటులోకి వస్తుందని కేంద్ర వైద్యఆరోగ్యశాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్‌జాదవ్ వెల్లడించారు. ఈ టీకా వేసుకునేందుకు తొమ్మిదినుంచి 16 ఏళ్లలోపు వయసు ఉన్న బాలికలు మాత్రమే అర్హులని స్పష్టంచేసారు. ఈ టీకాపై పరిశోధనలు దాదాపు పూర్తికావచ్చాయని ట్రయల్స్ కొనసాగుతున్నాయన్నారు. మంగళవారం ఆయన ఛత్రపతి శంభాజీనగర్‌లో మీడియాతో మాట్లాడారు. దేశంలో కేన్సర్ రోగుల సంఖ్య పెరుగుతోంది, ఈ సమస్య పరిష్కరించేందుకు కేంద్రం చర్యలుచేపట్టిందన్నారు. 30 ఏళ్లు పైబడిన మహిళలకు ఆసుపత్రుల్లో స్క్రీనింగ్



నిర్వహిస్తారని, ఈవ్యాధిని ముందుగా గుర్తించేందుకు డేకేర్ కేన్సర్ కేంద్రాలు కూడా ఏర్పాటుచేస్తున్నామని అన్నారు. ఈ టీకా రొమ్ము నోటి గర్భాశయ కేన్సర్లను నియంత్రిస్తుందని మంత్రి జాదవ్ తెలిపారు. ఆసుపత్రుల్లో ఆయుష్ విభాగాలున్నాయని ప్రజలు ఈసౌకర్యాలను పొందవచ్చన్నారు.



ప్రయాగరాజ్ మహాకుంభమేళాలో గంగానదిలో స్నానాలు చేస్తున్న రఘురామ,బిటెక్ రవి తదితరులు

# పులివెందులకు బై ఎలక్షన్లు వస్తే ఇన్‌చార్జీగా వెళ్తా: రఘురామ

**విజయవాడ.ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** పులివెందులకు ఉప ఎన్నిక వస్తే బాగుంటుందని అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ మేరకు ఒక వీడియో ట్రెండవుతుందది.ఆ ఎన్నికలకు తానే ఇన్‌చార్జీగా వెళ్తానని రఘురామ వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ మహాకుంభమేళా లో శాసనమండలి మాజీ సభ్యుడు, పులివెందుల నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) పుణ్యస్నానాలు చేశారు. త్రివేణి సంగమం షాహి స్నానఘట్టంలో సంప్రదాయ బద్దంగా స్నానాన్ని ఆచరించారు. అనంతరం, గంగాదేవికి పూజలు చేసి, హారతి ఇచ్చారు.ఈ సందర్భంగా అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పులివెందులకు బై ఎలక్షన్ రావాలని బీటెక్ రవితో అన్నారు.

అందుకు స్పందించిన బీటెక్ రవి బై ఎలక్షన్ వస్తే ఇన్‌ఛార్జ్‌గా మీరే ఉంటారని రఘురామ కృష్ణరాజుతో అన్నారు. నేనే వస్తా అని రఘు రామకృష్ణరాజు బీటెక్ రవితో చెప్పాడు. ఇప్పుడు ఈ చర్చ రాజకీయాలలో ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



శ్రీకాళహస్తిలో పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర దేవాదాయశాఖ ప్రధాన కార్యదర్శి వినయ్‌చంద్, కమిషనర్ రామచంద్రమోహన్ తదితరులు

# శివరాత్రి ఏర్పాట్లు భేష్: వినయ్‌చంద్

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మో త్సవాలు ఈ నెల 21నుంచి మార్చి 6వ రకు నిర్వహించనున్నారు.ఈ ఏడాది శివరాత్రి బ్ర హ్మోత్సవాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వ హించుటకు శాసనసభ్యుడు బొజ్జల వెం కట సుధీర్‌రెడ్డి పరుగులు తీస్తున్నారు. గత 20 రోజులుగా మంత్రులు ఉన్నతాధికారులు సమీ క్షిస్తున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వినయ్‌చంద్ దేవా దాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్, దేవా దాయశాఖ ఆర్‌జెసి ఆజాద్ ఆలయ ఇఓ డి. బాపిరెడ్డి,ఇఇ మురళీధర్‌రెడ్డి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,ఎఇఓ లోకేష్‌రెడ్డి, విద్యా సాగ ర్‌రెడ్డి,ఎఇఇ కిషోర్‌లు వెంటరాగా అడు గడుగునా క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా ఆలయం లోని క్యూలైన్లను పరిశీలించారు.దక్షిణ గోపురం నుంచి ప్రవేశించే వివిఐపిల క్యూలైన్లను పరిశీ లించారు.అలాగే నాల్గవ గేటు,మూడవ గేటు అటు ఇటు ఏర్పాటు చేస్తున్న పార్కింగ్‌కు బిటి రోడ్లును అలాగే రామమందిరం నుంచి నాల్గవ గేటు వరకు వెడల్పు చేసిన సిమెంటు రోడ్లను ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.

**షెడ్డులు అద్భుతం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు చేపట్టిన ఏర్పాట్లును పరిశీలించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వినయ్‌చంద్,దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ సాంస్కృతిక కార్యక్రమాల షెడ్డును అలాగే భవిష్యత్తులు ఏర్పాటు చేయనున్న వివిధ కౌంటర్లకు సంబంధించిన షెడ్డులను చూసి ఇఓ బాపిరెడ్డి చొరవను, అలాగే ఇంజనీరింగ్‌శాఖ ప్లానింగ్‌ను అభినందించారు.అలాగే రాజగోపురంలో చేపట్టిన సుందరీకరణను పరిశీలించారు.2017లో రాజ గోపురం నిర్మాణం పూర్తి అయితే సుందరీకరణ ప్రశ్నార్థకంగా మారింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రాజగోపురం చుట్టు అందాల హరి విల్లుగా పచ్చిక బయళ్ళు, రక రకాల పూల చెట్లు భక్తులను ఆకర్షించే విదంగా తీర్చిదిద్దిన వైనాన్ని చూసిన అధికారులు ఇంజనీరింగ్ సేవలను అభినందించారు. తరువాత వాహనాల మండపం ఎదురుగా నిలబెట్టిన స్వామి వారి రథాన్ని తేరు వీధిని పరిశీలించారు అక్కడ నుంచి బిక్షాల గాలి గోపురం నుంచి ప్రవేశించి రంగుల గోపురం వద్ద నుంచి ఉన్న క్యూలైన్లను తనిఖీ చేసారు. ఈ సందర్బంగా రాజగోపురం పక్కనే ఓ ప్రైవేటు వ్యక్తి బోర్డును చూసి మధ్యలో ఆయనకు ఎలా స్థలం వచ్చిందని ప్రశ్నించారు. అలాగే సన్నిధి వీదిలోని ఓ లాడ్జికి సంబంధించి ఇఓ బాపిరెడ్డిని వివరాలు అడిగారు. శివరాత్రి సందర్బంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తగా వ్యవహారించాలని ఇఓకు సూచించారు.నాలుగు గోపురాలను పరిశీలించిన ఉన్నతాధికారులకు గతంలో ప్రవేశం బిక్షాల గాలిగోపురం నుంచే ఉండేవని వివరించారు. కాలక్రమేణ మారిందని వివరించారు.

శ్రీకాళహస్తి అప్రదక్షిణ దివ్యక్షేత్రం కాబట్టి బిక్షాల గాలిగోపురం నుంచి ప్రవేశించాలని స్థానిక ఆచారం చెబుతుందని ఉన్నతాధికారులకు వివరించారు.

# అక్రమ మైనింగ్‌తో కోట్లాది రూపాయలు లూటీ

## ఇప్పటికీ తేల్చని మైనింగ్, రెవెన్యూ అధికారులు

## తెరపైకి వచ్చిన వాస్తవ పట్టాదారులు

## దోపిడి చేసిన కోట్లాది రూపాయలు రివకరీ చేయడం ఎలా!

**చిత్తూరు, శ్రీరంగరాజపురం, ఫిబ్రవరి 18 ప్రభాత వార్త:** శ్రీరంగరాజపురం పద్మాపురం గ్రామ లెక్క దాఖలులో జరుగుతున్న మైనింగ్ పనులు అక్ర మం అని మంగళవారం మైనింగ్, రెవెన్యూ, నిర్వహించారు. ఈ సర్వేలో పిల్లిగుండ్లపల్లి గ్రామంకు చెందిన గుణశేఖర్‌నాయుడు భార్య మోహనమ్మకి పట్టా వుండటంతో కొలిచి ఆమె భూమిని చూపారు. మోహనమ్మ పట్టా భూమిలో



అక్రమ మైనింగ్‌ను పరిశీలించి సర్వే నిర్వహిస్తున్న రెవెన్యూ, పోలీసు, మైనింగ్ అధికారులు

పోలీసు అధికారులు నిర్ధారించారు. అయితే ఇప్పటికే ఈ మైనింగ్ నుండి సుమారు 8 కోట్ల రూపాయల వరకు క్వారీ రాళ్ళను అక్రమార్కులు దర్జాగా మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులకు తెలిసి దోపిడి చేసుకెళ్ళిపోయారు. పద్మాపురం గ్రామ లెక్కదాఖలులో మైనింగ్ అక్రమంగా జరుగుతుందని 'ప్రభాతవార్త' గత ఆరు నెలలుగా ప్రచురిస్తూ వస్తోంది. అయితే ఈ వ్యవహారంపై ఇటు మైనింగ్ అధికారులు, అటు రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు. ఈ క్రమంలో వాస్తవ భూమి హక్కుదారులైన వ్యక్తులు కోర్టును ఆశ్రయించగా కోర్టు ఆదేశాల మేరకు సర్వే నిర్వహించడానికి మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులు మంగళవారం రంగంలోకి దిగారు. ఈ మేరకు కార్వేటినగరం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ హనుమంతప్ప, తహసిల్దారు లోకనాథపిళ్ళై, ఎస్ఐ సుమన్‌లతో పాటు మైనింగ్ సర్వేయర్లు మంగళవారం క్షేత్ర స్థాయికి చేరుకుని సర్వే కొద్ది భాగం మైనింగ్ ఇప్పటికే చేసి పూర్తి చేసినట్లు తెలిందీ. మరోవైపు భానుప్రతాప్ ఈ క్వారీకి సంబంధించి గత ఏడాది నవంబర్ 26వ తేదీ లీజు తెచ్చుకున్నాడు. అయితే ఇప్పటికీ వర్క్ అర్డర్ తీసుకోలేదు. భానుప్రతాప్‌కు ఇచ్చిన లీజులో ఈ భూమి వుండటంతో ఇకపై ఇతను క్వారీ చేసే అవకాశం కన్పిస్తోంది. ఇప్పటి వరకు అనధికారికంగా ఎలాంటి అనుమతులు లేకుండా గత ఏడాది జూన్ నెల నుండి ఈ క్వారీలో మైనింగ్ చేసి కోట్లాది రూపాయల విలువైన గ్రానైట్ రాళ్ళను అనధికారికంగా తీసుకెళ్ళిపో యారు.

ఈ క్రమంలో అనధికారికంగా గ్రానైట్ రాళ్ళను తీసుకెళ్ళి కోట్లాది రూపాయలు అర్జించిన వారిపై రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనే విషయంపై ప్రస్తుతం శ్రీరంగరాజపురం మండలంలో చర్చ జరుగుతుంది.

# భక్తులకు సుదర్శనమే లక్ష్యంగా ఏర్పాట్లు

**ప్రభాతవార్త -శ్రీకాళహస్తి**

'శివభక్తులకు శివరాత్రి పర్వదినాన సుదర్శనం-సత్వర దర్శనం లక్ష్యంగా ఏర్పాట్లు' చేపట్టామని ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి వివరించారు. ఈ నెల 21 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మో త్సవాలకు సంబంధించి ప్రభాతవార్తకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఇలా తెలిపారు.

**ప్ర.వా: ఈ యేడాది శివరాత్రి బ్రహ్మోత్సవాల బడ్జెట్ ఎంత?**

ఇఓ: బడ్జెట్ ఎంత అయినా భక్తులు మెచ్చేరీతిలో ఉత్సవాలు నిర్వహణకే ప్రాధాన్యత ఇచ్చాము

**ప్ర.వా: కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మీరు తొలిసారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. మీ స్పందన ఏమిటి?**

ఇఓ: ఇది తనకు శ్రీజ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు వాయులింగేశ్వరుడు ఇచ్చిన మహాదవకాశం. దక్షిణకైలాసంలో తొలిసారి ఉత్సవాల్ని నిర్వహిం చటం తనకు భోళాశంకరుడు అదించారు.ఇంత కన్నా నాకు సంతృప్తి ఏముంటుంది? ఇది నా పూర్వ జన్మసుకృతంగా భావిస్తున్నాను.నేను బాధ్యతలు చేపట్టి 2 నెలలు మాత్రమే.నేను ఏదో చేస్తాను అనే కన్నా నేను ఏమి చేసానో మీరు గుర్తించి ప్రజలకు తెలియజేయాలి.

**ప్ర.వా: ఈ యేడాది ఉత్సవాల్లో ప్రత్యేకతలేమిటి?**

ఇఓ: ఒకటేమిటి? ఈ ఏడాది శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అన్ని కొత్త దనాలే, స్థానిక శాసనసభ్యులు సుధీర్‌రెడ్డి చొరవతో ఆలయంలో అద్భుతమైన అలంకరణలు, బంగారు సొబగులు ఇక ఉత్సవాలకు పది రోజుల పాటు స్వామి అమ్మవార్ల వాహనాలు బంగారుమయం. స్వామిఅమ్మవార్లకు ఏడువారాల నగల అలంకారాలతో కనువిందు.

**ప్ర.వా: దర్శనాలకు తీసుకున్న నిర్ణయాలేమిటి?**

ఇఓ: ఏ నిర్ణయం తాను స్వతహాగా తీసుకోలేదు. అన్ని రాష్ట్ర మంత్రులు స్థానిక నాయకులు, ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి నిర్ణయాలు తీసుకున్నాము.

**ప్ర.వా: దర్శనాలకు సంబంధించి నిర్ణయాలేమిటి?**

ఇఓ: దర్శనాలకు సంబంధించి సిబ్బంది గతాను భవాల్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర మంత్రులు సూచనల మేరకు వచ్చిన ప్రతిభక్తునికి సుదర్శనం, సత్వర దర్శనం కోసం మహాశివరాత్రి పర్వదినాన 'మహాలఘుదర్శనం' ఏర్పాటు చేశాము. దీనిపై కొన్ని సూచనలు వచ్చాయి. అయితే తప్పక స్వామి విగ్రహం కనబడుతుంది. గతంలో ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది సామా న్య భక్తు లకు,ఉచిత దర్శనం కోరుకునే వారికి ప్రాధాన్యత ఇచ్చాం. రెండు క్యూలైన్లను ఏర్పాటు చేసాం.



ఇఓ డి.బాపిరాజు

**ప్ర.వా: లింగోద్భవ దర్శనానికి ప్రతి ఏడాది గందరగోళం కదా?**

ఇఓ: అందుకే ఈ ఏడాది ఎలాంటి గందరగోళం లేకుండా స్పష్టమైన చర్యలు తీసుకుంటున్నాం. మూడు క్యూలైన్లలో కూడా భక్తుల్ని అనుమ తిస్తాం. కాబట్టి ఎలాంటి ఇబ్బంది ఉండదు.

**ప్ర.వా: భద్రత విషయంలో తీసుకున్న చర్యలేమిటి?**

ఇఓ: ఈ ఏడాది ప్రతి భక్తుడు ఓ నిఘా నేత్రంగా ఉంటారు. ప్రత్యేక భద్రత ఎందుకు? అయితే భద్రతకు సంబంధించి సాక్షాత్తు రాష్ట్ర హోం శాఖ మంత్రే పోలీసు ఉన్నతాధికారులు స్థానిక అధికా రులకు ప్రత్యేక సూచనలిచ్చారు.

**ప్ర.వా: ఎంత మంది భక్తులు వస్తారనుకుంటున్నారు? సదుపాయాలేమిటి?**

ఇఓ: గత ఏడాది సుమారు రెండు లక్షల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉంటారని అంచనా. ఈ ఏడాది జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రెండున్నర లక్షల మంది భక్తులు వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నావం.

**ప్ర.వా: భక్తులకు బస,వసతుల మాటేమిటి?**

ఇఓ: భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బస సదుపాయాలు కల్పిస్తున్నాము. లోబావిలో టిటిడి నిర్మించిన డార్మెంటరీల్లో రాజగోపురం పక్కన రెండు పెద్ద షెడ్లులలో బస కల్పిస్తున్నాము. అక్కడ బస చేసే వారికి ఉచిత బస్సులు, అల్పాహారం అందిస్తాం.

**ప్ర:వా: అలంకారాల మాటేమిటి?**

ఇఓ: ఈ ఏడాది అలంకారాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాం. గతంలో కన్నా భిన్నంగా విద్యుత్ దీపాలంకారాలు ఏర్పాటు చేశాం.ఈ ఏడాది శాశ్వత విద్యుత్ దీకరణను చేపట్టాం. ఈ ఏడాది భరద్వాజ తీర్థం, సన్నిధివీధి, నాలుగుమాడావీధుల్లో కూడా విద్యుత్ దీపాలంకరణ చేపట్టాం.

**ప్ర.వా: ఉత్సవాల్లో ప్రత్యేకత ఏమిటి?**

ఇఓ: సమయపాలన. ప్రతి ఒక్కరురాత్రి ఉత్సవం తిలకించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం

**ప్ర.వా: క్యూలైన్లలో ఏర్పాట్లు ఏమిటి?**

ఇఓ: ఒక నెల రోజుల నుంచి తమ ఇంజనీరింగ్ సిబ్బంది స్థానికనాయకులు కమిషనర్ సూచనల మేరకు ఏర్పాట్లు చేపట్టామన్నారు.శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ప్రతి ఒక్కరు కృషి చేస్తేనే విజయం సాధిస్తాం.

**ప్ర.వా: తీసుకున్న నిర్ణయాల్లో సహచరుల స్పందన ఏమిటి?**

ఇ.ఓ: తన సిబ్బందితోనూ స్థానిక ప్రజాప్రతినిధితో తరచూ చర్చలు జరుపుతూ ఏర్పాట్లు చేపట్టా ము.ఎప్పటి కప్పుడు ఆలయంలోని సమాచారాన్ని తెలుసుకొనుటకు వాకి టాకిలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అలాగే భక్తులకు ఎలాం టి ఇబ్బంది కల్గకుండా ఆలయంలో అడుగడుగునా సిసి కెమెరాల్ని ఏర్పాటు చేశాం. వచ్చిన భక్తులు మళ్లీ మళ్లీ వచ్చే విధంగా ఏర్పాట్లు చేశాం.

**ప్ర.వా: క్యూలైన్ల ఏర్పాటు ఎలా ఉంటుంది?**

ఇ.ఓ: ఆలయానికి వచ్చే స్థానిక,స్థానికేతర భక్తులకు సుదర్శనం కల్గించేందుకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశాం. రాబోవు రోజుల్లో భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేప థ్యంలో కొత్తగా ఏర్పాటు చేసే క్యూలైన్లు ఎంత గానో ఉపయోగపడతాయి. వృద్ధులు వికలాం గులు, బిడ్డల తల్లులకు మాత్రం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

**ప్ర.వా: ప్రసాదాల మాటేమిటి?:-**

ఇఓ: దేవాలయానికి వచ్చే భక్తులకు ఉచిత ప్రసాదాలతో పాటు దేవస్థానం విక్రయించే ప్రసాదాలు విరివిగా లభించుటకు ఏర్పాట్లు చేసామన్నారు. రెండున్నరలక్షల మంది భక్తులకు సరిపడా లడ్డూ,వడ,పులిహోర ప్రసాదాల తయారికి నిర్ణయించామన్నారు. క్యూలైన్లలో పసిబిడ్డలకు పాలను సరఫరా చేస్తామన్నారు. అలాగే ఎక్కడా భక్తులు మంచినీటికి ఇబ్బంది పడకుండా మంచినీళ్ళ బాటిల్స్‌ను ఏర్పాట్లు చేస్తున్నాము. ప్రసాదాల విక్రయాలకు అదనంగా నాలుగు గోపురాల వద్ద నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేసాము. మొక్కులు మొక్కుకున్న వారికి దక్షిణ గోపురం వద్ద గల స్తుపథ మండపం ఎంతో ఉపయోగపడుతోంది.

**ప్ర.వా: పార్కింగ్ మాటేమిటి?**

ఇఓ: పార్కింగ్‌కు ఇబ్బంది లేదు. సన్నిధివీధిలో రోడ్లన్ని వెడల్పు చేసాము. సన్నిధివీధిలోనే మూడు చోటన్ల పార్కింగ్ ఏర్పాటు చేసాము. ఉన్నతంలో వచ్చే వాహనాలను పార్కింగ్‌కు జలవినాయకుని సమీపంలోని పార్కింగ్ కేంద్రాల వద్ద, జ్ఞాన ప్రసూనాంబ అతిథి గృహం పక్కన,టూరిస్టుబస్టాండు వద్ద లోబావిలో అవకాశం కల్పించాం.

**ప్ర.వా: భక్తులకు భోజన సదుపాయాలు కల్పించారా?**

ఇఓ: వచ్చే నిరుపేద భక్తులకు అన్నదానంలో అవ కాశం కల్పించుటకు 13రోజుల పాటు రెండువేల మందికిపైగా భోజన సదుపాయం కల్పిస్తున్నాం. ఇక శివరాత్రి జనజాగరణ రోజు పది వేల మందికి భోజన వసతి కల్పించనున్నాము.

**ప్ర.వా: పారిశుద్ధ్యంకు ఏం చర్యలు తీసుకున్నారు?**

ఇఓ: జిల్లా కలెక్టర్ ఆదేశాలతో చర్యలు తీసు కున్నాము. ఇప్పటికే పట్టణంలో నాలుగుమాడా వీధుల పరిశుభ్రతకు స్వీపర్లును నియమిం చుకున్నామని అంతేకాక శివరాత్రికి మరి కొందరిని ప్రత్యేకంగా నియమించాం. అలాగే మున్సిపల్ అధికారులతో సమన్వయంతో పనులు చేపడు తున్నాము. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తు లకు ప్రత్యేక స్నానఘట్టాలు,మరుగుదొడ్లు ఏర్పా టు చేసాము. ఇక భక్తులు వచ్చి స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలి.

# నదుల అనుసంధానంతో సంపదసృష్టి

## సమర్ధ నీటి వినియోగంతో రాష్ట్రం సస్యశ్యామలం: అఖిల భారత ఇరిగేషన్ మంత్రుల సమావేశంలో మంత్రి నిమ్మల

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** నదుల అనుసంధానం, నీటి వనరుల సమర్ధ సద్వినియోగంతో రాష్ట్రంలో సిరిసంపదలు సృష్టిం చవచ్చనే ప్రగాఢ విశ్వాసంతో ముందుకు వెళు తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. రాజస్థాన్లోని ఉదయపూర్‌లో అఖిల భారత స్థాయి లో జరుగుతున్న 2వ రాష్ట్రాల ఇరిగేషన్ మం త్రుల మొదటి రోజు సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రఖ్యాత ఇంజనీర్ కేఎల్ రావు ఏనాడో చెప్పిన నదుల అనుసంధాన ప్రక్రియకు ప్రధాని మోదీ, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుల సమర్ధ నాయకత్వంలో మా రాష్ట్రంలో శ్రీకారం చుట్టామన్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాలుగు కోట్ల ఎకరాలు భూవిస్తీర్ణం ఉండగా అందులో రెండు కోట్ల ఎక రాలు వ్యవసాయ యోగ్యంగా ఉందని చెప్పారు. రెండు కోట్ల ఎకరాల విస్తీర్ణంలో కోటి ఎకరాలకు ఇంకా నీటి వసతి కల్పించాల్సి ఉందన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందించి రాష్ట్రాన్ని కరవురహిత ప్రాంతంగా చేయాలనే గమ్యంగా పెట్టుకున్నట్లు. రామానాయుడు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ జల చిత్రాన్ని ఆయన వీడియో రూపంలో అద్భుతంగా ఆవిష్కరించారు.అందులో ఆంధ్రప్రదేశ్‌లోని నీటి వనరులు, చేపడుతున్న సాగునీటి ప్రాజెక్టులు, జరుగుతున్న పనులు స్పష్టంగా వివరించారు. వికసిత్ భారత్ 2047లో భాగంగా జల సంరక్షణ అంశాలపై రాష్ట్రంలో చేపట్టబోయే పనులను కూడా ఈసందర్భంగా ప్రస్తావించారు. దేశంలోనే మొదటి సారిగా 2017లో ఎపి వారీమ్స్ టెక్నాలజీని ప్రవేశపెట్టి, రియల్ టైం గవర్నెన్స్ ద్వారా వాటర్ మేనేజ్మెంట్ చేసి సమర్ధ నీటి వినియోగాన్ని చంద్రబాబు తీసుకొచ్చారని తెలిపారు. ఈ టెక్నాలజీ ఉపయోగించడం ద్వారా గతంలో కంటే ఈ ఏడాది రిజర్వాయర్లలో అదనంగా 53శాతం, నీటి నిల్వ చేయగలిగామని వివరించారు. స్వర్ణాంధ్ర 2047లో భాగంగా అమలులోకి తీసుకొచ్చిన వాటర్ పాలసీ ద్వారా భూగర్భ జలాలు పెంపొందించడం, డ్రిప్, పైప్డ్ ఇరిగేషన్‌ను ప్రోత్సహిస్తున్నామన్నారు.గోదావరి




రాష్ట్రాల జలవనరులశాఖా మంత్రుల సమావేశంలో మంత్రి డాక్టర్ నిమ్మలకు జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

నదిపై నిర్మితమవుతున్న పోలవరం ప్రాజెక్టు అత్యంత విశిష్టమైనదిగా మంత్రి పేర్కొన్నారు. ప్రపంచంలోనే ఎక్కువ సామర్దంతో అనగా 50 లక్షల క్యూసెక్కుల వరద డిశ్చార్జి సామర్థంతో 1128 మీటర్ల పొడవైన స్పిల్ వే నిర్మించినట్టు మంత్రి స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మా ణం పూర్తైతే కృష్ణ, గోదావరి డెల్టాల స్థిరీకరణ జరుగుతుందని, సుస్థిర వ్యవసాయం సాధ్య పడుతుందని ఆయన పేర్కొన్నారు. తద్వారా రాష్ట్ర దశ,దిశ మారగలదన్నారు. రాష్ట్రంలోని సాగు, తాగు, పారిశ్రామిక అవసారాల కోసం మరో 85 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నా యన్నారు. ఆధునిక టెక్నాలజీ ఉపయోగిం చడంలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉండడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశమే కారణ మని చెప్పారు. భూగర్భ జలాల్ని కొలిచేందుకు 1810 జియో మీటర్లు ఏర్పాటు చేశామని, దేశంలోనే తొలిసారిగా బోర్ వెల్స్‌కు కూడా జియో ట్యాగ్ చేసి వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో జల సంరక్షణకు సంబందించి, నీటి పొదుపు, వృధాను అరికట్టడం వంటి చర్య లకు సంబందించి తీసుకుంటున్న చర్యలను గణాంకాలతో సహా వివరించారు. ఏపీలో ఉన్న ఐదు ప్రధాన నదులు, 35 మైనర్ నదులు నుంచి జలాలని గరిష్టంగా వినియోగించి రాయలసీమ లాంటి కరవ ప్రాంతాలకు నీటిని తరలించేలా కార్యాచరణ చేపడుతున్నట్టు వెల్లడించారు. రాష్ట్రం లోని జలవనరులు అభివృద్ధికి నీటి సంరక్షణకు, పొదుపు చర్యలకు ప్రాజెక్టుల నిర్మాణం త్వరి తగతిన సాగేందుకు ప్రధాని మోధీ, కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ అందిస్తున్న సహాకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిస్తున్న చొరవకు, ఇస్తున్న ప్రోత్సాహకానికి రామానాయుడు కృతజ్ఞతలు తెలిపారు. పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టు, రాష్ట్రానికి సంబంధించన మరి కొన్ని ప్రతిపాదిత నీటిపారుదల ప్రాజెక్టులకు పూర్తి స్థాయిలో ఆర్ధిక సహాకారంతో పాటు, అన్ని రకాల అనుమతులు ఇవ్వాలని వేదికపైనున్న కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌ను, ఉన్నతాధి కారులను కోరారు.

# కిడ్నాప్‌కేసులో వంశీ బెయిల్ పిటిషన్ నేటికివాయిదా

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** వంశీని కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ పిటిషన్‌పై వంశీ తరఫు న్యాయవాదులు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు వంశీకి ఎస్సీ, ఎస్టీ కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇంకా రాబట్టాల్సి ఉందని, 10 రోజుల కస్టడీకి కావాలని కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ మూడు పిటిషన్లపై తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఇక కిడ్నాప్ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ వైఎస్సార్సీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విజయవాడ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. తనకు ఆరోగ్య కారణాలరీత్యా బ్యారక్‌లో బెడ్ ఏర్పాటు చేయాలని, ఇంటినుంచి ఆహారం తెచ్చుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ కోర్టు విచారణ జరిపింది. ఈ రెండు పిటిషన్లపై కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది.

# అదృశ్యమైన యూట్యూట్ ఛానల్ రిపోర్టర్ శవమై తేలాడు

## హంద్రీనీవా కాలువలో కనిపించిన మృతదేహం, ఒంటిపై గాయాలను బట్టి హత్యగా నిర్ధారించిన పోలీసులు, ఇద్దరు వ్యక్తుల్ని అదుపులోకి తీసుకుని విచారణ, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలింపు

**గుంతకల్లు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** అనుమానాస్పదంగా అదృశ్యమైన యూట్యూట్ ఛానల్ రిపోర్టర్ భోగాల తిరుమలరెడ్డి (45) మంగళవారం మధ్యాహ్నం హంద్రీనీవా కాలువలో శవమై తేలాడు. సోమవారం జరిగిన ఘటనా స్థలానికి కిలోమీటర్ దూరంలో మృతదేహం కనిపించింది. గుర్తించిన పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని ఒంటిపై వున్న గాయాలను బట్టి హత్యగా నిర్ధారించినట్లు పోలీసులు తెలిపారు. మృతుని భార్య కామే శ్వరి ఫిర్యాదు మేరకు ఇద్దరు వ్యక్తుల్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు చెమటోడ్చుతున్న నాయకులు

## పోటీ ఇద్దరి మధ్యే.. కూటమి నేతలను భయపెడుతున్న గత అనుభవాలు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎం.ఎల్.సి. ఎన్నికల్లో పట్టు సాధించి అఖండ విజయం సాధించి ప్రజలలో ప్రభుత్వం పై సానుకూల దృక్పథం ఉందని చాటాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు కూటమి నాయకులు ముఖ్యంగా టీడీపీ నాయకుల కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయానికి తీవ్రంగా కష్టపడు తున్నారు. అధికార పార్టీ కదా హడావుడి ఉం టుంది అని కొందరు సామాన్య వ్యక్తులు అను కుంటున్నా హడావిడి వెనుక భయం తొంగి చూస్తున్న సంగతి ఎలక్షన్ గురించి తెలిసిన వారికి తేటతెల్లం అవుతుంది.గత ఎలక్షన్ లో కూడా ఒక కార్పొరేట్ సంస్థకు చెందిన అధినేత తన అను చరుల ద్వారా అధిక సంఖ్యలో కొత్త ఓటర్లను చేర్పించి వారిలో ఆశలు రేకెత్తించిన ఆయన విజ్ఞులైన ఓటర్ మహాశయా నిజాయితీగా సరైన అభ్యర్థిని ఎన్నుకోండి అని ప్రకటించి ఊరుకు





న్నారు.అయితే ఓటర్లలో అధిక శాతం ఉన్న నిరుద్యోగ యువత సదరు అభ్యర్థి నుండి ఏదో ఆశించి చివరకు ఏమీ లభించని కారణంగా కేవలం ఆయన పై కోపంతో అత్యధిక శాతం ఓటింగ్ జరిపి ఆయనను ఓడించారు.ఈ దఫా కూడా అధికార పార్టీ తరఫున పోటీ చేస్తూ అదే పొరపాటు చేసి అత్యధిక ఓటర్లను నమోదు చేయించి టెన్షన్ పడుతున్నట్లు కనపడుతుంది.పైకి మేక పోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ గెలుపు తమదే అని కూటమి నేతలు బీరాలు పలుకుతున్నా. లోలోన ఆందోళన చెందుతూ అన్ని రకాల ప్రయ త్నాలు సాగిస్తున్నారు.

అయితే ముందు ఎన్నికల్లో అనుభవాల దృష్ట్యా అధికార పార్టీ అభ్యర్థి ఎంత ప్రయత్నించిన వారు ప్రత్యర్ధులు ఎంతమంది ఉన్న బలమైన అభ్యర్థి మాత్రం పి డి ఎఫ్ బల పరిచిన యూ.టి.ఎఫ్ అభ్యర్థి డి. వి .రాఘవులు అనే విషయం మరువరాదు. వారికి నిర్దిష్టమైన ఓట్ బ్యాంకు కలిగివుండటం ఎవరికి నెరవని ప్రలోభాలకు తలొగ్గని సైన్యం వారి సొంతం. దానికి తోడు ప్రభుత్వం వల్ల మొట్టమొదటి తీవ్రంగా నష్టపోయిన అత్యధిక ఓటర్లు వాలంటీర్లు రూపంలో పొంచి ఉన్న ప్రమాదం. వీరు విజ్ఞతతో తమ వ్యతిరేక ఓటు చీలిపోకుండా తమ కసిని కోపాన్ని ప్రదర్శించేందుకు మరో బలమైన అభ్యర్థికి సహకరించి ప్రభుత్వానికి తమ సత్తా చాటి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడం కోసం ఎదురుచూడటం. అసంతృప్తి తో లోలోపల రగిలి పోతున్న సచివాలయ సిబ్బంది మరో వైపు.నిరుద్యోగ భృతి.. డిఎస్సీ ప్రకటించక పోవడం..ఇక పోతే రాష్ట్రంలో అధికారం కోల్పోయినప్పటికీ 42 శాతం పైగా ఓట్ బ్యాంక్ తో బలంగా ఉన్న వై.సి.పి ఎలాగూ కూటమి అభ్యర్థి ఓటమికి శాయశక్తులా ప్రయత్నించి .. కూటమి ఓటమికి తమ మద్దతు యిచ్చి సహకరి స్తుంది. కర్ణుడు చావుకు శతకోటి కారణాలు అన్న చందాన ఇన్ని రకాల కారణాలతో కూటమి అభ్యర్థి విజయం నల్లేరు పై నడక కాబోదు.ఏది ఏమైనా పోటీ మాత్రం నువ్వా.. నేనా.. అనే విధంగా కూ టమి అభ్యర్థి రాజశేఖరం మరియు డి.వి. రాఘ వులు మధ్యే ఉంటుంది అనడంలో సందే హం లేదు. కూటమి నేతలు నిరుద్యోగ యువత సమస్యలపై దృష్టి సారించి తమ నేతతో వారికి భరోసా కల్పించి రాజశేఖరం విజయానికి బాటలు వేస్తారో..చాప కింద నీరులా యుటిఎఫ్ నేతల అభ్యర్థి రాఘవుల విజయానికి కృషి చేస్తున్న వారి పన్నాగం ఫలిస్తుందో వేచి చూడాల్సిందే.



పైడితల్లి, నూకాలమ్మవార్లను దర్శించుకున్న
ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

వివరాలు 8వ పేజీ..



అత్యాచారం కేసులో నిందితుడికి
20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష
బాధిత బాలికకు 10 లక్షల పరిహారం

వివరాలు 8వ పేజీ..



ఏయూ వైస్-చాన్సలర్‌గా ప్రొఫెసర్
జి.పి.రాజశేఖర్

# నియామకం

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:



చాలా కాలం తర్వాత ఆంధ్ర యూనివర్సిటీకి శాశ్వత వైస్ చాన్సర్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఆంధ్ర యూనివర్సిటీ కొత్త వీసీగా ఐఐటీ ఖరగ్‌పూర్‌లో గణితశాస్త్ర ప్రొఫెసర్‌గా ఉన్న ప్రొఫెసర్ జి.పీ. రాజశేఖర్ గారిని ఈ పదవికి నియమిస్తూ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల చట్టం, 1991 ప్రకారం తీసుకున్న ఈ నిర్ణయం గెజిట్‌లో మంగళవారం. ప్రచురితమైంది. ఈ నియామకం మూడు సంవత్సరాల కాలానికి ఉండనుంది. ఈ ఉత్తర్వులను ప్రభుత్వ కార్యదర్శి కోన శశిధర్ విడుదల చేశారు. సంబంధిత విద్యా సంస్థలు, యూజీసీ, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి తదితర సంస్థలకు సమాచారం పంపించారు. విద్యా రంగంలో అనుభవజ్ఞుడైన ప్రొఫెసర్ రాజశేఖర్ నియామకం విశ్వవిద్యాలయానికి ప్రయోజనకరంగా మారనుందని విశ్లేషకులు భావిస్తున్నారు. త్వరలోనే కొత్త వైస్-చాన్సలర్ తన బాధ్యతలు స్వీకరించనున్నారు. కాగా ఏయూ వైస్ ఛాన్సర్ గా ప్రసాద్ రెడ్డి చాలా కాలం పని చేశారు. కూటమి ప్రభుత్వ అధికారులకు వచ్చిన కొద్ది నెలల్లోనే ఆయనని ఆ పదవి నుంచి తొలగించి, ప్రొఫెసర్ శశిభూషణరావుకు బిసి బాధ్యతలు చెప్పారు.

మాయల్లో...

# మహా ఘనుడు..!

- నకిలీ నోట్లు,రైస్ పులింగ్,రిజర్ బ్యాంకు నకిలీ బండ్లు..తో ప్రజలకు శఠగోపం
- బాధితులు నుండి కోట్లాది రూపాయల మింగేసిన మహా ముదురులు
- ఒక మహిళ లతో మొదలు పెట్టిన గేమ్ షో
- 5 వేల నుండి లక్షల వరకు కట్టించికొని లక్కీడ్రిప్ పేరుతో ఘరానా మోసాలు
- నకిలీ బంగారం బిస్కెట్లు చూపించి లబ్ధిదారులకు ఆశ చూపించి గేలం
- రిజర్వ్ బ్యాంక్ పేరుతో నకిలీ పత్రాలు లేటర్లు
- టాస్కోర్స్ పోలీసులు ఉచ్చు లో పడ్డ ఘరానా మోసగాళ్ళు
- పీఎఫ్ ఆఫీస్ వద్ద చిక్కిన దొంగల ముఠా
- టాస్కోర్స్ పనితీరు భేష్..!

విశాఖ క్రైమ్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

తక్కువ పెట్టు బడితో ఎక్కువ సంపాదన వస్తుందని జనాలకు ఆశ చూపి మోసం చేసిన ముగ్గురు మోసగాళ్లను టాస్కోర్స్ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. విశాఖ పీఎఫ్ ఆఫీస్ సమీపంలోని ఒక ఇంటిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి ముగ్గురు కేటుగాళ్ళను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వీరి నుంచి నకిలీ వజ్రాలు, బంగారు పూత పోసిన నకిలీ గోల్డ్ బిస్కెట్లను పోలీసులు స్వాధీనం చేసుకునట్లు తెలుస్తోంది. విచారణ కోసం వారిని స్థానిక ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.కాకినాడ ప్రాంతానికి చెందిన అనిశెట్టి శ్రీనివాస్ ను ప్రధాన ముద్దాయిగా గుర్తించారు. మరో ముగ్గురని

తరువాయి 8లో..



జనవరి రికవరీ మేళ

# క్రైం స్టోరీ..!

- జనవరిలో 66 కేసుల చేధన
- 74 మంది నిందితుల అరెస్టు
- రూ.47 లక్షల విలువైన సొత్తు స్వాధీనం
- ప్రతి నెల రికవరీ పెరుగుతూ ఉంది
- నేరాల నియంత్రణకు చర్యలు
- సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ




విశాఖ క్రైమ్, ఫిబ్రవరి 18. ప్రభాతవార్త

పక్కా ప్రణాళికతో నేరాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని విశాఖ నగర్ సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ తెలిపారు.మంగళవారం విశాఖ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జనవరి నెల రికవరీ మేళ వివరాలను ఆయన వెల్లడించారు. ఈ

తరువాయి 8లో..




ఎన్నికల విధుల్లో

# అప్రమత్తంగా వ్యవహరించాలి

రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :

ఎన్నికలకు సంబంధించిన విధుల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చాకచక్యంగా వ్యవహరించాలని పీవో, ఏపీవో, సెక్టోరల్ అధికారులనుద్దేశించి రిటర్నింగ్ అధికారి, విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పీవోలు, ఏపీవోలు, సెక్టోరల్ అధికారులకు కలెక్టరేట్ మీటింగు హాలులో మంగళవారం నిర్వహించిన తొలి విడత శిక్షణా కార్యక్రమంలో ఆయన పలు అంశాలపై

తరువాయి 8లో..

ఇన్వాయిస్ బిల్‌తో బెల్ట్ షాపునకు

# తరలిస్తున్న మద్యం సీజ్

చింతూరులో హాట్ టాపిక్ గా మారిన మద్యం దందా



చింతూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త,

చింతూరు మన్యంలో మద్యం దందా హాట్ టాపిక్ గా మారింది. ఇన్వాయిస్ బిల్లుతో మద్యాన్ని బెల్టు షాపునకు తరలిస్తుండగా చింతూరులో మంగళవారం ఉదయం రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడింది. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. చింతూరు డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల్లో 8 మద్యం లైసెన్స్ షాపులు ఉంటే 300 బెల్ట్ షాపులు నడుపుతున్న విషయం జగమెరిగిన సత్యం. గత కొంతకాలంగా మద్యం దందా, బెల్ట్ షాపుల నిర్వహణ ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు మద్యాన్ని విక్రయించడంపై చింతూరు డివిజన్ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. మంగళవారం చింతూరులోని ఒక మద్యం షాపు వద్ద నుంచి బెల్ట్ షాపుకు ఆటోలో తరలిస్తున్న మద్యం పట్టుబడింది. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎక్సైజ్ అధికారులు మద్యాన్ని తరలిస్తున్న ఆటోను, ఆటోలో ఉన్న మధ్యాన్ని, ఇన్వాయిస్ బిల్లులతో మద్యాన్ని తీసుకొచ్చిన వాహనాన్ని సీజ్ చేసి ఎక్సైజ్ పోలీస్ స్టేటేషన్ కు తరలించారు. ఈ ఘటనపై కూపి లాగితే డొంక కదులుతుంది. సోమవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో రాజమండ్రి కేంద్రంగా ఉన్న ఏపీ బీసీఎల్ హుకుంపేటలోని డిపో నుండి చింతూరు, చట్టి మద్యం షాపులతో పాటు వై. రామవరం మండలం చవిటి దిబ్బల్లో ఉన్న మద్యం షాపుకు ఇన్వాయితో మధ్యాన్ని లోడ్ చేశారు. మంగళవారం ఉదయం మద్యం లోడుతో ఉన్న ఏపీ 39%ఎ%5499 నెంబర్ గల వాహనం చింతూరులోని 35వ షాపు వద్ద ఆగింది. చింతూరు మద్యం షాపుకు ఇన్వాయిస్ తో వచ్చిన మధ్యాహ్న దింపి, వై రామవరం మండలం చెవిటి దిబ్బల మద్యం షాపు పేరుతో వచ్చిన మద్యాన్ని ఆటోలోకి లోడ్ చేశారు. ఈ ఆటో వైరామవరం మండలం డొంక రాయలోని బెల్ట్ షాపుకు తరలిస్తుండగా పట్టుబడింది. మొత్తం 25 కేసులతో సుమారు 1,25,890 రూపాయల విలువైన మద్యం ఆటోలో పట్టుబడింది. లైసెన్స్ మద్యం షాపు వద్ద దించాల్సిన మద్యాన్ని ఇన్వాయిస్ తో బెల్ట్ షాపుకు తరలిస్తున్న ఘటన చింతూరు మండలంలో సంచలనం సృష్టించింది. దాంతో విషయం తెలుసుకున్న ఎక్సైజ్ అధికారులు మద్యం షాపు వద్దకు చేరుకొని బెల్ట్ షాపుకు తరలిస్తున్న మద్యాన్ని ఆటోను ఇన్వాయిస్‌తో



తరువాయి 8లో..

బీసీ యాక్ట్, బీసీ కుల,

# జనగణన మాకూ కావాలి



విశాఖపట్నం ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

జాతీయస్థాయిలో జరిపే జనగణనతో పాటే కులజనగణన జరపాలని ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజు గౌడ్ యాత డిమాండ్ చేశారు. స్థానిక జడ్జ్ కోర్టు దగ్గర పూలే విగ్రహం వద్ద మీడియా సమావేశంలో జాతీయస్థాయిలో ఈసారి జరిపే జనగణనతో పాటే కులగణన తప్పక చేయాలంటూ రాజు గౌడ్ యాత పునరుద్ఘాటించారు. " జనగణనలో సమగ్ర కుల గణన " అంశంపై విశాఖపట్నం జిల్లా ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో "కులగణన చేయాల్సిన ప్రాధాన్యత గురించి కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని ఈ సమావేశంలో తీర్మానించామని తెలియజేశారు,స్థానిక సంస్థలు- చట్టసభలలో బీసీలకు సరైన రిజర్వేషన్లు కేటాయించాలన్నా, జస్టిస్ రోహిణి కమిషన్ సిఫారసుల మేరకు ఓబీసీల వర్గీకరణ జరపాలన్నా, ఈసారి జరిపే జన గణనతో పాటే కులగణన జరపాలన్నారు. కేంద్రంలో ప్రత్యేక ఓబీసీ

తరువాయి 8లో..



అనంతపద్మనాభస్వామి ఆలయ నిర్మాణ కాంట్రాక్టర్‌పై

# ఎమ్మెల్యే గంటా సీరియస్.

పద్మనాభం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :



పద్మనాభం గ్రామంలో ఎత్తైన కొండపై వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి ఆలయ పునర్నిర్మాణంను సకాలంలో పూర్తి చేయలేదని సంబంధిత కాంట్రాక్టరపై భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇటీవల పూర్తియన అనంతుని ఘాట్ రోడ్డును, అసంపూర్తిగా ఉన్న ఆలయంను మంగళవారం ఆయన పరిశీలించారు. గత దీపోత్సవానికి పూర్తిచేస్తామని చెప్పి నేటికీ పూర్తిచేయకపోవడంపై ఆయన కాంట్రాక్టరపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆలయ చుట్టూ తవ్వేసిన ప్రహరీ అస్తవ్యస్తంగా ఉండంపై ఆయన మండిపడ్డారు. ఆలయాన్ని పూర్తిచేయడానికి చేతకాకపోతే వదిలేయాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత నిర్లక్ష్యం చేసిన కాంట్రాక్టరను ఎన్నడూ చూడలేదని ఆయన అన్నారు. వచ్చేనెలలో జరగనున్న స్వామివారి కళ్యాణోత్సవాలకు ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేయించాలని ఆయన ఆలయ ఈ.ఒ.నానాజీబాబును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు రమణ,ఎంపీటీసీ లక్ష్మీనాయుడు, నాయకులు దాము,లీలావతి,నందిని,ఎర్రిబాబు,నాగు, సత్యనారాయణ,సుమంత, ప్రసాదు, గంగరాజు,మహేష్, పాల్గొన్నారు..

పోలింగు అధికారులకు

# తొలివిడత శిక్షణ




అనకాపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాత వార్త :

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ఈ నెల 27వ తేదీన జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు తొలి విడత శిక్షణ తరగతులను మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ద్వైవార్షిక ఉపాధ్యాయ ఎంఎల్సీ ఎన్నికల కొరకు నియమించబడిన పీఓలు, ఏపీఓలు పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగు నిర్వహించాలని తెలిపారు. శిక్షణ సమయంలో ఎన్నికల ప్రక్రియను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ఎటువంటి సందేహాలు

తరువాయి 8లో..

## పైడితల్లి, నూకాలమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

అనకాపల్లి,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

నియోజవర్గం అచ్చుతాపురం మండలం నడింపల్లి గ్రామంలో మంగళవారం గ్రామదేవత పైడితల్లి అమ్మవారి పండుగ, మడుతూరు గ్రామంలో నూకాలమ్మ తల్లి పండుగ ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవత పైడితల్లి అమ్మవారి పండుగ సందర్భంగా ఆలయానికి తెల్లవారుజామునుండే భక్తులు అధికంగా పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

### బాధిత బాలికకు 10 లక్షల పరిహారం

అనకాపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాత వార్త :

2019లో సబ్బవరం పోలీస్ స్టేషన్‌లో నమోదైన పోక్సో కేసులో నిందితుడైన ఎర్ర నవీన్‌కు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, మూడు లక్షలు జరిమానా విధిస్తూ విశాఖపట్నం పోక్సో కోర్టు తీర్పు వెల్లడించిందని, జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 3 నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఆయన తెలిపారు. జూలై 2019లో, బాధిత బాలిక పెందుర్తిలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోందని, నిందితుడు ఎర్ర నవీన్, తన స్నేహితురాలైన బాలికను ప్రేమిస్తున్నానని నమ్మించి, పెళ్లి చేసుకుంటానని మోసగించి అత్యాచారం చేసి గర్భవతిని చేశాడన్నారు. బాధితురాలు పెళ్లి చేసుకోమని నిందితుడిని కోరినా, అతను తిరస్కరించడంతో పాటు అతని తల్లిదండ్రులు కూడా మాకు సంబంధం లేదని చెప్పారు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా, సబ్బవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారని తెలిపారు. అప్పటి సబ్బవరం ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, అనకాపల్లి మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీలు కుమారస్వామి, మళ్ల మహేష్ ఆధ్వర్యంలో నిందితుడిని అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేశారని తెలిపారు. విశాఖపట్నం పోక్సో కోర్టు న్యాయమూర్తి జి.ఆనందిని నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 3 లక్షలు జరిమానా విధించారని తెలిపారు. అలాగే గౌరవ న్యాయస్థానం బాధిత బాలికకు 10 లక్షల పరిహారం (3 లక్షలు నిందితుడి నుండి, 7 లక్షలు ప్రభుత్వ తరఫున) అందజేయాలని తీర్పు ఇచ్చారని తెలిపారు.

## మాయల్లో.. మహా ఘనుడు..!

(7వ పేజీ నుంచి తరువాయి)

అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ ముఠా చాలామందితో నడుస్తున్నట్లు గుర్తించారు. నకిలీ నోట్లు, రైస్ పులింగ్,రిజర్వ్ బ్యాంకు నకిలీ బాండ్లతో ఈ ముఠా ప్రజలకు శఠగోపం పెట్టింది. విశాఖ తో పాటు గోదావరి జిల్లాలు,గుంటూరు, విజయవాడ వంటి ప్రాంతాల్లో ఈ ముఠా తన కార్యకలాపాలను కొనసాగిస్తోంది. అధిక లాభాలు వస్తాయని ప్రజలకు ఆశ చూపడంతో చాలామంది వీరిని నమ్మి పెద్ద ఎత్తున నగదును ఆ ముఠాకు అప్పగించారు. ఇలా బాధితులు నుండి కోట్లాది రూపాయలను మహా ముదురులు మింగేశారు. ఒక మహిళతో మొదలు పెట్టిన గేమ్ నేడు ఎంతోమంది బాధితులను మోసం చేసే వరకు వెళ్ళింది. రూ.5 వేల నుండి లక్షల వరకు కట్టించుకొని లక్కీ డ్రిప్ పేరుతో ఘరానా మోసాలు ప్రారంభించిన ఈ ముఠా తన కార్యకలాపాలు అనతి కాలంలోనే పలు ప్రాంతాలలో విస్తరించింది. నకిలీ బంగారం బిస్కెట్లు చూపించి లబ్ధిదారులకు ఆశ చూపించడంతో చాలా అది నిజమని నమ్మారు. అలాగే ఒక లక్ష ఇస్తే రూ.200 కోట్లు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారు. అలాగే రిజర్వ్ బ్యాంక్ పేరుతో నకిలీ పత్రాలు లెటర్లు చూపి బాగా నమ్మించారు. బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదుతో టాస్కోఫర్క్ పోలీసులు పక్కా సమాచారంతో పీఎఫ్ ఆఫీస్ సమీపంలోని ఒక ఇంట్లో ఆకస్మిక సోదాలు చేపట్టి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. పక్కా సమాచారంతో పోలీసులు దాడులు చేయడంతో వారు తప్పించుకునే వకాశం లేకుండా పోయింది. ఈ తనిఖీలలో కీలక నకిలీ డాక్యుమెంట్లు, నకిలీ కరెన్సీ, నకిలీ బంగారం, నకిలీ వజ్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది!! అనేకమంది లబ్ధిదారుల నుండి తో కోట్లాది రూపాయలు దోపిడీ చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. విషయం బయటకు చెప్తే ఎక్కడ తమ మెడకు ఈ కేసు చుట్టుకుంటుందని భావించి భయంతో చాలామంది బాధితులు బయటకు రాని పరిస్థితి ఏర్పడింది. ఆకస్మిక సోదాలలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ముగ్గురిని పూర్తి స్థాయిలో విచారిస్తే మొత్తం ఈ ముఠా భాగోతం బయట పడుతుందని పోలీసులు భావిస్తున్నారు. పట్టుబడ్డ ఈ ముగ్గురిని టాస్కోఫర్స్ పోలీసులు తదుపరి విచారణ కోసం ఎయిర్ పోర్ట్ పోలీసులు కు అప్పగించారు. ఇప్పుడు సిటీలో టాస్కోఫర్క్ జోన్ 1పోలీసులు వరుస దాడులతో దూసుకుపోతున్నారు. వీరి పనితీరు భేష్ అంటూ స్వయంగా సీపీనే అభినందించారు. మొన్న బ్రౌన్ షుగర్.. నేడు మహా మోసం చేసిన ముఠా గుట్టు బట్టబయలు చేశారు టాస్కోఫర్స్ పోలీసులు. పట్టుబడ్డ ముగ్గురు నిందితుల విచారణ తర్వాత మరికొన్ని అరెస్ట్ లు ఉంటాయని భావిస్తున్నారు.

## జనవరి రికవరీ మేళ క్రైం స్టోరీ..!



(7వ పేజీ నుంచి తరువాయి)

సందర్భంగా సిపి మాట్లాడుతూ విశాఖ పోలీసులు చురుకుగా పని చేస్తున్నారని చెప్పారు. నేరాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ క్రమంలోనే కొంతమేర నేరాలు సంఖ్య తగ్గుతూ వస్తుంది అన్నారు. అలాగే ప్రతి నెల రికవరీ పెరుగుతూ వస్తుందని పేర్కొన్నారు. జనవరి నెలలో మొత్తం 106 చోరీ కేసులు నమోదు అయినట్లు చెప్పారు. ఇందులో 66 కేసులను ఛేదించినట్లు వెల్లడించారు. ఈ 66 కేసుల్లో 74 మంది నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు. నిందితుల నుంచి సుమారు రూ.47 లక్షల విలువ చేసే సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. జనవరి నెలలో రూ.45 లక్షల విలువ కలిగిన 300 మొబైల్ ఫోన్ లను రికవరీ చేసినట్లు వెల్లడించారు. విశాఖ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రతినెల రికవరీ పెరుగుతూ వస్తుందని అన్నారు. ఈ కేసులను ఛేదించడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న పోలీసు సిబ్బందికి అభినందనలు తెలిపారు.

**క్రికెట్ బెట్టింగ్ కేసులో 12 మంది అరెస్ట్..**

క్రికెట్ బెట్టింగ్ కేసులలో ఇప్పటివరకు 12 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. మార్చి నెలలో విశాఖ వేదికగా రెండు ఐపిఎల్ మ్యాచులు జరగనున్న నేపథ్యంలో క్రికెట్ బెట్టింగ్ జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు పూర్తిస్థాయిలో నిఘా పెట్టామని పేర్కొన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో నిఘాను పెంచామని చెప్పారు. క్రికెట్ బెట్టింగ్ వలన వచ్చు నష్టపోతారని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ లో మోసపోయిన వారు ధైర్యంగా ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కేసులను సీరియస్‌గా తీసుకుంటామని చెప్పారు. ఈ బెట్టింగ్ ల వలన చాలామంది ఆర్థికంగా నష్ట పోవాని జరుగుతూ ఉందని తెలిపారు. కొందరు ఆత్మహత్య లు చేసి మరి బెట్టింగులు పాల్పడుతూ ఉంటారని చెప్పారు. తమకు కచ్చితంగా సమాచారం వస్తే మాత్రం ఎవరిని వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు.

**బీచ్ రోడ్ ప్రమాదంపై స్పందించిన సిపి..**

మంగళవారం తెల్లవారుజామున బీచ్ రోడ్డులో జరిగిన ప్రమాదంపై సీపీ స్పందించారు. తెల్లవారుజామున ఇసుక లారీ బ్రేకింగ్ ఫెయిల్ కావడంతో బీచ్ రోడ్డు ప్రహరీ గోడను ఢీకొని సమీపంలోని పార్కులోకి ఆ లారీ దూసుకుపోయింది అన్నారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని చెప్పారు. గతంలో కూడా ఇదే ప్రాంతంలో కొన్ని ప్రమాదాలు జరిగినట్లు తెలిపారు. బీచ్ రోడ్ లో లారీ ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని బ్లాక్ స్పాట్ గా గుర్తించామని అన్నారు. భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలి

(7వ పేజీ నుంచి తరువాయి)

దిశానిర్దేశం చేశారు. ఎన్నికల విధులను ఎన్నిసార్లు నిర్వహించినప్పటికీ, ఏమాత్రం అలసత్వం చూపించకూడదన్నారు. ఎప్పటికప్పుడు నిబంధనలు మారుతూ ఉంటాయని, కొత్త ఆదేశాలు వస్తుంటాయని, వాటన్నిటినీ చదివి అర్థం చేసుకోవాల్సి ఉంటుందని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు విధిగా ఉంటే ఆ విధంగానే ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందని, సొంత నిర్ణయాలు పనికిరావని స్పష్టం చేశారు. బ్యాలెట్ పత్రాల ద్వారా జరిగే ఎన్నికలకు, ఈవీఎంల ద్వారా జరిగే ఎన్నికలకు మధ్య కొన్ని తేడాలు ఉంటాయని, వాటిని ప్రతి ఒక్కరూ గ్రహించాలని సూచించారు. ఎన్నికల సామగ్రి తీసుకునే దగ్గర నుంచి, ఓటింగ్ పూర్తయిన తిరిగి అప్పగించే వరకూ పాటించాల్సిన నిబంధనలను, నింపాల్సిన పత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అధికారులంతా తు.చ. తప్పకుండా పాటించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఏఆర్వో, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి సుధాసాగర్ లు పీవో, ఏపీవో, సెక్టోరల్ అధికారుల సందేహాలను నివృత్తి చేశారు. పోలింగ్ ముందు, పోలింగ్ రోజు, పోలింగ్ తరువాత చేయాల్సిన విధులను పీపీటీ ద్వారా వివరించారు. ఎన్నికల సెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇన్వాయిస్ బిల్‌తో బెల్ట్ షాపునకు తరలిస్తున్న మద్యం సీజ్

(7వ పేజీ నుంచి తరువాయి)

వచ్చిన వాహనాన్ని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. చింతూరు ఏజెన్సీలో మద్యం మాఫియా రాజ్యమేలుతుందని, ఇష్ట రాజ్యంగా బెల్టు షాపులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు పెద్దగా పట్టించుకోవడంలేదని పత్రికల్లో కథనాలు వచ్చిన స్పందించిన అధికారులు లేరు. దాంతో మద్యం వ్యాపారులు తమ ఇష్టారాజ్యంగా మద్యాన్ని బెల్ట్ షాపులకు తరలిస్తున్న ఘటన ఇన్వాయిస్ బిల్లులతో సహా మంగళవారం చింతూరులో తేటతెల్లమైంది. అసలు వై రామవరం మండలం చౌటుదిబ్బలకు చింతూరు మండలంలోని మద్యం షాపులకు లింక్ ఏంటి? చింతూరు మండలానికి వచ్చే మద్యంలో వైరామవరం మండలం చౌటి ది బ్బలకు వెళ్ళవలసిన మద్యాన్ని ఒకే వాహనంలో ఎలా లోడ్ చేశారు?. అసలు వై రామవరం మండలానికి చింతూరు మండలానికి రూట్ కనెక్టివిటీ ఎలా?. ఇన్వాయిస్ మీద చింతూరుకు తరలించి సులభంగా డొంకరాయి లోని బెల్టు షాపుకు తరలించే ప్రయత్నం చేసి పట్టపగలు అడ్డంగా బుక్ అయ్యారు. దీనిపై సంబంధిత అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారు, ఇన్వాయిస్ తో మద్యాన్ని బెల్టుకు షాపుకు తరలించడం అనేది ఈ కథనంలో కోస మెరుపు. ఎక్సైజ్ ఉన్నతాధికారులు ఈ మద్యం షాపులపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## బీసీ యాక్ట్, బీసీ కుల, జనగణన మాకూ కావాలి

(7వ పేజీ నుంచి తరువాయి)

మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి,ఓబీసీ సబ్ ప్లాన్ మేరకు బడ్జెట్లో నిధులు కేటాయించి, ప్రత్యేక రాయితీలతో పథకాలు అమలు జరిపి ఓబీసీ సమాజ సాధికారిత సాధించాలన్నా,త్వరలో కేంద్రం జరుపబోయే జనగణనతో పాటే సమగ్ర కులగణన చేయడం ఒక్కటే పరిష్కార మార్గమని గౌడ్ పేర్కొన్నారు. గతంలో మోడీతో పాటు, అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ లు "ఈసారి జరిపే జనగణలతో పాటు ప్రత్యేక ఫార్మేట్ తో, కులం కాలం పెట్టి,దేశంలోని ప్రతి ఒక్కరిని కులంతో సహా లెక్కిస్తామని" వాగ్దానం చేసి,ఇప్పుడు తాత్సారం చేయడం తగదన్నారు. అన్ని విధాల వెనుకబడి ఉన్న ఓబీసీలను అన్ని రంగాలలో, అన్ని విధాల అభివృద్ధి చెందించాలన్నా, ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ చట్టంలో బీసీ మహిళకు సబ్ కోటానిస్తూ సవరణ చేయాలన్నా,కులగణన చేయడం అవసరమన్నారు. కార్యక్రమంలో విశాఖపట్నం మైనారిటీ నాయకులు సయ్యద్ ముస్తఫా,వివిధ సంఘాల బీసీ నాయకులు పాల్గొన్నారు.

## పోలింగు అధికారులకు తొలివిడత శిక్షణ

(7వ పేజీ నుంచి తరువాయి)

ఉన్నా, వాటిని వెంటనే అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. సాదారణ ఎన్నికలకు భిన్నంగా బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ నిర్వహణలో వ్యవధి ఎక్కువగా పట్టే అవకాశం ఉన్నందున ఓపిగ్గా, సంయమనం పాటిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. చిన్నపాటి తప్పిదానికి కూడా తావులేకుండా పోలింగ్ ప్రక్రియ జరిగేలా విధులు నిర్వర్తించాలన్నారు. పోలింగు ప్రక్రియ బాద్యత మొత్తం ప్రిసైడింగు అధికారిదేనని, డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని నిర్దేశించిన రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగు కేంద్రంలో సిబ్బంది వారికి కేటాయించిన విదులను సక్రమంగా నిర్వహించాలని, ఓటరు గుర్తింపు, నమోదు, సిరామార్కు, బ్యాలెట్ పేపరు అందజేయడం, తిరిగి తీసుకోవడం వంటి పనులు క్రమపద్ధతిలో నిర్వహించాలని తెలిపారు. ఓటరు ఓటు వేయుటకు పోలింగు సామగ్రితోపాటు అందజేసిన పెన్ను మాత్రమే వినియోగించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ట్రైనింగ్ ప్రోగ్రాం అధికారులు డి.పి.ఆర్.సి. జిల్లా కోర్డినేటరు నాగలక్ష్మి, సివిల్ సప్లయి జిల్లా మేనేజరు పి.జయంతి ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల సెక్షను సూపరింటెండెంటు ఎస్.వి.ఎస్.ఎస్. నాయుడు, డిప్యూటీ తహశీల్దారు పి. అరుణ చంద్ర ఎన్నికల నిబంధనలు మరియు పోలింగు విధానం, బ్యాలెట్ బాక్సులు నిర్వహణపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఆర్గనైజర్ క్రైమ్‌లో ఇద్దరు విదేశీయులు అరెస్టు

విశాఖ క్రైమ్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ఆర్గనైజర్ క్రైమ్ లో ప్రధాన నిందితులుగా ఉన్న ఇద్దరు విదేశీయులను విశాఖ పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో తైవాన్ దేశానికి చెందిన ము.చి కొనియన్ సాంగ్ అలియాస్ సంగ్ ము చి (42), హౌ యన్ చాంగ్ అలియాస్ చాంగ్ హెూ యన్ అలియాస్ మార్కో (33) ఉన్నారు. వీరితో వేరే రాష్ట్రానికి చెందిన వ్యక్తిని కూడా అరెస్ట్ చేశారు. గత ఏడాది ఇలీగల్ పేమెంట్ గేట్ వే కేసు తదుపరి దర్యాప్తులో భాగంగా విశాఖ పోలీసులు వీరిని విచారించినన్నారు. విశాఖ సిటీలోని పలు రిసార్ట్స్ ,హెూటల్స్ లో వీరు బసచేసి విశాఖలో ఉన్న ఆశవాహులను ఆకర్షించి, సైబర్‌నేరాలు చేయుటకు అవసరమైన సామగ్రిని చేకూర్చి, వారికి ఈ సైబర్ నేరాలను గూర్చి తర్ఫీదు అందజేసి, మనదేశంలో వివిధ వ్యక్తుల సహాయంతో బీద , చెడు వ్యసనాలకు బానిసల్కెన వ్యక్తులకు డబ్బు ఆశను చూపి, వేల సంఖ్యలో వివిధ రకాల బ్యాంకుల సేవింగ్ , కరెంటు ఖాతాలను తెరచి , వివిధ రకాల ఫోను నెట్‌వర్కులకు సంభందించిన సిమ్‌కార్డులను తీసుకొని, భారత దేశంలో వివిధ రకాల స్థలములలో వారి యొక్క స్థావరాలను ఏర్పర్చుకొని, పై వాటిని ఉపయోగిస్తూ కోట్లలో రూపాయలలో లావాదేవీలు చేసారు. ఇప్పటి వరకు ఈ యొక్క కేసులో ఇద్దరు విదేశి ముద్దాయిలను, ఒక ఇతర రాష్ట్ర ముద్దాయిని అరెస్టు చేశారు.

**అప్రమత్తంగా ఉండాలి..**

ఎవరికైన అపరిచిత వ్యక్తుల నుంచి సోషల్ మీడియాలో ముఖ్యంగా టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, వాట్సప్ నందు రిక్వెస్ట్ వచ్చిన యాక్సెప్ట్ చేయకుండా ఉండాలని, అలానే సోషల్ మీడియా ఎకౌంటు లను ప్రైవేటు లో పెట్టుకోవాలనిపోలీసులు హెచ్చరిస్తున్నారు. అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో సాంగత్యం పనికి రాదని, తెలియని లింక్ పై క్లిక్ చేయవద్దని సైబర్ క్రైమ్ పోలీసులు పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ పిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cyber-crime.gov.in, లేదా టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా కమిషనర్ ఆఫ్ పోలీస్ 7995095799వారికి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## సీఎం సహాయ నిధి నుంచి రూ.6.68 లక్షల ఆర్థిక సాయం



విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

కిడ్నీ సమస్యతో బాధపడుతున్న 7 వ వార్డుకు చెందిన పోతిన సాయిబాబుకు ప్రభుత్వం ఆపన్న హస్తం అందించింది. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన రూ.6.68 లక్షల చెక్కును భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం అందించారు. సాయిబాబుకు రెండు కిడ్నీలు ఫెయిల్ కావడంతో తల్లి ఆదిలక్ష్మి కిడ్నీ దానం చేశారు. అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సాయిబాబు తండ్రి అప్పలనాయుడు ఆటో డ్రైవర్. తమ ఆర్థిక పరిస్థితిని గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకు వెళ్లగా ముఖ్యమంత్రి సహాయ నిధి త్వరితగతిన ఆర్థిక సాయం అందేలా చేశారని సాయిబాబా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పిల్లా వెంకట్రావు, పోతిన ప్రసాద్ పాల్గొన్నారు.

## విద్యారంభంలోనే పిల్లలకు మెరుగైన పునాది వేయాలి



ఆనందపురం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

పిల్లలకు విద్యారంభంలోనే మెరుగైన పునాది వేయాలని సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్టు అధికారి జోగ చంద్రశేఖర రావు చెప్పారు. ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుచున్న జ్ఞానజ్యోతి ఆరు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి, ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయడానికి శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మూడు నుంచి ఆరేళ్ల మధ్య ఉన్న పిల్లలకు విద్యారంభంలోనే అభ్యసనం మెరుగుపరచడం, ఆరోగ్య సంరక్షణ కల్పించడం, వంటి వాటిని అమలు పరచడానికి ఏర్పాటు చేసిన జ్ఞాన జ్యోతి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. అంగన్వాడీ వర్కర్స్ కు మెరుగైన శిక్షణ ఇచ్చినట్లయితే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంవో దేవుడు బాబు, ఎంఈఓ- 1 జోగేంద్రనాథ్, ఎంఈఓ-2 కె. గంగరాజు, జిల్లా రీసోర్సు పర్సన్లు. ఉమా మహేశ్వరరావు, రాంబాబు,రఘు రాముడు, రత్నం, రేఖవాణి, సిఆర్పిలు ఎస్.శివాజీ,బి.గౌరీ శంకర్రావు, జి.శివాజీ, వెంకట్రావు,దుర్గ పాల్గొన్నారు.

## ఇకపై అన్ని ఆర్‌టిఓ కార్యాలయాలలో ఆటో-రిక్షాల రిజిస్ట్రేషన్లకు అనుమతులు



మాధవధార :ఫిబ్రవరి 18ప్రభాతవార్త

ఇకపై అన్ని ఆర్ టి ఓ కార్యాలయాలలో ఆటో-రిక్షాల రిజిస్ట్రేషన్లకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని విశాఖ జిల్లా ఇంచార్జ్ ఉప రవాణా కమీషనర్ ఆర్ సి హెచ్ శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే గతంలో విశాఖ,విజయవాడ ఆర్ టి ఓ కార్యాలయలలో ఆటో -రిక్షాల రిజిస్ట్రేషన్ జరిగేది కాదు. ఈ నిబంధనను ఇప్పుడు ఎత్తివేయడం జరిగిందన్నారు. ఇకపై కొత్త ఆటో రిక్షాలను (బి ఎస్ -4,సిఎన్ జి/పెట్రోల్ / ఎల్ పి జి %ఔ% ఈవి) మొదలగు పర్యావరణ అనుకూలమైన ఆటో రిక్షాలను రిజిస్ట్రేషన్లుకు అనుమతించబడతాయన్నారు. వీటి వలన యువత స్వయం ఉపాధికి దోహదం చేస్తుందన్నారు. పాత వాహనాలలో చిరునామా మార్పు,యాజమాన్య బదిలీలపై పాత ఆటో -రిక్షాలను విజయవాడ,విశాఖ కార్యాలయలలో అనుమతించబడవన్నారు.

## నేటి నుండి శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాలు.



విశాఖపట్నం ఫిబ్రవరి 18. ప్రభాతవార్త

పూర్ణా మార్కెట్ సమీపంలోని శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి వార్షిక జాతర మహెూత్సవాలు ఈ నెల 19 నుండి 27వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి.శేఖర్ బాబు తెలియజేశారు. బుధవారం ఉదయం 10.15గంటలకు శ్రీ అమ్మవారి రాట మహెూత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. 20వ తేదీన నాగవల్లి దళార్చన, తమలపాకులతో అమ్మవారిని అలంకరిస్తామన్నారు. 21న శాకంబరి అలంకారం,22 పుష్పాలంకరణ, 23న సౌభాగ్య లక్ష్మి అలంకారం, గాజులతో శ్రీ అమ్మవారిని ముస్తాబు చేస్తామన్నారు. 24న సాయంత్రం నాలుగు గంటలకు దేవస్థానం ఆవరణలో దీపాలంకరణ జరుగుతుందన్నారు. 25న తోలేళ్ళ మహెూత్సవం,26నమహాశివరాత్రి వేడుకలు నిర్వహిస్తామని, ఉదయం ఐదు నుండి కుంకుమార్చనలు, శూలాల పండుగ, అగ్ని గుండాలు తొక్కుట ఉంటాయన్నారు. రాత్రి 12 గంటలకు శ్రీ అమ్మవారి నేత్రోత్సవం, తొలి పూజ అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. 27న శ్రీ అమ్మవారి జాతర మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని, తెల్లవారుజామున 3 నుండి శ్రీ అమ్మవారి దర్శనాలు, భక్తులు ఘటాలతో వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారని పేర్కొన్నారు. వచ్చే నెల 6న మారువారం పండగ జరుగుతుందని, 108రకాల వంటకాలతో అష్టోత్తర శతపదార్థ నివేదన ఉంటుందన్నారు. అదే రోజున 5వేల మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భక్తులు శ్రీ అమ్మవారి వార్షిక జాతర మహెూత్సవంలో పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు ప్రీతి పాత్రులు కావాలని శేఖర్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ జి.సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా రాధా మదన్మోహన్ స్వామి ప్రాణ ప్రతిష్ట



విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

చైతన్య భవనంలో శ్రీశ్రీ రాధా మదన్ మోహన్ స్వామి వారిప్రాణ ప్రతిష్ట, కుంభాభిషేకం నిర్వహించారు. మంగళవారం ఉదయం 8 గంటలకు ప్రథమ దర్శనం ప్రారంభమైంది. ఈ కార్యక్రమములో భక్తులు అస్తోత్రం , సంకీర్తన ల నడుమ శ్రీ శ్రీ రాధా మదన్ మోహన్ స్వామివారికి హారతి వేడుక కన్నులు పండుగ జరిగింది. మేయర్ హరి వెంకట్ కుమారి స్వామి వారి తొలి దర్శనం చేసుకున్నారు.

## యువతను మంచి మార్గంలో పెట్టే బాధ్యత మనందరిపై ఉంది

### జిల్లా న్యాయ సేవా సంఘం సెక్రటరీ వెంకట శేషమ్మ, ఏడీసీపీ వి. డి. రాజకమల్




ఆరిలోవ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

యువత పెడదారి పడకుండా ఉండాలని వీరిపై తల్లితండ్రులు, టీచర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు అందరూ వీరికి కౌన్సిలింగ్ ఇచ్చి వారి భవిష్యత్తును మంచి మార్గంలో పెట్టే బాధ్యత మనందరిపై ఉందని జిల్లా న్యాయ సేవా సంఘం సెక్రటరీ వెంకట శేషమ్మ, ఏడీసీపీ రాజ్ కమల్ అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక 12వ వార్డు తోటగరువు లో ఉన్న ఎర్ని దుర్గ మాంబ కళ్యాణ మండపంలో ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు మార్గంలో నడకుండా మనందరం వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారి భవిష్యత్తు కి సరైన దారి చూపించాలని కోరారు. ప్రస్తుత రోజుల్లో సమాజంలో జరుగుతున్న నేరాలు-ఘోరాలు, గంజాయి మత్తులో యువత అడ్డదారిలో వెళ్తున్న వైనం కోసం వాటిని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ సదస్సులో స్థానిక నాయకులు ఒమ్మి సన్యాసిరావు, బుడుమూరు గోవింద్, పాత్రికొండ ధర్మారావు తదితర ముఖ్య నాయకులు హాజరయ్యారు.

## అంగనవాడీల జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమంను ప్రారంభించిన ఎండిఒ విజయకుమార్.



పద్మనాభం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

పద్మనాభం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఇఒ రమణ ఆధ్వర్యంలో ఆరు రోజుల పాటు జరగనున్న అంగనవాడీ కార్యకర్తల జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమంను మంగళవారం ఎంపిడిఒ ఎం.విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలలో సమగ్రాభివృద్ధి, శారీరిక,మానసిక, సాంఘికంగా నైపుణ్య అభివృద్ధి పెంపొందించాలని ఆయన అన్నారు. అలాగే పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను బోధించాలని ఆయన కోరారు. అలాగే డి.ఆర్.పి.లు రాజ్యలక్ష్మి, ఈశ్వరరావు, ఆదిబాబు, పద్దరాజు శిక్షణ ఇచ్చారు. మొదటి విడత ఈనెల 20వరకు, రెండవ విడత 22,24,25వ తేదీలలో శిక్షణ ఇస్తారని అన్నారు.

## టెన్త్ విద్యార్థిని ఆత్మహత్య





విశాఖపట్నం , ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

స్థానిక అక్కయ్యపాలెం ఎన్జీజీఓఎస్ కాలనీలో గల విష్ణు విల్లా అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న టెన్త్ క్లాస్ విద్యార్థిని కే. సాస అనుమానాస్పద పరిస్థితుల్లో ఆత్మహత్యకు పాల్పడింది. సీతమ్మధారలోని ప్రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుతున్న ఈ బాలిక ఏమి జరిగిందనేది స్పష్టంగా తెలియరాలేదు. కుటుంబ సభ్యులు గమనించి హాస్పిటల్‌కు తరలించేందుకు ప్రయత్నించినా, మార్గమధ్యంలోనే మృతి చెందింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారం మేరకు నాలుగో పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాలిక ఆత్మహత్యకు గల కారణాలపై అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం



గాజువాక, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :

ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందాడు. గాజువాక పోలిస్టేషన్ పరిధి షీలానగర్ జాతీయ రహదారి వద్ద మంగళవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. గాజువాక ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.....నగరంలోని మెరినో ఇండస్ట్రీ లిమిటెడ్ లో సేల్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న మైలపిల్లి మనోహర్ (24) గాజువాక లో నివాసం ఉంటున్నాడు. విధులలో భాగంగా గాజువాక నుంచి నగరానికి ఏపీ 40 ఎఫ్ 3596 నెం గల ద్విచక్ర వాహనం పై వెళ్లి అనంతరం గాజువాక వస్తుండగా మార్గమధ్య షీలానగర్ వద్ద వెనుకనుంచి లారీ ఢీకొనడంతో మనోహర్ తలకుతీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడె దుర్మరణంచెందాడు. స్థానికుల సమాచారం ప్రకారం సంఘటనస్థలానికి చేరుకున్న గాజువాకపోలీసులు మృతున్ని పోస్ట్మార్టంనిమిత్తం కెజిహెచ్ కు తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ ను, లారీ ని అదుపులోకి తీసుకున్నామని, కేసునమోదు చేసిదర్యాప్తు చేపట్టినట్లు గాజువాకసీఐ కోటేశ్వరరావు తెలిపారు. కాగా మృతుడికి వివాహం అయ్యిందని స్వగృహం రాంబిల్లి ప్రాంతం అని పోలీసులు తెలిపారు.

## పద్మనాభం కె.జి.బి.వి.పాఠశాలను సందర్శించిన ఎపిసి చంద్రశేఖర్, సిఎంఒ దేముడుబాబు.



పద్మనాభం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

పద్మనాభం కె.జి.బి.వి.పాఠశాలను మంగళవారం ఎపిసి.జె.చంద్రశేఖర్, సిఎంఒ.దేముడుబాబు సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలో ఉన్న ప్రయోగశాల,నూతనంగా నిర్మితమవుతున్న కంప్యూటర్ గదిని వసతి గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పది,ఇంటర్ విద్యార్థులతో పరీక్షల గురించి చర్చించారు. అనంతరం విద్యార్థినులతో భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ, పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ సీఎం రమేష్ జన్మదిన వేడుకలు

అనకాపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



అనకాపల్లి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు, రైల్వే బోర్డు స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ జన్మదినం పురస్కరించుకుని మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయంలో అభిమానులు కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, మండల ఐటీడీపీ ఇన్చార్జ్ శరగడం యోగి నాగేశ్వరరావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఆడారి జనార్ధన్, బొడ్డేడ అప్పలనాయుడు, సూరిశెట్టి శివాజీ, పొలమరశెట్టి మురళి, కాండ్రేగుల నాగేంద్ర, మొల్లేటి నారాయణరావు, మొల్లేటి ఆనంద్, మొల్లేటి గణేష్, పెతకం శెట్టి రాజు, గోసాల గోవింద్, పోలమర శెట్టి నాగు, పల్లె నర్సింగరావు, కొయ్య శేషు, ప్రభ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో ఎంపీ సీఎం రమేష్ జన్మదిన వేడుకలు

నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త



అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ జన్మదిన వేడుకలను నక్కపల్లిలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పోల్నాటి నానాజీ కేక్ కట్ చేసి సీఎం రమేష్ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోసూరు శ్రీనివాసరావు, కొలనాటి అప్పారావు, నున్న నూకేష్, నాగన్న బోయిన సూరిబాబు, ఎర్రంశెట్టి సత్యనారాయణ, వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ప్రత్యేక ఆధార్ సెంటర్ పరిశీలన.!

నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త



ప్రత్యేక ఆధార్ క్యాంపులో భాగంగా మండలంలోని రాజయ్యపేట సచివాలయం వద్ద జీరో నుంచి ఆరు సంవత్సరాల పిల్లల కోసం ఏర్పాటు చేసిన సెంటర్‌ను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మంగళవారం పరిశీలించారు. బుధవారం గ్రామంలో ఇంకా ఆధార్ లేని పిల్లలు పాఠశాల చదువుతున్న వారు ఎవరైనా ఉంటే ఆధార్ సెంటర్ వద్దకు వచ్చి తీసుకోవాలని తెలియజేశారు. పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

## ప్రాణం విలువైనది -భద్రతలు పాటిద్దాం: డీఎస్పీ శ్రీనివాస్..!





నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త

ప్రాణం చాలా విలువైనదని ఆ ప్రాణం దక్కించుకోవాలంటే ప్రతి ఒక్కరు భద్రతా ప్రమాణాలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతపై వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై నక్కపల్లి సర్కిల్ పరిధిలో సిఐ కె.కుమారస్వామి ఆధ్వర్యంలో మంగళవారం పెద్ద ఎత్తున నిర్వహించిన బైక్ ర్యాలీని డీఎస్పీ శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఎస్. రాయవరం మండలం అడ్డు రోడ్డు ఫైవ్ ఓవర్ వరకు చేరుకొని అక్కడి నుంచి మళ్లీ నక్కపల్లి మీదుగా వెదుళ్ళ పాలెం వరకు కొనసాగించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ నిర్లక్ష్య ధోరణితో భద్రత ప్రమాణాలు పాటించకుండా వ్యవహరించడం వలన చాలామంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది అయితే అంగవైకల్యంతో జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని రోడ్డు భద్రత ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తే అందరము సురక్షితంగా ఉంటామని సూచించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని అలా ధరించడమే కాకుండా వేగవంతమైన ప్రయాణాన్ని మానుకోవాలని అన్నారు. ఎక్కడికైనా సమయానికి చేరుకోవాలనుకుంటే ఆ సమయానికి ముందుగానే బయలుదేరితే ఆందోళన ఉండదు వేగవంతమైన ప్రయాణం ఉండదు సురక్షితంగా చేరుకుంటామని చెప్పారు. లారీ ,బస్సు, ఇతర వాహనాలు నడిపే వాళ్ళు జాతీయ రహదారిపై వేగంగా నడిపే పద్ధతి మానుకోవాలని ఏమాత్రం అలసట కలిగిన కొంతసేపు సేద తీర్చుకొని వాహనం నడిపితే మంచిదని అన్నారు. చిన్న పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వొద్దని ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. జాతీయ రహదారిపై ఆనుకుని ఉన్న గ్రామ ప్రజలు రహదారు దాటేటప్పుడు ఇరువైపులు వచ్చే వాహనాలు గమనించి దాటాలని కోరారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని అన్నారు. ఈ ర్యాలీలో ఎస్సై సన్నీ బాబు, విభీషణరావు, మహిళా పోలీసులు సచివాలయ, సిబ్బంది, కూటమి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్,కురందాసు నూకరాజు, అప్పలరాజు, దార్ల కృష్ణ, ఎలమంచిలి బుజ్జి, వెలగా శ్రీనివాసరావు, సుధాకర్, పాము గణేశ్వరరావు, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, కొప్పిశెట్టి వీరబాబు, నడిగట్ల వెంకటరమణ, ఏఎస్ఐలు సత్యనారాయణ, హెచ్సీలు వెంకట్రావు, కిషోర్ ,రమేష్, బంగారి పలువురు కానిస్టేబుళ్లు, హోంగార్డులు పాల్గొన్నారు.

## గ్రామకంఠం భూమి ఆక్రమణ తొలగించి దళితులకు ఇల్లు పట్టాలి ఇవ్వాలి

మాకవరపాలెం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



గ్రామ కంఠం భూమిలో ఆక్రమణలు తొలగించి దళితులకు ఇల్లు పట్టాలు ఇవ్వాలని తహసీల్దారుకు దళితులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని భీమభోజనపాలెం గ్రామానికి చెందిన కొంతమంది దళితులు తాసిల్దార్ నూకారపు రామారావుకు వినతిపత్రం అందజేశారు. బీమబోయినపాలెంలో సర్వే నెంబరు 88 గ్రామ కంఠం భూములో భీమబోయినపాలెం గ్రామానికి చెందిన సూరెడ్డి చిన్నయ్యనాయుడు ఆక్రమించుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో ఇదే భూమిలో ఎస్సీ కాలనీ ఉండేదని, ఇప్పటికీ చాలామంది ఇళ్ల స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. గ్రామ కంఠం భూమిని ఆక్రమించి, అక్రమ కట్టడం నిర్మిస్తున్న చిన్నయ్యనాయుడుపై చర్యలు తీసుకొని, ఆ స్థలాన్ని దళితులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని తాసిల్దారును కోరారు. గ్రామకంఠం భూమి పై విచారణ చేపట్టి చర్యలు చేపట్టనున్నట్లు తాసిల్దార్ రామారావు తెలిపారు.

## అభివృద్ధి పనులకు సహకారం..



అగనంపూడి ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

గ్రేటర్ విశాఖ 85 వార్డు గొన్నవానిపాలెంలో రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు కావాలంటూ స్థానిక సమస్య లపై ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు వినతి పత్రం ఇచ్చిన వెంటనే స్పందించి అధికారులను పంపించి అభివృద్ధి పనులపై పర్యవేక్షించినందుకు పెందుర్తి జనసేన నాయకు రాలు గొన్నరమాదేవి పంచకర్లకు, స్థానిక కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మీ ప్రసాద్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు. సోమవారం 85 వార్డు వర్క్ ఇన్స్పెక్టర్ పెంటారావు తో కలిసి గొన్నవానిపాలెంలో ఎక్కడెక్కడ రోడ్లు వేయవలసిన అవసరం ఉంది అదేవిధంగా డ్రైనేజీల అవసరం ఉంది ఆమె పర్యవేక్షించారు. అతి త్వరలోనే ఈ రోడ్లు, డ్రైనేజీల పనులు పూర్తవుతాయని అని తెలిపారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామంలోని సమస్యలు త్వరితగతి నా పరి ష్కారం అవుతున్నాయని అని అన్నారు. ఇల్లపు శ్రీను, సేనాపతి రమణ, సాయి, రేవతి, రాము, కరణం రాజు, పల్లె రమణమ్మ, గొన్న బొరయ్య నాయుడు, గొన్న గణేష్, కిరణ్ పాల్గొన్నారు.

## జ్ఞాన జ్యోతి శిక్షణ ప్రారంభం.!

నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త



జ్ఞాన జ్యోతి కార్యక్రమంలో భాగంగా శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నక్కపల్లి బాలుర హైస్కూల్లో ప్రారంభించారు ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా 72 మంది అంగన్వాడి టీచర్ల ఈ శిక్షణకు హాజరయ్యారు మూడు రోజులు జరిగే ఈ కార్యక్రమంలో బోధనలో మెలకువలు పిల్లల ఆలోచన విధానము వారికి పునాది స్థాయిలో గణితము అక్షరాస్యత ఏ విధంగా పెంపొందింపచేయాలనేది తెలియజేశారు. డిఆర్పిలుగా ప్రసాదు గణేశులు వ్యవహరించారు. ఎంఈఓ ఎన్.నరేష్, సూపర్వైజర్లు లలిత, సత్యవతి, అంగన్వాడి టీచర్ల దుర్గారాణి తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో ప్రారంభమైన జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం



చోడవరం,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

చోడవరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారం భించారు. చోడవరం మండలంలో గల 76 మంది అంగన్వాడీ కార్య కర్తలకు ఆరురోజుల పాటు జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం నిర్వ హిస్తారు. ఈ కార్యక్రమాన్నీ మండల విద్యాశాఖాధికారులు తిరుపతి రావు, సింహాచలం, బాలికోన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు రామిరెడ్డి ప్రారంభించారు. మండల విద్యాశాఖాధికారులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ ఉపాధ్యాయులకు సాల్ట్(సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్) అనేది సమగ్ర శిక్ష స్టేట్ ఇంప్లిమెంటేషన్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రాధమిక, సెకండరీ విద్యలో పునాది అభ్యసనం నాణ్యతను మెరుగుపరచడం పై దృష్టి సారించడం జరుగు తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రధమ్ పాత్ర గురించి వివరించారు. బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఆరు రోజుల శిక్షణలో జరిగే విషయాలపై అవగాహన కల్పించటం, దాని అవసరం గురించి వివరణ 120 రోజుల సర్టిఫికేట్ కోర్సు గురించి వివరించారు. సి.డి.పి.వోలు అనిత, శ్రీదేవి మాట్లాడుతూ పిల్లలను పాఠశాలకు వెళ్ళడానికి సిద్ధం చేయడం ద్వారా పునాది అభ్యసనా నాణ్యతను బలోపేతం చేయడం,దానిని కొనసాగించడం ,బోధనా నైపుణ్యాలను పెంపొందిం చుకోవడానికి ఈ శిక్షణా కార్యక్రమం సరైన వేదిక అని తెలిపారు.ఈ కార్యక్రమంనకు రీసోర్స్ పర్సన్‌లుగా అనిత,శ్రీదేవి, యన్.గణేష్,ఎ.రవి కుమార్, బి.సురేష్ వ్యవహరిస్తున్నారు. మండల విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో అవయవ దాన అవగాహన సదస్సు

చోడవరం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం అవయవ దానంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రపంచంలోనే కాకుండా దేశంలో ఎంతోమంది అవయవదాన లోటుతో ప్రాణాలు కోల్పోతున్నారని, మన అవయవం మరొకరికి ఉపయోగ పడితే సంతోషాన్ని పొందాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సావిత్రిబాయి పూలే సంస్థ ప్రతినిధి బాలు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి వ్యక్తి అవయవ దానం ఇంకొకరికి ప్రాణదానం “నినాదంతో ముందుకేగాలని కోరారు. కన్య కుమారి మాట్లాడుతూ నేను నా కుటుంబంలో కిడ్నీ దానం చేయుటకు అనేకమంది వ్యతిరేకించిన నేను ధైర్యంతో ముందుకు వచ్చానని,ప్రతి విద్యార్థి ఖలేజ్, కాన్ఫిడెన్స్, కాన్సిస్టన్స్ పెంపొందించుకోవాలని తెలిపారు. సవరం టైపింగ్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ బాబ్జి దంపతులు,డాక్టర్ మల్లిబాబు, జి.వెంకటేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ రత్న భారతి, డి.మాల్యాద్రి, బి.పిచ్చమ్మ, వి.అప్పలనాయుడు. పాల్గొన్నారు.

## నక్కపల్లిలో ఆధార్ సెంటర్ పున: ప్రారంభించాలి: వీసం వినతి

నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త

నక్కపల్లి మండల కేంద్రంలోని ప్రజలు అవసరాలను గుర్తించి తక్షణమే ఆధార్ సెంటర్‌ను పునః ప్రారంభిం చాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ ఎండిఓ దెందుకూరు సీతారామరాజును కలసి విన్నవిం చుకున్నారు. మంగళవారం ఆయన కలిసిన సందర్భంలో నక్కపల్లిలో పంచాయతీ కార్యాలయాన్ని ఆనుకొని 14 సంవత్సరాలుగా నడిపిన నక్కపల్లి మీ–సేవ ద్వారా పంచాయతీ కార్యాలయంలో నడిపిన ఆధార్ కేంద్రం మండ లంలో చుట్టుపక్కల ప్రజలకు ఎంతో ఉపయోగపడిందని అటువంటి సెంటర్ మూతపడిన తర్వాత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు పిల్లలకి పెద్దలకి మార్పు అయినా నూతనంగా ఆధార్ చేయించుకోవాలన్న ఈ సెంటర్ లేకపోవడం వలన అటు ఎస్. రాయవరం పది కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందని దీనివల్ల ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిపే ఈ ఆధార్ సెంటర్ పూర్తిగా మూతపడటం వలనే ఈ ఇబ్బందులు ఎదురయ్యాయని దీని పట్ల ఆలోచించాలని రామకృష్ణ ఎండిఓ ని కోరారు. ఇదే కాకుండా ఎస్.రాయవరం మండలం తో పాటు ఇది ఎలమంచిలి అటు కాకినాడ జిల్లా తుని ప్రాంతానికి కూడా ఒక్కోసారి ఆధార్ కోసం చంటి పిల్లలను పట్టుకొని పరుగులెడుతున్నారని ఎండిఓ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఏదైతే నక్కపల్లి మీ–సేవ ద్వారా సచివాలయంలో నడపబడిన ఆధార్ సెంటర్ తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. దీనిపై కొద్ది రోజుల్లో జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్తామని రామకృష్ణ చెప్పారు.

## షిరిడీ సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు



అనకాపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ జన్మదినం పురస్కరించుకుని స్థానిక వేల్పుల వీధి షిరిడీ సాయి ఆలయం లో మంగళవారం పట్టణ టీడీపీ అధ్యక్షులు కేకేవీఏ నారా యణరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 108 కొబ్బరి కాయలతో అభిషేకాలు చేసారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ షిరిడీ సాయి కరుణా కటాక్షాలు సీఎం రమేష్‌పై ఉండాలని పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గం కన్వీనర్ బి. నాగేశ్వర రావు, ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త మళ్ల భాస్కరరావు టీడీపీ, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రఖండ కమిటీ సమావేశం

నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలోని రేబాక గూడుపమ్మతల్లి సన్నిధి వద్ద మంగళవారం విశ్వహిందూ పరిషత్ పాయకరావుపేట ప్రఖండ కమిటీ సమావేశం జరిగింది. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు బొంకు మల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వీహెచ్‌పీ జిల్లా మాజీ అధ్యక్షుడు గొట్టుముక్కల శ్రీహరి రాజు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భవిష్యత్లో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు, మండల గ్రామ స్థాయి కమిటీల ఏర్పాటు గురించి చర్చించారు. సమావేశంలో వీహెచ్ పీ ప్రతినిధులు రామాల శివ నాగేశ్వరరావు, కట్టా వీరబాబు, ప్రవళిక, కృష్ణ కుమారి, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంట వివరాలను ఈ-పంట “యాప్”లో నమోదు చెయ్యాలి

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

కె.కోటపాడు, ఫిబ్రవరి18, ప్రభాతవార్త

రైతుల పంట వివరాలను ఈ–పంట “యాప్”లో నమోదు చెయ్యాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను అదేశించారు. మంగళవారం సాయంత్రం కె. కోటపాడు మండలం మేడిచర్ల గ్రామంలో పలు ఉద్యానవన పంటలను ఆమె పరిశీలించారు. ఈ–పంట పరిశీలనలో భాగంగా మొబైల్స్ వెలుతురులో ఇదే గ్రామానికి చెందిన రైతు రొంగలి దేముడుకు చెందిన మినుము పంటను పరిశీలించారు. పంట నమోదు వివరాలను ఈ–పంట “యాప్” లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.మోహన్ రావు కలెక్టర్ కు వివరించారు. పంటను–భూమిని చెక్ చేసే నిమిత్తం రైతు దేముడుతో కలెక్టర్ ఫోటో తీసుకొని అప్ లోడ్ చేశారు. వివరాలు సరిపోవడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆ పరిసర భూముల్లో సాగులోఉన్న పిల్లిపెసర, జనుము పంటలను గురించి డి.ఎ.ఒ.మోహన్ రావు కలెక్టర్ కు వివరించారు. పెట్టుబడి, దిగుబడి, రైతులకు ఇచ్చే రాయితీ తదితర వివరాలను కలెక్టర్ అడుగగా జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు. రైతులతో పంటల గురించి ఆమె మాట్లాడారు. వ్యవసాయ అధికారులు పనితీరుపై కలెక్టర్ విజయకృష్ణన్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీఓ సాంబశివరావు, మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్, ఏఈఓ లైలాదేవి, వి.ఎ.ఎ.హరీష్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆర్జేడీ సుడిగాలి పర్యటన

అనకాపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



మహిళా శిశు సంక్షేమ శాఖ ఆర్జేడీ చిన్మయి దేవి మంగళవారం సుడిగాలి పర్యటన జరిపారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారిత జిల్లా అధికారిణి కార్యాలయాన్ని, అనంతరం అనకాపల్లి పట్టణంలో ఎన్టీఆర్ ఆసుపత్రి సమీపంలో ఉన్న సఖి వన్ స్టాప్ సెంటర్, జిల్లా బాలల సంరక్షణ కేంద్రాన్ని, శిశు గృహంను ఆమె సందర్శించారు. ఆమె రికార్డులు, మౌలిక వసతులను పరిశీలించి తగు సూచనలు జారీ చేసారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని ఈ కార్యాలయముల పనితీరును ప్రత్యేకంగా పరిశీలిస్తున్నట్లు ఆమె చెప్పారు. నూతనముగా ఏర్పాటు అయిన వన్ స్టాప్ సెంటర్, డిసిపియు, శిశు గృహల పనితీరుపై ఆమె హర్షం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి కే.అనంతలక్ష్మీ, డిసిపిఓ ఏమ్ రమేష్ “సఖి వన్ స్టాప్ సెంటర్” అడ్మినిస్ట్రేటర్ ఎంవీ మంజులవాణి, నోడల్ ఆఫీసర్ ఎల్ సుజాత, ఏసిడిపిఓ శశికళ సీనియర్ అసస్టెంట్ మోహినుద్దీన్, లైజనింగ్ అధికారిణి జయలక్ష్మి, సకఖి ఒన్ స్టాప్ సెంటర్ సిబ్బంది ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ క్షయ నివారణపై అవగాహన సదస్సు



అనకాపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

జాతీయ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ గవరపాలెం ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. జాతీయ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం కార్యక్రమంలో భాగంగా హెడ్ మాస్టర్ సూర్య నారాయణ, డా.ఎం.ఎస్.వి.కే బాలాజీ ఆదేశాలతో డి.పి.సి అయ్యప్ప ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డి పి సి అయ్యప్ప మాట్లాడుతూ క్షయ వ్యాధి మైక్రో బ్యాక్టీరియా ట్యూబర్ కల్సేస్ అనే బ్యాక్టీరియా ద్వారా వ్యాప్తి చెందుతుందని తెలియచేశారు. రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం పూట జ్వరం, బరువు తగ్గిపోవటం, ఆకలి మందగించటం తదితర లక్షణాలు వున్న వెంటనే దగ్గరలో వున్న పీ.హెచ్‌సి, యుపిహెచ్ సి,సిహెచ్‌సిలలో గళ్ళ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి, డిపి ఏస్ రామకృష్ణ, ఎస్పీ ఏస్ పెంటయ్య, పిపిఎం ఏళ్లాజీ, ఏస్టి ఎల్ ఏస్ పద్మజ, టీబీహెచ్ వి.లక్ష్మి ఆశ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆసుపత్రి డి-అడిక్షన్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ



అనకాపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలోని డి–అడిక్షన్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మంగళవారం రాత్రి అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య పరిస్థితి, చికిత్సా విధానాల గురించి ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ కృష్ణ చైతన్యను అడిగారు. డి–అడిక్షన్ సెంటర్‌లో అందిస్తున్న వైద్యం, సేవల గురించి తెలుసుకున్నారు. రోగులకు మరింత మెరుగైన చికిత్స అందించాల్సిందిగా డాక్టర్ కృష్ణ చైతన్యకి సూచించారు. అలాగే స్వయంగా రోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక చికిత్స పొందే బాధితుల గదిని తనిఖీ చేశారు. ట్రైనీ డీఎస్పీ ఎం.వి.కృష్ణ చైతన్య, అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ, అనకాపల్లి టౌన్ ఎస్ఐ ఈశ్వరరావు పాల్గొన్నారు.

## చలో తుని కార్యక్రమానికి నక్కపల్లి వైసీపీ నాయకులు



నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త

కాకినాడ జిల్లా తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నికలకు సంబంధించి మంగళవారం మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఇచ్చిన పిలుపుమేరకు జరిగే చలో తుని కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం నుంచి రాష్ట్ర వైకాపా నాయకులు మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ పలువురు వైకాపా కార్యకర్తలతో హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఇది చాలా దారుణమని అన్నారు.

రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖ జిల్లా గాజువాక స్టాఫ్ రిపోర్టర్, పెదగంట్యాడ, అక్కిరెడ్డిపాలెం, స్టీల్‌ప్లాంట్, అగనంపూడి, లంకెలపాలెం విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 20-02-2025 గురువారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

‘వార్త’ కార్యాలయము

జీవీఎంసీ ఎలిమెంటరీ స్కూలు ఎదురుగా, దుర్గా గణపతి గుడి వెనుక రోడ్డు, సీతమ్మపేట విశాఖపట్నం, ఫోన్ నెం. 98483 06312

## సాధువులకు రగ్గులు పంపిణీ



పాడేరు,ఫిబ్రవరి18,ప్రభాతవార్త

వాసవీ క్లబ్ ఇంటర్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనాధ (శ్రీను వివాహ శుభాకాంక్షలు సందర్భంగా పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారిని శ్రీనాధ (శ్రీను, శిరీష దంపతులు దర్శించుకోగా ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ వారి పేరిట ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సాధువులకు రగ్గులను శ్రీను దంపతులు ఉచితంగా పంపిణీ చేశారు.

## ప్రశాంతంగా ఎంఎల్‌సి ఎన్నికలు నిర్వహించండి : డిఆర్ఓ.కె.పద్మలత

పాడేరు,ఫిబ్రవరి18,ప్రభాతవార్త



ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని డి.ఆర్.ఓ. కె.పద్మలత పేర్కొన్నారు. ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పని చేయాలని చెప్పారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎం. ఎల్.సి. ఎన్నికలపై పి. ఒలకు, ఎపి ఒలకు పోలింగ్ నిర్వహణపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలను పక్కాగా అమలు చేయాలని చెప్పారు. పారదర్శకంగా పోలింగ్ నిర్వహించాలని చెప్పారు. బ్యాలెట్ బాక్సులు నిర్వహణ, సీలు వేయడం, బాలెట్ పత్రాలు వినియోగంపై అవగాహన కల్పించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి సేకరించిన పోలింగ్ సామగ్రి సక్రమంగా ఉన్నవి లేనిది ముందుగానే సరిచూసుకోవాలని చెప్పారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన సమయానికి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిసి లోకేష్, మాస్టర్ ట్రైనర్ చెల్లయ్య, సూపరిండెంట్ సి.హెచ్. తిరుమల రావు, పిఒలు, ఎపిఒలు పాల్గొన్నారు.

## మాస్టర్ శిక్షకుల ఆధ్వర్యంలో పాడేరులో జీవామృతాల తయారీ

పాడేరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు డివిజన్ మాస్టర్ శిక్షకులు జగదంబ ఆధ్వర్యంలో పాడేరు ఓం శాంతి వద్ద 200 లీటర్ల జీవామృతం, 100 కేజీల ఘన జీవామృతం తయారీ చేయించటం జరిగిందని ఎంటి జగదంబ స్థానిక విలేకర్లకు మంగళవారం ప్రకటనలో వెల్లడించారు. ఇటీవల కాలంలో పంటలకు రసాయన ఎరువుల వాడకం వలన పోషక లోపంతో నాణ్యత లేని దిగుబడి కారణం చేత ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న కారణంగా కొరకు సహజ ఎరువులను తయారీ చేయటం జరిగిందన్నారు. దీని వలన రసాయన ఎరువులు వాడకుండా తక్కువ ఖర్చుతో అధిక పోషకాలను పొందవచ్చునని రైతులకు ఆమె అవగాహన కల్పించినట్లు ప్రకటనలో తెలిపారు. అలాగే ఈ ఎరువులు రైతులకు నిత్యం ఎన్పిఎం షాపులో అందుబాటులో ఉంటాయని దీన్ని రైతులందరూ వినియోగించుకోవాలని ఆమె సూచించారు. మాస్టర్ శిక్షకులు జగదాంబ, అరివైనస్ ఎస్ టీంతో పాటు పలువురు ప్రకృతి వ్యవసాయ రైతులు హాజరయ్యారు.

## కామన్ పీజీ సెట్‌ను రద్దు చేయాలి : ఐటిడిఎ వద్ద ఏఐఎస్ఎఫ్ ధర్నా

పాడేరు,ఫిబ్రవరి18, ప్రభాతవార్త



కామన్ పిజి సెట్ ఆలోచన విరమించుకోవాలని, పిజి సెట్ రద్దు చేయాలని, ఏ యూనివర్సిటీకి వారు ఆ యూనివర్సిటీలో ప్రవేశపరీక్షలు పెట్టి విద్యార్థులు బాగా చదువుకునేలా చొరవ తీసుకోవాలని, ప్రయివేట్ యూనివర్సిటీల కొమ్ముకాస్తూ విద్యార్థుల జీవితాన్ని నాశనం చేయకూడదని మంగళవారం స్థానిక ఐటిడిఏ గేటు వద్ద ధర్నానిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్, ఇంచార్జ్ పిఒ అభిషేక్ గౌడ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కె. రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు పీజీ సెట్‌ల నిర్వహణ గురించి ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడం విద్యార్థుల్ని మోసం చేయడమే అని అన్నారు. 2021 సంవత్సరం ముందు పీజీ సెట్ ల నిర్వహణ ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ పీజీ ప్రవేశాలు నిర్వహించే వారని 2021 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా కామన్ పీజీ ప్రవేశాలను ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో నిర్వహించడం ప్రారంభించారన్నారు. ఇలా ఉమ్మడి పీజీ ప్రవేశాలు నిర్వహించడం వలన 2021 నుండి 2024 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని విశ్వ విద్యాలయాల్లో 30% నుండి 40% అడ్మిషన్స్ లేక యూనివర్సిటీలన్నీ విద్యార్థుల లేక ఖాళీ ప్రదేశాలుగా మారుతున్నాయని అన్నారు. 2024 ఎన్నికల హామీలలో భాగంగా నారా లోకేష్, ఉమ్మడి పీజీ అడ్మిషన్లు రద్దుచేసి ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ ప్రవేశాలు పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఇటీవల ఉన్నత విద్యామండలి విడుదల చేసిన వివిధ కోర్సులకు సంబంధించిన ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ లో పీజీ సెట్ పాత పద్ధతిలో ఉమ్మడిగానే ఉండని ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ పీజీ సెట్ నిర్వహించుకోవడానికి అవకాశం లేదన్నారు. గత ప్రభుత్వ విధానాల్ని ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తూ ఉన్నత విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ కూడిన నూతన జాతీయ విద్యా విధానాన్ని కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే విశ్వవిద్యాలయాల్లో ఉమ్మడి పీజీ ప్రవేశం నిర్వహించడం ద్వారా 50% శాతం పైగా డిపార్ట్మెంట్లలో అడ్మిషన్స్ లేక ఉన్న సందర్భంలో మళ్ళీ కామన్ పీజీ ప్రవేశం నిర్వహించడం అనేది యూనివర్సిటీలను పూర్తి స్థాయిలో ప్రైవేట్ పరం చేసే దిశగా అడుగులు వేస్తున్నాయని తెలిపారు. ఇప్పటికైనా విశ్వ విద్యాలయాల స్వయం ప్రతిపత్తి కాపాడే విధంగా ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ ప్రవేశాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకొని కామన్ పీజీ సెట్ ను రద్దు చేయాలని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి.కృష్ణ, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ఎస్ జగదీశ్, అజిత్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బూసుగూడెం ఆశ్రమ పాఠశాలను సందర్శించిన కలెక్టర్

రంపచోడవరం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



ఏజెన్సీలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు విద్యతోపాటు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి రంపచోడవరం మండలం బూసుగూడెం గ్రామంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ వారితో పాటు రంపచోడవరం ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్ప శ్రీ ఆకస్మికంగా పర్యటించి పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు ప్రతిరోజు మెనూ అమలు చేయు చున్నది లేనిది అదేవిధంగా విద్యార్థులకు ఏవి ఆహారం పెట్టుచున్నది విద్యార్థులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు విద్యతోపాటు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని గిరిజన ఆశ్రమ పాఠ శాలలు ఎన్ని ఉన్నవి అదేవిధంగా ఎంతమంది విద్యార్థులు ఉన్నది ఆయన ఆరా తీశారు. ఆశ్రమ పాఠ శాలలో చదువుచున్న విద్యార్థులకు రక్తహీనత లేకుండా మంచి ఆహారం అందజేయాలని అదేవిధంగా సికిల్ సెల్ ఎనీమియా బాధితులు ఎంతమంది ఉన్నది అదేవిధంగా రక్తహీనత లేకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు విద్యార్థులకు చేయించి ఏ స్టేజ్ లో ఉన్నది తెలుసుకుంటుండు ప్రతి ఆశ్రమ పాఠశాలలో రిజిస్టర్లు మెయింటెన్ చేయాలని ఆయన అన్నారు. ప్రతినెల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిం చుచున్నది లేనిది ఆయన ఆరా తీశారు. ప్రతి విద్యార్థి భోజనానికి ముందు ప్లేట్లు, చేతులు సబ్బుతో శుభ్రం చేసుకున్న తర్వాత భోజనం చేయాలని విద్యార్థులకు ఆయన తెలిపారు. ఆశ్రమ పాఠశాలలోని పరిసరాల పరిశుభ్రత ఎప్పటికప్పుడు నిర్వహించాలని ఆయన అన్నారు. విద్యార్థులకు సంబంధించిన కూరగాయాలు, నిత్యవసర సరుకులు వెండర్లు ఏ విధంగా సరఫరా చేయుచున్నది ఆయన ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ వారి వెంట గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎ.విజయశాంతి, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, తాసిల్దార్ పి .రామకృష్ణ, ఎంపీడీవో ఎస్. శ్రీనివాసరావు దొర, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావు,సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారిని రామ తులసి. మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చైతన్య, ప్రధానోపాధ్యాయులు రామారావు, రంపచోడవరం సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ వర్కర్లకు జ్ఞాన జ్యోతి శిక్షణ




రంపచోడవరం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

అంగన్వాడీ వర్కర్లకు ఆరు రోజులు పాటు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం మంగళవారం మారేడుమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మూడు సంవత్సరాల నుండి 8 సంవత్సరాల మధ్య వయసుగల బాలబాలికలుకు సమగ్ర అభ్యసన వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన శిక్షణ ఇస్తారు. ఆంధ్రప్రదేశ్ సాల్ట్ ప్రోగ్రాంలో భాగంగా సమగ్ర శిక్ష, శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వి.ముత్యాలరావు మారేడుమిల్లి మండలం విద్యాశాఖ అధికారి-2, ఎస్ ప్రసన్న విశ్వనాథ్ సిడిపిఓ, డి.ఆర్.పి.లు ఎం.జగజీవన్, ఎస్ దేవ ప్రకాష్, కె. జగదీశ్వర్ రెడ్డి, సత్యనారాయణ అమ్మ, పి.చిన్నసీత. కే.రవళి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర అభ్యాసన పరివర్తన శిక్షణ కార్యక్రమం

హుకుంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



ఈనెల 18 నుండి 25 వరకు నిర్వహిస్తున్న (ఎస్ఎ-ఎల్‌టి) సహాయకరమైన ఆంధ్ర అభ్యాసన పరివర్తన శిక్షణ కార్యక్రమం అంగన్వాడి కేంద్రాలలో విద్యను అభ్యసిస్తున్న పిల్లలకు ఎంత గానో ఉపయోగపడు తుందని జిల్లా సర్వ శిక్ష అభియాన్ పర్యవేక్షణ అధికారి కె.భాస్కరరావు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల హైస్కూల్‌లో అంగన్ వాడి వర్కర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు మరియు ప్రాథమిక పాఠశాలలకు అనుసంధానం చేస్తూ పిల్లలకు పౌష్టికాహారమే కాకుండా విద్యాభివృద్ధి కృషిచేయాలని కృత నిశ్చయంతో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ కార్యక్రమం ద్వారా పిల్లలలో శారీరక అభివృద్ధి, మానసిక అభివృద్ధి, భాషాభివృద్ధి, సామాజిక అభివృద్ధి, సాంస్కృతిక అభివృద్ధి, పెంపొందించడం కోసం ఈ కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు అంగన్వాడి వర్కర్లు కు నైపుణ్యాభివృద్ధి మెరుగుపరచు కోవడం కోసం ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. పిల్లల ఆలోచన పరంగా మంచి సంభాషణ చాతుర్యం పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు ఈశ్వరరావు చెల్లయ్య, సిడిపి ఓ.బాలచంద్రామణి దేవి, అంగన్వాడి సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌కి పోలవరం సమస్యలు వివరిస్తున్న జనసేనపార్టీ అధ్యక్షులు చారపు వెంకట్రాయుడు

దేవీపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



పోలవరం నిర్వాసిత ముంపు గ్రామాల సమస్యల దృష్ట్యా కొండమొదలు పునరావాస కాలనీ లను సందర్శించిన కలెక్టర్ దినేష్ కుమార్‌తో జనసేన మండల అధ్యక్షుడు చారపు వెంకట రాయుడు పునరావాస సమస్యలను వివరించారు. సోషియో ఎకనామిక్ సర్వేలో ఉన్న ఆధారాల ప్రకారంగా ప్రతి నిర్వాహితుడుకి న్యాయం చెయ్యాలని, భూమికి భూమి కేటాయింపుల్లో పనికిరాని పొలాలలో అప్పటి రెవిన్యూ అధికారులు కొనుగోలు చేసి వాటిని నిర్వాసితులకు ముట్టజెప్పారని తెలియ జేసారు.పరిహారం విషయంలో తప్పుడు సర్వేలు చేసి నిర్వాసితులకు నట్టేట ముంచారని అన్నారు. పూర్తి అవగాహన లేని డిప్యూటీ తహసీల్దార్‌లను నియమిం చారని వాళ్ళు అప్పుడు సర్వేలో ఏవైతే పొందు పరిచారో వాటినే ప్రధాన ఆధారంగా తీసుకుని నష్ట పరిహారం అందజేసారని, ఈ సర్వే వలన చాలా మంది నిర్వాసితులు అన్యాయమయ్యారని రాయుడు అన్నారు. కొండమొదలు పునరావాస కాలనీలో నిర్మాణం చాలా అధ్వానంగా నిర్మించారని, స్లాబ్‌లు వర్షా కాలంలో లీకేసిలు అవుతున్నాయని, భూమిని చదును చేసి ఎత్తుగా చేసిన తర్వాతే ఇంటి నిర్మాణం చేపట్టాలని,గుత్తేదారు ఆవిధంగా చేయకుండా నిర్మించారని రాయుడు కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. నిర్మించిన బాత్రూంల నుండి వ్యర్థం బయటకు వస్తుందని నిర్వాసితులు తెలియజేసారు. పునరావాస కాలనీలలో ఉన్న అన్ని సమస్యలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## భక్తులకు అన్న ప్రసాదం

పాడేరు,ఫిబ్రవరి18,ప్రభాతవార్త

పాడేరు శ్రీ మోదకొండమ్మ ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం మంగళ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు ఆద్వ ర్యంలో జరగగా అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.



## ‘హైవే’ కై అనధికార నిర్వాకం..?

### ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తరలింపు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

హైవే కై అనదికారికంగా ఎటువంటి అనుమతులు లేకుండా పోడు భూములు నుండి మట్టి తరలింపు పై అటవీ శాఖ అధికారులు రెండు లారీలు, ఒక ప్రోక్లయిన్ త్రవ్వ కాలు జరిగే పోడు భూమి వద్ద పట్టుకొన్నారు. అటవీ సంరక్షణాధికారిణి ఉషారాణి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తెల్లకొండకు చెందిన పాంగి జాంబ్రి అనే గంగరాజుకు గత ప్రభుత్వంలో 2.250 ఎకరాల భూమికి పోడు హక్కు పత్రాలను ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం 516 ఈ జాతీయ రహదారి నిర్మాణ పనులకు ఈ కొండ పోడు పొలం నుండి ప్రోక్లయిన్ ద్వారా మట్టిని భారీ స్థాయి లారీల్లో లోడు చేసి తరలించడంతో అటవీ శాఖాధికారులకు ఈ సమాచారం చేరింది. సోమవారం సాయంత్రం అప్రాంతానికి సెక్షన్ ఆఫీసర్ రాము, బీట్ ఆఫీసర్ సూర్య ప్రసాద్ చేరుకోవడంతో వాహనాల తాళా లతో డ్రైవర్లు పరారయ్యారని అటవీ సంరక్షణాధికారిణి. ఉషారాణి తెలిపారు. రాత్రంతా బేస్ క్యాంపు సిబ్బంది వాహ నాలను కాపలా కాశారు. రాత్రి ఒక లారీని అటవీశాఖ కార్యాలయంకు తరలించామని ఆమె అన్నారు. సుమారు ఏడు సెంట్లు పోడు భూమిలో మట్టిని తరలించిన్నట్లు ప్రాథమికంగా గుర్తిం చామన్నారు. కొండ పోడు పట్టాభూమిలో ఫలసాయాన్ని అనుభవించడానికి మాత్రమే అని వెల్లడించారు. అటవీ చట్ట సెక్షన్ 20 ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఉన్నత స్థాయి అధికారులకు నివేదికను పంపు తున్నట్లు ఉషారాణి అన్నారు. మంగళవారం రాత్రి కూడా ఎనిమిది మంది బేస్ క్యాంపు సిబ్బంది వాహనాలను కాపలా కాశారు.

## జ్ఞాన జ్యోతిపై అంగన్వాడీలకు శిక్షణ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



అంగన్వాడీవర్కర్లకు జ్ఞాన జ్యోతిపై శిక్షణా కార్యక్రమం మంగళవారం రాజవొమ్మంగి గిరిజన ఆశ్రమోన్నత ప్రారంభమైంది. కె.ఆర్.పి.లు బి.మురళీకృష్ణ, పి.సరస్వతి, కె.సత్యనారాయణలు 0-6 సం. లోపు చిన్నారులు మానసిక ఎదుగుదల, అభివృద్ధి, పరిసరాలు సహకారం, ప్రీ స్కూల్‌కు వచ్చే విధంగా బోధన వంటి అంశాలపై వర్కర్లకు వివరించారు. ఐ.సి.డి.ఎస్ లక్ష్యంను కె.ఆర్పీలు అరుణలత, అమ్మాజీ, నాగజయలక్ష్మి, అమ్మిరాజు వివరించారు. యం.ఇ.ఓలు కె.వి.వి. సత్యనారాయణ దొర, టి.సూరయ్య రెడ్డి, సి.డి.పి. ఓ.దేవమణి, ప్రధానోపాధ్యాయులు దినకర్, సిఆర్పీ శ్రీనివాస్, కె.ఆర్పీలు బి.మురళీకృష్ణ, పి.సరస్వతి, పి.అరుణలత, ఎస్. అమ్మాజీ, ఎన్. నాగజయలక్ష్మి, బి.అమ్మిరాజు, 101 మంది అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు 120 రోజులు సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభం

పాడేరు,ఫిబ్రవరి18,ప్రభాతవార్త



అంగన్వాడీ కార్యకర్తలకు 120 రోజులు సర్టిఫికెట్ కోర్స్‌లో భాగంగా ఆరు రోజులు శిక్షణ తరగతులు మంగళవారం స్థానిక శ్రీకృష్ణాపురం ఆశ్రమ పాఠశాలలో ప్రారంభం అయ్యాయి.ఈ ప్రారంభ కార్యక్రమానికి ఐసిడిఎస్ పిడీ సూర్యలక్ష్మి, ఎంఈఓ-1 విశ్వప్రసాద్, సీడీపీఓ జాన్సీ రాణిలు ముఖ్య అతిధులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా పీ డీ సూర్యలక్ష్మి మాట్లాడుతూ పిల్లల సర్వతోముకాభివృద్ధి, విద్యారాంబదశ ఎంతో కీలకం అన్నారు. విద్యా సామర్ధ్యాలు మెరుగు పర్చే అంశాలు అంగన్వాడీ కార్యకర్తలు ఎప్పటికప్పుడు అవగాహన కలిగి ఉండాలన్నారు. పిల్లలు మెదడు అభివృద్ధి 85శాతం ఈ దశలోనే జరుగుతుందనీ పీడీ సూర్యాలక్ష్మి అన్నారు. ఎంఈఓ-1 విశ్వ ప్రసాద్.. .. ప్రాథమిక పాఠశాలలు బలోపేతం, అంగన్వాడీ స్థాయి నుంచే మొదలు కావాలన్నారు. అనంతరం అర్‌పిఎస్ శివప్రసాద్, ప్రసాద్, రామారావులు విద్యా బోధన మెలుకువలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గున్నారు.

## గిరిజన మహిళకు సహాయాన్ని అందించేందుకు ముందుకు వస్తున్న దాతలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



చికిలింత గ్రామానికి చెందిన జుర్రా అన్నవాహిక సమస్యతో బాధపడుతూ ఇంటి వద్ద ఉన్న వారిపరిస్థితి పై రాజవొమ్మంగి ప్రెస్ క్లబ్ తరుపున సహాయం చేసిన విషయం తెలిసిందే. మం గళవారం చికిలింత సర్పంచ్ కొండ్ల సూరిబాబు ఆధ్వరంలో సి.పై.యం నాయకులు పి,సత్యనారాయణ, పి.రాంబాబు, పి. పాపారావు రూ.5 వేలు నగదు సహాయాన్ని అందించారు. రాజ వొమ్మంగి గ్రామానికి చెందిన అర్మీ ఉద్యోగి కదుల్ల వీర వెంకట రామకృష్ణ రూ.2వేలు, వట్టిగడ్డ గ్రామా నికి చెందిన పల్లి శ్రీనివాస్‌లు కూడా ఆర్థిక సహాయాన్ని అందించారు.

## కస్తూరిబా పాఠశాలను సందర్శించిన అల్లూరి జిల్లా ఏపిసి

చింతూరు, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త



చింతూరు కస్తూరిబా బాలికల పాఠశాలను జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ స్వామి నాయుడు మంగళవారం సందర్శించారు. పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థినులకు భోజనం మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని విద్యార్థినులకు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఉదయం అల్పాహారం సమయంలో విద్యార్థినులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. పెరిగిన పేర్కాప్ట్ ప్రకారం మెనూ పెడుతున్నారా లేదా అంటూ ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి,ఇంటర్ విద్యార్థినులకు పరీక్షలపై అవగాహన కల్పించారు సరైన మెలుకువలు తెలిపారు.అలాగే పాల్ ల్యాబ్స్, అదనపు తరగతి గదులను గురుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బోధన, బోధనేతర సిబ్బందికి తగు సూచనలు చేశారు.

## మిలీషియా కమాండర్ లొంగుబాటు..

ఎటపాక, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



సిపిఐ మావోయిస్టు గొంపాడ్ ఆర్పీసీ మిలీషియా కమాండర్ మడకం రామ మంగళవారం ఎటపాక పోలీసు స్టేషన్‌లో రంపచోడవరం ఓఎస్డీ జగదీష్ ఆడహళ్లి ఎదుట లొంగిపోయాడు.పత్రికా సమావేశంలో ఓఎస్డీ వివరాలు వెల్లడించారు. మడకం రామ గొంపాడ్ గ్రామం, మైత పంచాయతీ, సుక్మా జిల్లా, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం.2014 సంవత్సరంలోనే 14 సంవత్సరాల వయస్సులో సిపిఎం కమాండర్ దీర్ఘో భీమా, మిలీషియా సభ్యుల ప్రేరణతో బాలల సంఘంలో జాయిన్ అయ్యాడు.2018లో సోలంపల్లి ఎల్.ఓ ఎస్ సభ్యుడిగా నియమింపబడ్డాడు.అసమయంలో బిజిఎల్ ఆయుధంతో పాటు 12 సెల్లులు కేటాయించారు. 2019 సంవత్సరం, 2021 సంవత్సరంలో బేజ్జి పోలీసు స్టేషన్ ఎదుట పోలీసుల హతమార్చలనే ఉద్దేశ్యంతో జరిపిన దాడిలో ఇద్దరు పోలీసులు మరణించారు.ఈ ఘటనలో పాల్గొన్నాడు. అదే సంవత్సరం ఎర్రబోరు అటవీ ప్రాంతంలో 7 లారీలను దగ్ధం చేసిన ఘటనలో ఇతను పాల్గొన్నాడు. 2023లో వేలిపోచ గ్రామ శివార్లలో రెండు టాటా మ్యాజిక్‌లు దగ్ధం చేసిన ఘటనలో, అదే సంవత్సరం పోలీసులును హతమార్చలనే ఉద్దేశ్యంతో మిలీషియాసభ్యులుతో ఐఈడిలు అమర్చిన ఘటనలో పాల్గొన్నాడు. 2024లో కుంట పోలీసు స్టేషన్ పరిధిలోఎన్నికల పోలింగ్ బూత్ మీద కాల్పులు జరిపిన ఘటనలో పాల్గొన్నారు. మావోయిస్టు సిద్దాంతాలుకు విసిగిపోయి మావోయిస్టులో ఆదరణ తగ్గి, మావోయిస్టు పార్టీ వీడి సాధారణ జీవితం గడపాలని నిర్ణయించుకున్నాడన్నారు. మావోయిస్టు పార్టీ వీడిన వారికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎటపాక సిఐ కన్నపరాజు, సీఆర్పీఎఫ్ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్డంగి ఉన్నత పాఠశాలను రాష్ట్ర రిసోర్స్ పర్సన్ తనిఖీ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



మంగళవారం జడ్డంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోషల్ ఆడిట్ రిసోర్స్ పర్సన్ సి. హెచ్. రాజు తనిఖీలను నిర్వహించారు. స్టాక్ రిజిస్టర్, చిక్కీలు, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. సమయపాలనను తెలుసుకొన్నారు. ఆర్వో ప్లాంట్ లేక త్రాగునీరు ఇబ్బందులు, తరగదుల్లో నాలుగు ప్యాన్లు, గోడలకు పెయింటింగ్ లేదని హెచ్.యం.రాజు, విద్యాకమిటీ చైర్మన్ అడపా మల్లేశ్వరరావు రిసోర్స్ పర్సన్ దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది. ఈకార్యక్రమంలో హెచ్.యం.రాజు, విద్యాకమిటీ చైర్మన్ అడపా మల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జీకేవీధిలో జ్ఞాన జ్యోతి శిక్షణా తరగతులు ప్రారంభం : ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీదేవి

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికల పాఠశాలలో సాల్ట్ శిక్షణా (జ్ఞాన జ్యోతి) తరగతులు ఐసిడిఎస్ సిడిపిఓ ఏ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. సుమారు 6 సెక్టర్లకు సంబంధించి అంగన్వాడీ కార్యకర్తలు, సహాయక సిబ్బంది సుమారు 66 మంది మొదటి రోజు నిర్వహించిన శిక్షణ కార్యక్ర మంలో పాల్గొన్నారు. విద్యార్థుల పరివర్తన శిక్షణకు 120 రోజుల మద్దతు ట్రైనింగ్ ఆరు రోజులపాటు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా చిన్నారుల ఎడ్యుకేషన్ యొక్క లక్షణాలు ఏ విధంగా అభివృద్ధి పెంపొందించాలి, ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలి వంటివి ఈ ట్రైనింగ్ లో వివరిస్తున్నట్లు తెలిపారు. ప్రీస్కూల్ విద్యను బలోపేతం చేయటం కొరకు ఈ శిక్షణా తరగతులు దోహదం చేస్తాయని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా ఆరు అభివృద్దులు పెంపొందించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయటం కొరకు, శారీరక అభివృద్ధి, మానసిక అభివృద్ధి, సాంఘిక ఉద్వేగ అభివృద్ధి, భాషాభివృద్ధి, సృజనాత్మకత అలవర్చుకోవటానికి ఈ తరగతులు ఎంతో దోహదపడతాయని సిడిపిఓ లక్ష్మీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు డి.వలసమ్మ, కె రామలక్ష్మి, డి కృష్ణకుమారి, మండల ఎడ్యుకేషన్ సిబ్బంది ఎస్.కుమార్, సత్తిబాబు, అంగన్వాడి కార్యకర్తలు సహాయక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు క్షయ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి..దారకొండ వైద్యాధికారి డీకే హిమబిందు

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



ప్రజలు క్షయ వ్యాధిపై అప్రమత్తంగా ఉం డాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కమ్మరితోట గ్రామాన్ని సందర్శిం చిన వైద్యాధికారి ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో గిరిజనులకు క్షయ వ్యాధిపై ఆరోగ్య తనిఖీలు నిర్వహిం చారు. వైద్యాధికారి మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు జ్వరం ఉంటే వ్యాధి లక్షణాలుగా గుర్తించి ఉమ్మి పరీక్ష చేయించుకోవాలన్నార. ఈ వ్యాధిని సకాలంలో గుర్తించడం వల్ల సులభంగా నయం చేసుకోవచ్చు అన్నారు. చిన్నారులను గర్భిణీ పరీక్షించిన వైద్యాధికారి గిరిజనులు వ్యాధి సోకిన వెంటనే ఆసుపత్రికి వచ్చి చికిత్స చేసుకోవాలని వ్యాధులపై నిర్లక్ష్యం చేయరాదని ఆమె సూచించారు. వాతావరణంలో కలిగిన మార్పు వల్ల జ్వరాలు దగ్గు జలుబు ఇతర వ్యాధులు కలిగే అవకాశం ఉందని ఆమె తెలిపారు. గర్భిణీలు ఆసుపత్రిలోనే ప్రసవం పొందాలని చిన్నారులకు పసరు మందులు పట్టరాదని ఆమె తెలిపారు. ఎమ్మెల్ హెచ్‌పి నాగమణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మావోయిస్టు బంద్‌తో.. వాహనాలు మళ్లింపు

ఎటపాక, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



మావోయిస్టుల బంద్ కారణంగా మండల పరిధి లోని నెల్లిపాక గ్రామ శివారు ప్రాంతం జాతీయ రహదారిపై చింతూరు ఛత్తీస్ ఘడ్ ఒరిస్సా వైపు వెళుతున్న వాహనాలను స్థానిక సిఐ కనప రాజు అధ్వర్యంలో వాహనాలు మళ్లించి వయా కూనవరం వైపు వాహనాలను మళ్లిస్తున్నారు.

## ఏకలవ్య పాఠశాలలో విచారణ చేపట్టిన అధికారులు

చింతపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

స్థానిక ఏకలవ్య ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు అమానుషంగా దాడి చేసిన ఘటనపై మంగళవారం అధికారులు విచారణ నిర్వహించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పాడేరు గురుకులం ఓఎస్‌ఓ పీఎస్ఎన్ మూర్తి, ఏటీడబ్ల్యూవో జయనాగలక్ష్మి మంగళవారం విచారణ చేపట్టారు. బాధిత విద్యార్థులు, విచారణ అధికారుల కథనం ప్రకారం ఈఎంఆర్ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న ఎనిమిదోవ తరగతి విద్యార్థి నులు(బాలికలు) కొంత మంది విద్యార్థులు (బాలూర)తమను హై. బాయ్ అంటూ టీజింగ్ చేస్తున్నారని పాఠశాలకు చెందిన గణితం ఉపాధ్యాయుడు యోగేశ్ కుమార్కి ఫిర్యాదు చేశారు. దీంతో ఈనెల 11వతేదీన గణితం ఉపాధ్యాయుడుతోపాటూ అకౌంటెంట్ ఎం. సూర్యకాంత్, సోషల్ ఉపాధ్యాయుడు అశుతోష్ కుమార్, మ్యూజిక్ టీచర్ ప్రభాత్ లు రాత్రి పది గంటలకు ఎనిమిదోవ తరగతి విద్యార్థులు కొర్ర ఆమోస్, జల్లి హర్షవర్ధన్, కోరాబు జ్ఞాన హర్ష, కొర్ర వంశీ, కొర్ర జేమ్స్, కొర్ర చాణిక్యలను ఓ గదిలోకి పిలిచి బాలికలను ఎందుకు టీజ్ చేస్తున్నారని మోకాళ్లు వేయించారు. సుమారు రెండు గంటలు పాటు ( రాత్రి 12గంటల వరకు) మోకాళ్లపై ఉంచి కదితే తమను విచక్షణ రహితంగా కొట్టారని బాధిత విద్యార్థులు తెలిపారు. ఈఘటన జరిగి వారం రోజులైనప్పటికీ ఉ పాధ్యాయులు ఏమి చేస్తారోనన్న భయంతో విద్యార్థులు ఎవరికి చెప్పలేదు. సోమవారం పాఠశాలకు వచ్చిన తల్లి దండ్రులకు విద్యార్థులు ఉపాధ్యాయులు కొట్టిన తీరును తెలియజేశారు. దీంతో తల్లిదండ్రులు పాడేరు టీడబ్ల్యూ డీడీకి ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఏటీడబ్ల్యూవో, గురుకులం ఓఎసీ విద్యార్థులు, ఉపాధ్యాయు లను వేర్వేరుగా విచారించారు. విచారణ నివేదికను ఐటీడీఏ పీవోకి అందజేస్తామని ఏటీడబ్ల్యూవో, తెలిపారు.



## సాలినపుట్టుగలో పశువులకు ఉచిత గర్భకోశవ్యాధి చికిత్స శిబిరం

కంచిలి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో సాలినపుట్టుగ గ్రామంలో మంగళవారం పశువులకు ఉచిత గర్భకోశవ్యాధి చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా పశుగణాభివృద్ధి సహాయ సంచాలకులు డాక్టర్ సీ.హెచ్.సత్యప్రకాష్ ఏడాదికో దూడ యొక్క ఆవశ్యకత వివరించారు. మరియు ఎస్ఎస్ఎస్ సెమెన్ వల్ల 98ప్ర% ఆడ దూడ పట్టుడం వల్ల పాడి రైతులకు లాభదాయకంగా ఉంటుందని మరియు గర్భకోశ వ్యాధులకు ఎప్పటికప్పుడు చికిత్సలు అందించడం వల్ల రైతు ఆర్థికంగా నష్టపోకుండా ఉంటారని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ కె.అప్పలస్వామి, సహాయ సంచాలకులు సోంపేట, డాక్టర్ జి.కిరణ్‌కుమార్, డాక్టర్ టి.శిరీష, సిబ్బంది రాజేష్, అశోక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో నీటి పారుదల ఛానెళ్ల పరిశీలన

కంచిలి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



సోంపేట మండలంలోని పైడిగాం ప్రాజెక్టు, కంచిలి మండలంలోని గంగాసాగరం, ఇచ్ఛాపురం మండలంలోని రాజ్‌ఘాయ్ ఛానెల్, కేశుపురం ఛానెల్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, ఇరిగేషన్ సీఈ రాంగోపాల్, ఎస్ఈ కృష్ణారావు, ఈఈ, డీఈ, జేఈలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిఎస్‌డబ్ల్యుఎస్ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

సీతంపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



సీతంపేట మండలంలో చేపడుతున్న జిఎస్‌డబ్ల్యు ఎస్ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ గీతాంజలి స్పష్టం చేశారు. మంగళవారం కుడ్డపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న ఎగువ కారిమానుగూడ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం కారిమాను గూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఆధార్ నంబర్ నమోదు కాని పిల్లలకు ఆధార్ నెంబర్ హౌస్ హోల్డ్ డేటా బేస్‌లో అప్‌డేట్ కాని వారికి సచివాలయం సిబ్బంది ద్వారా జరుగుతున్న సర్వేలో అప్‌డేట్ చేయించుకోవాలన్నారు.

## పాలకొండకు 20న మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి రాక

పాలకొండ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ పట్టణంకు ఈనెల 20వ తేదీన రానున్నారని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ బాబు, మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతిలు మంగళవారం తెలిపారు. ఎమ్మెల్సీ విక్రాంత్‌బాబు తండ్రి పాలవలస రాజశేఖరం మృతి చెందిన విషయం విధితమే. ఈ సందర్భంగా పాలవలస కుటుంబానికి పరామర్శించడానికి వస్తున్నారని అన్నారు. పాలకొండలో హెలిప్యాడ్ కోసం స్థల పరిశీలన చేస్తున్నట్లు వైసీపీ పార్టీ నేతలు తెలిపారు. పాలకొండ నగర పంచాయతీ చైర్మన్ పదవి కోసం వైసీపీ పార్టీ కౌన్సిలర్లును స్వార్థం లేకుండా తాయిలాలకు లోబడకుండా ఒకే త్రాటిపై వైసీపీ కౌన్సిలర్లు ఉన్నందున వారికి అభినందించినట్లు సమాచారం. కావున మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరామర్శ కార్యక్రమంకు పాలకొండ నియోజకవర్గంకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, జెడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, వార్డు కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరవ్వాల్సిందిగా కోరారు.

## బిఎస్ఎన్ఎల్‌లో 4జీ సేవలు వినియోగించుకోండి

వీరఘట్టం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



బిఎస్ఎన్ఎల్ 4జిలో సరికొత్త సేవలను ప్రవేశపెట్టిందని, దీన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని వీరఘట్టం బిఎస్ఎన్ఎల్ టీటీ ఏ.వి. రామారావు పిలుపునిచ్చారు. ఆయన మంగళవారం మండల కేంద్రంలోని పలు వాణిజ్య షాపులకు స్వయంగా వెళ్లి 4జీ సేవలుపై అవగాహన కల్పించారు. 4జీ ఫైబర్‌నెట్‌ను 100 ఎంబిఎస్ స్పీడ్‌తో ఆరు నెలలకు 2,450 రూపాయలు చెల్లించవల్సి ఉంటుందన్నారు. అలాగే ఒక నెలకైతే వంద రూపాయలు డిపాజిట్ చేస్తూ 399 రూపాయలు చెల్లించవల్సి ఉంటుందని అన్నారు. 12 నెలలకు 4300 చెల్లిస్తే అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు ఫుల్‌డేటా కూడా ఉంటుందని ఆయన అన్నారు. ప్రస్తుతం వీరఘట్టంలో 59 4జీ సేవలు వినియోగించుకుంటున్నారని ఆయన తెలిపారు. ఇంకా ఎవరైనా ఆసక్తిగా ఉన్నవారైతే వీరఘట్టం టెలిఫోన్ ఎక్ఛేంజ్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ అమలు చేయాలి

కంచిలి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల గౌరికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మోడల్ స్కూల్ టీచర్ ఫెడరేషన్ కో కన్వీనర్ బాలాజీ, ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి మోడల్ స్కూళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా కంచిలిలో జిల్లా అధ్యక్షులు లండ బాబూరావు మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర కౌన్సిలర్ చౌదరి రవీందర్ మాట్లాడుతూ కారుణ్య నియామకాలను వెంటనే జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచిలి మండల ప్రధాన కార్యదర్శి నల్లాన రవి, కోశాధికారి త్రినాథ్, కవిటి మండలం కౌన్సిలర్ సూర్యం పాల్గొన్నారు.

## గ్రోయిన్‌ల అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టండి

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మండలంలో 11 బాహుదా ఓపెన్ హెడ్ ఛానెళ్లను త్వరితగతిన చేపట్టాలని కూటమి నాయకులు కోరారు. గ్రోయిన్‌ల మరమ్మతుకు ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్ కృషి మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 21 కోట్లు మంజూరు చేశారు. ఈ మేరకు ఇరిగేషన్ ఇంజనీరింగ్ చీఫ్ వి.రామ్ గోపాల్, సూపరింటెండెంట్ ఇంజనీర్ కృష్ణారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.సుధాకరరావు, డిప్యూటీ ఈఈ జి.వి.రమణ గ్రోయిన్‌లను పరిశీలించారు. హరిపురం రాజుఘాయి ఛానెల్, శాసనం, భిర్లంగి, లొద్దపుట్టి, బెల్లుపడ, ఈదుపురం, రత్తకన్న, కేశుపురం, బూర్జపాడు, డొంకూరులలో గ్రోయిన్‌లను పరిశీలించారు. ఈ పర్యటనలో మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, సాడి సహదేవరెడ్డి, లోపింటి పద్మనాభం, దక్కత కామేశ్వరరావు, బోర రాజేంద్రప్రసాద్, ఆశి లీలారాణి, మేరుగు సూర్యనారాయణ, అంబటి ఈశ్వరరావు, పెదిని బాబ్జీ, మేరుగు నారాయణ, ప్రకాశ్ చంద్రనాయక్, దక్కత రామారావు, కురాస్వామి, నరహరి, పంచానన బెహరా, తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాలు కోసం మరియు దొంగతనం కోసం కంచిలి మండలం ఎస్సై పారినాయుడు కర్తలిపాలెంలో ప్రజలతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. (ప్రభాతవార్త-కంచిలి)

## పాలకొండ చైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా

పాలకొండ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



పాలకొండ నగర పంచాయతీ చైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా పడింది. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన నగర పంచాయతీ చైర్మన్ ఎన్నికల్లో చైర్మన్ పదవికి తగినంత కోరం లేకపోవడంతో మరోసారి వాయిదా పడింది. పాలకొండ నగర పంచాయతీకి చైర్మన్ ఎన్నిక కోసం వచ్చి ఎన్నికల అధికారి సబ్ కలెక్టర్ యశ్వంత్‌రెరడ్డి ఎన్నికల పరిశీలకులు జాయింట్ కలెక్టర్ శోభికలు పాలకొండ చైర్మన్ పదవిపై నెలకొన్న సమస్యను ఎన్నికల కమిషన్‌కు నివేదికలు సమర్పిస్తామని అన్నారు. తదుపరి ఎలక్షన్ కమిషనర్ నుంచి వచ్చిన నిర్ణయాన్ని తెలియజేస్తామన్నారు.

## దేవాలయాల స్వయం ప్రతిపత్తి, ఆర్థిక వ్యవస్థను కాపాడాలి

ఎచ్చెర్ల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

టెంపుల్ కనెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ దేవాలయాల సమావేశం మరియు ఎక్స్‌పో 2025 యొక్క రెండవ రోజు కార్యక్రమంలో తమిళనాడులోని బిజెపి చీఫ్ కె.అన్నామలై ఆలయ ఆర్థిక వ్యవస్థ స్వయం ప్రతిపత్తి గురించి ప్రసంగించారు. హిందూ రెలిజియస్ చారిటబుల్ ఎండోమెంట్స్ యాక్ట్స్ వంటి పాలక సంస్థలను రద్దు చేస్తూ, భారతదేశ ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడానికి దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాల్సిన అవసరాన్ని, పెద్ద, స్వయంప్రతిపత్తి కలిగిన దేవాలయాల ఆర్థిక వ్యవస్థను అనుకరించాల్సిన అవసరాన్ని ఆయన వెల్లడించారు. తన ప్రసంగం ప్రారంభంలో వివిధ తరాలకు చెందిన సనాతన ధర్మ అనుచరులను ఒక చోట చేర్చడానికి ఐటిసిఎక్స్, టెంపుల్ కనెక్ట్ చేసిన ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు.

## పశు వికాస్ దినోత్సవం గిన్నిస్ రికార్డును నెలకొల్పిన ఎస్ఎంఎస్‌జి

రేగిడి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠం (బహుళ వేదికలు) కోసం భారతదేశంలోని 6 వేదికలలో 517 మంది అభ్యర్థులు పాల్గొనగా ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ గిన్నిస్ రికార్డ్‌ను సాధించడం ద్వారా చరిత్ర సృష్టించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. కంపెనీ 7వ ఎడిషన్ పశువికాస్‌డే (పీవీడీ(లో భాగంగా దేశ వ్యాప్తంగా నిర్వహించిన అతిపెద్ద ఒక రోజు పశువుల సంరక్షణ శిబిరాలు ద్వారా ఈ మైలురాయిని సాధించారని ఈ శిబిరాలు 16 రాష్ట్రాలలోని 500 ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించబడ్డాయని దీని ద్వారా 1,90,000 మంది లబ్ధిదారులు (1,50,000 పశువులు, 40,000 పశువుల యజమానులు) ప్రయోజనం పొందారన్నారు.

## అణుశక్తి అవగాహన కార్యక్రమం

టెక్కలి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

అణుశక్తి యొక్క వివిధ ఉపయోగకరమైన అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఎన్పీసీఐఎల్ ఆధ్వర్యంలో ఆటమ్ ఆన్ వీల్ పేరిట మొబైల్ ఎగ్జిబిషన్ ద్వారా ప్రత్యేక ప్రచారం విజయవంతంగా జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో గత ఏడాది నవంబర్ 13నప్రారంభించబడిందన్నారు. నవంబర్, డిసెంబర్ 2024, జనవరి 2025 సహా గత 3 నెలల్లో ఈ వినూత్న ప్రచారం ద్వారా దాదాపు 64,755 మందికి అణుశక్తి గురించి సమాచారం అందించబడిందన్నారు. ప్రత్యేక అంశాలు సృజనాత్మక విధానంతో, ఈ ఎగ్జిబిషన్ శ్రీకాకుళం విజయనగరం జిల్లాలోని 15 కంటే ఎక్కువ మండలాల్లోని సుమారు 139 గ్రామాల పాఠశాలలు, కళాశాలలు, కమ్యూనిటీ మార్కెట్లు మొదలైన వాటిని సందర్శించడం ద్వారా విద్యార్థులు, వివిధ రంగాలకు చెందిన సాధారణ ప్రజలను విజయవంతంగా అవగాహన కల్పించిందన్నారు.

## పోర్టు వాహనాలు అడ్డుకున్న ఉప్పు పరిశ్రమ యాజమాన్యం

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



నౌపడ ఉప్పు పరిశ్రమపై మూలపేట పోర్ట్ యాజమాన్యం దౌర్జన్యంగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంపై ది నౌపడ సాల్ట్ రన్ 1956 ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ (ఎన్ఎస్ కంపెనీ) యాజమాన్యం, సిబ్బంది ఆందోళన వ్యక్తం చేశారు. ఎటువంటి సమాచారం లేకుండా నష్టపరిహారం చెల్లించకుండా తమ ఆధీనంలో ఉన్న ఉప్పు మడులపై పోర్ట్ యాజమాన్యం చేపట్టే రోడ్డు నిర్మాణ పనులను ఎన్ఎస్ కంపెనీ మేనేజర్ దివాకర్ షాతో పాటు ఉప్పు కార్మికులు, సిబ్బంది మంగళవారం అడ్డుకున్నారు. కనీసం సమాచారం ఇవ్వకుండా పైసా నష్టపరిహారం చెల్లించకుండా మీకు ఇష్టం వచ్చినట్లు రోడ్డు నిర్మాణం చేపట్టడం వలన ఉప్పు సాగుకు తీవ్ర నష్టం జరిగిందని పోర్ట్ సిబ్బందిని నిలదీశారు. జరిగిన నష్టాన్ని ఎవరు ఇస్తారని ప్రశ్నించారు. అయినా పోర్టు సిబ్బంది అవేమీ పట్టించుకోకుండా రోడ్డు నిర్మాణ పనులను కొనసాగించారు. దీంతో ఏమీ చేయలేక ఎన్ఎస్ కంపెనీ సిబ్బంది, ఉప్పు కార్మికులు వెను తిరిగారు. అనంతరం ఎన్ఎస్ కంపెనీ మేనేజర్ దివాకర్‌షా మాట్లాడుతూ 1956వ సంవత్సరం నుంచి 375.64 ఎకరాల్లో ఉప్పు సాగు చేస్తున్నామని తలెఇపారు. రోడ్డు నిర్మాణానికి మా ఉప్పు భూములు ఎంత విస్తీర్ణం తీసుకంటున్నారో పోర్ట్ యాజమాన్యం ఇంత వరకు చెప్పలేదని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పోర్టుకు సంబంధించి పలుమార్లు సమావేశాలు జరిగాయి. తప్ప ఎంత నష్టం పరిహారం ఇస్తారో చెప్పలేదని అన్నారు. కనీసం సమాచారం లేకుండా ఆదివారం నుంచి మా ఆధీనంలో ఉన్న ఉప్పు మడుల మధ్య నుంచి రోడ్డు నిర్మాణం దౌర్జనంగా చేపడుతన్నారని ఇదేమిటని ప్రశ్నించిన రోడ్డు పనులు ఆపకుండా కొనసాగించారని అన్నారు. ప్రతి సీజన్‌లో 30 వేలు నుంచి 40వేల టన్నుల ఉప్పు సాగు చేస్తున్నామని మూడు కోట్ల రూపాయల వరకు టర్నోవర్ చేస్తున్నామని తెలిపారు. అలాంటిది పోర్టు యాజమాన్యం దౌర్జన్యంగా రోడ్డు వేయడం వల్ల ఉప్పు సాగు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2015 సంవత్సరంలో కృష్ణపట్నం పోర్టు నిర్మాణంలో భాగంగా ఎకరా ఉప్పు భూములకు 15 లక్షల రూపాయలు నష్టపరిహారం అందజేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటిది మూలపేట పోర్ట్ యాజమాన్యం అవి ఏవి పట్టించుకోకుండా దౌర్జన్యంగా నిర్మాణ పనులు చేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై హైకోర్టుకు వెళ్తామని తెలిపారు.

## కొళిగాం పాఠశాలకు ఫ్యాన్లు బహుకరణ

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు పది సీలింగ్ ఫ్యాన్లును అందజేశారు. దామోదరపల్లి గ్రామానికి చెందిన పాండవ ఐశ్వర్య, లింగం చరణ్‌దొర, అభిషేక్ దొర, ఆలన నిరంజన్‌దొర, లోకినిండి మహాలక్ష్మి తల్లిదండ్రులు హెచ్ఎం నరేంద్రనాథ్ పట్నాయక్ ఫ్యాన్లు అందజేశారు. అలాగే పాఠశాలలో భాషా ఉత్సవాలు జరిగాయి. మీనా బజార్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మినూ, నిలీప్, సోమేశ్వరరావు, జ్యోతి, పద్మావతి, రేణుక, చంద్రవదన, శ్రీనివాస్ పూండి, స్వప్న, వర్ష, సోమేష్, పాపారావు, శ్రీనివాస్, ఉప్పాడ పాపారావు, కేశవరావు, జగన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది పనితీరుపై మంత్రి ఆరా

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

సమయపాలన పాటించని సంతబొమ్మాళి మండల పరిషత్ సిబ్బంది పనితీరుపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరా తీసినట్లు తెలిసింది. ఈ కార్యాలయం సిబ్బంది స్థానికంగా ఉండక సమయపాలన పాటించకుండా ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా ఉన్న పనితీరుపై మంగళవారం పలు దినపత్రికలు వెలుగులోకి తెచ్చిన విషయం తెల్సిందే. దీనిపై స్పందించిన మంత్రి జిల్లా అధికారులకు ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది పనితీరుపై విచారణ చేపట్టాలని ఆదేశించినట్లు తెలిసింది. ఈ మేరకు సీఈఓ మంగళవారం ఫోన్ ద్వారా ఎంపీడీఓకు మందలించినట్లు సమాచారం. అలాగే ఒకటి రెండు రోజులలో సీఈఓ ఎంపీడీఓ కార్యాలయంకు వచ్చి విచారణ చేస్తారని తెలిసింది.

## ప్రైవేటు పాఠశాలకు ధీటుగా ఫలితాలు తీసుకురావాలి : డీఈఓ

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలో అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో విద్యతో పాటు విశాలమైన తరగతి గదులు, ప్రశాంతమైన వాతావరణంతో కూడిన విద్యను అందించడం జరుగుతుంది కనుక ప్రైవేటు పాఠశాలలో చదివిన విద్యార్థుల కంటే మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. తిరుమల చైతన్య అన్నారు. ఆయన మంగళవారం మండలంలో గల కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో పాటు కింద కూర్చుని వారితో ముచ్చటించి దిక్కులను, ఆయస్కాంతం గురించి వివరించారు. పిల్లల ప్రగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు పిల్లల పట్ల, పాఠశాల పట్ల చూపిస్తున్న సహకార గుణాన్ని కొనియాడారు. గతంలో జిల్లా కళా ఉత్సవంలో డ్యాన్స్, చిత్రలేఖనంలో గెలుపొందిన పి.దివ్య, ఊర్వశిలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ విల్సన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవిందరావు, ఉపాధ్యాయులు షన్ముఖరావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## గ్రామాల్లో సమగ్ర విచారణ

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



గతంలో సచివాలయ సిబ్బంది వారికి కేటాయించిన గ్రామాల్లో హౌస్ ఓల్డ్ సర్వే నిర్వహించి, జీయో ట్యాగింగ్ కూడా చేయడం జరిగింది. అయితే మృతుల సంఖ్య భారీస్థాయిలో రావడం వల్ల కమిషనర్ ఆదేశాలు మేరకు మరోసారి గ్రామాల్లో పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.ఫణీంద్రకుమార్ అన్నారు. అందులో భాగంగా మండలం కిష్టుపురం గ్రామంలో మంగళవారం మరోసారి హౌస్ ఓల్డ్ సర్వే నిర్వహించి విచారణ చేపడుతున్నామని ఆయన తెలిపారు.

## విదేశీ ఉద్యోగాలంటూ మోసం

### -కోటి రూపాయల వరకు వసూలు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



విదేశాల్లో ఉద్యోగాలంటూ మోసం చేసి కోటి రూపాయల వరకు వసూలు చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే సంతబొమ్మాళి మండలం నరసాపురం పంచాయతీ బడే నరసాపురం గ్రామానికి చెందిన మోడీ భాస్కర్ రెడ్డి కోటబొమ్మాళిలో శ్రీమారుతి వెల్డింగ్ శిక్షణ కేంద్రాన్ని నిర్వహించారు. ఇటలీలో ఉద్యోగాలంటూ శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న పలువురు యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించి వారి వద్ద నుంచి సుమారు కోటి రూపాయలు వరకు వసూలు చేశారని బాధితులు తెలిపారు. గడువు దాటినా ఉద్యోగాలు రాకపోవడంతో మోసపోయామని గ్రహించిన యువకులు మంగళవారం కోటబొమ్మాళిలో శిక్షణ కేంద్రం వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టి బడే నరసాపురంలో ఉన్న తన ఇంటికి వెళ్లి బాధితులు భాస్కర్‌రెడ్డితో వాగ్వాదం దిగారు. మావద్ద తీసుకున్న డబ్బులు వెంటనే ఇవ్వాలని పట్టుబట్టి ఆందోళన చేపట్టారు. మీరు ఇచ్చిన డబ్బులను ఏజెంట్‌కు ఇచ్చిన నేను మోసపోయానని భాస్కర్‌రెడ్డి సమాధానం ఇచ్చారు. శాంతించని యువకులు నిన్ను నమ్మి లక్షలు ఇచ్చామని ఉద్యోగం ఇప్పించలేదు కాబట్టి మా డబ్బులు తిరిగి ఇవ్వాలని గట్టిగా నిలదీశారు. వారి నుంచి తప్పించుకుని బైక్‌పైన కోటబొమ్మాళి పోలీస్‌స్టేషన్‌కు భాస్కర్‌రెడ్డి రావడంతో అక్కడ కూడా బాధిత యువకులు ఆందోళన చేసి కేసు నమోదు చేసి న్యాయం చేయాలని పోలీసులకు కోరారు.

## వ్యాన్ ఢీకొని ట్రాక్టర్ బోల్తా

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మండలం జాతీయ రహదారిలో గల తర్లిబొడ్డపాడు గ్రామ సమీపంలో మంగళవారం జరిగినరోడ్డు ప్రమాదంలో బోలెరో వ్యాన్ ఢీకొని ట్రాక్టర్ బోల్తా పడింది. టెక్కలి నుంచి కోటబొమ్మాళి వైపు వెళ్తున్న ఖాళీ ట్రాక్టర్‌ను అదే రోడ్డులో వెనుక నుంచి వేగంగా వచ్చిన బోలెరో వ్యాన్ బలంగా ఢీకొనడంతో ట్రాక్టర్ అదుపు తప్పి జాతీయ రహదారి అడ్డంగా బోల్తా పడింది. అయితే సంఘటనలో ఎవరికీ ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. దీంతో కొద్ది సమయం ట్రాఫిక్ అంతరాయం కలగడంతో ఎన్‌హెచ్ 16 పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రొక్లెన్ సహాయంతో ట్రాక్టర్‌ను పక్కకు తీసి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ మేరకు స్థానిక ఎస్ఐ వి సత్యన్నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వెలుగు ఆధ్వర్యంలో మొబలైజర్స్, గ్రామస్థాయి కేడర్స్‌కు శిక్షణా కార్యక్రమం

కొత్తూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మండలంలోని మహసింగి గ్రామంలోని వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రెండు రోజుల శిక్షణా కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. శిక్షణా కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి బాణాల సంజీవరావు పలు అంశాలపై మొబలైజర్స్ మరియు గ్రామస్థాయి కేడర్లక అవగాహన కల్పించారు. ప్రధానంగా ఆర్‌టిఐ, ఎఫ్ఆర్ఏ నిషేదిత భూచట్టం 1908, 9/1977 చట్టాలపై అవగాహన కల్పించారు. అలాగే వెలుగు అసోసియేషన్ కార్యదర్శి బి.సంజీవరావు ఈ శిక్షణ ద్వారా యువత చట్టాలు ద్వారా హక్కులు పొందడానికి అవసరమైన నైపుణ్యాలు పెంపొందించి గ్రామస్థాయిలో అమలు చేయుటకు ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. శిక్షణా కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా తెలియజేశారు. ఆర్‌టిఐ చట్టం ఎప్పుడు వచ్చింది దాని ముఖ్య ఉద్దేశ్యం, ఎలా ధరఖాస్తు చేయాలి, సమాచారం బట్టి ధరఖాస్తు ఏ అధికారికి రాయడం, సమయంలో సమాచారం ఇవ్వని యెడల ఎవరికి అప్పీలు చేయాలి, సమయం అయ్యాక సమాచారం ఇస్తే పేపరు రుసుం ఎవరు చెల్లించడం, జరిమానాలు తదితర అంశాలు గురించి విచారించారు. అలాగే ఎఫ్ఆర్ఏ 9/1977, 1908 నిషేదిత భూముల చట్టాలపై ఆయన అవగాహన కల్పించారు. శిక్షణా కార్యక్రమంలో కొత్తూరు, భామిని, సీతంపేట, హిరమండలం, పాతపట్నం, మెళియాపుట్టి మండలాల నుంచి 35 మంది మొబలైజర్లు, గ్రామస్థాయి కేడర్ (యువత) పాల్గొన్నారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి బాణాల సంజీవరావుతో పాటు రిసోర్స్ పర్సన్లు కె.దాసునాయుడు, ఎ.చిరంజీవిరావు, ఎ.నాగరాజు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గోల్డెన్ జూబ్లీ సన్నాహక కార్యక్రమం

కొత్తూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 21 శుక్రవారం జరగబోవు గోల్డెన్ జూబ్లీ కార్యక్రమం సన్నాహక సమావేశం గురించి మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ బండారు రవికుమార్, కళాశాల పూర్వపు ప్రిన్సిపాల్ వి.సోమలింగం, కళాశాల అధ్యాపక సిబ్బంది ఆధ్వర్యంలో జరిగింది. ఈ మేరకు గోల్డెన్ జూబ్లీ కార్యక్రమం నిర్వహణ, విధి విధానాలపై చర్చించారు. ఈ సన్నాహక సమావేశ కార్యక్రమానికి కళాశాలలో పని చేసిన పూర్వపు ప్రిన్సిపాళ్లు, పూర్వపు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని మరియు పూర్వపు విద్యార్థిని విద్యార్థులందరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బండారు రవికుమార్ తెలిపారు. గోల్డెన్ జూబ్లీ కార్యక్రమాన్ని కళాశాలలో పని చేస్తున్న ప్రస్తుత సిబ్బందితో పాటు కళాశాల పూర్వపు విద్యార్థులు కూడా తమ బ్యాచ్ మిత్రులను ఆహ్వానించి కార్యక్రమం జయప్రదం చేయవల్సిందిగా కళాశాల పూర్వ విద్యార్థులను ప్రిన్సిపాల్ రవికుమార్ ఈ సందర్భంగా కోరారు.

## శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి : ఎంఈఓ

వీరఘట్టం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాలు బలోపేతానికి ప్రభుత్వం అందజేస్తున్న శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి ఆర్.ఆనందరావు అన్నారు. మంగళవారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. మండలంలో గల అందరు అంగన్వాడీ టీచర్లకు 120 రోజులు సర్టిఫికేట్ కోర్సు సంవత్సరానికి 40 రోజుల శిక్షణ కార్యక్రమాలు (ఆరు రోజులు ఆఫ్‌లైన్, 14 రోజుల ఆన్‌లైన్) రెండు విడతలు ఒక సంవత్సరంలో ఉంటుందని అన్నారు. మూడు సంవత్సరాల్లో ఈ కోర్సు పూర్తవుతుందని ఆయన తెలిపారు. సాల్ట్ ప్రోగ్రాంలో భాగంగా పిల్లల్ల ఎఫ్ఎల్ఎన్ (ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసి) పునాది అక్షరాస్యత మరియు సంఖ్యా భావనలు నేర్పించడం కోసం ఈ శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. పిల్లలకు సంతోషకరమైన, ఆరోగ్యకరమైన, సానుకూల అభ్యాసన అనుభవాలు అందించుట కోసం పిల్లల శారీరక, మేధావివృద్ధి, సామాజిక భాగోద్వేగం, నైతిక అభివృద్ధి, సాంస్కృతిక అభివృద్ధిని పూర్వ ప్రాథమిక విద్యను పిల్లలకు అందివ్వాలనే ధృడ సంకల్పంతో ఈసీసీఈ (ప్రారంభ బాల్య సంరక్షణ మరియు విద్య) ద్వారా అంగన్వాడీ టీచర్లలో బోధన అభివృద్ధికి నైపుణ్యవంతమైన బోధనకు గాను ఈ శిక్షణను అందివ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం 18, 19, 20 మరియు 22, 23, 25 తేదీలలో శిక్షణను వీరఘట్టంలోని రెండు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణను ఇవ్వడం జరుగుతుందని ఎంఈఓ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌లుగా ఎం.పైడిరాజు, ఆర్.ధనుంజయనాయుడు, బి.రాజేష్‌లతో పాటు సూపర్‌వైజర్లు ఎన్.రాజేశ్వరి, జె.జ్యానమ్మ వ్యవహరించారు. 87 మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీఎన్‌జీజీవో నేతలతో భేటీ

విజయనగరం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి



ఏపీఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు కె.శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ.విద్యాసాగర్‌ని ఏపీ పంచాయతీరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు వై.రమణ మర్యాదపూర్వకంగా కలిశారు. విజయనగరం జిల్లాలో 38 మంది పంచాయతీ కార్యదర్శులు గత మూడు నెలలుగా జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని రమణ ఈ సందర్భంగా రాష్ట్ర నేతల దృష్టికి తీసుకెళ్ళారు. దీనిపై ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని ఆయన రాష్ట్ర నేతలను కోరారు. దీనిపై నేతలు అప్పటికప్పుడు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్య తీవ్రతను తెలియచేశారని రమణ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. అలాగే సర్వీస్ రెగ్యులరైజేషన్, పదోన్నతులు తదితర సమస్యలను కూడా రాష్ట్ర నేతల దృష్టిలో పెట్టామని, ఆ యా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఏపీఎన్‌జీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీవీ రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవు సురేష్, పంచాయతీ కార్యదర్శులు జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ జి.రవికుమార్, బి.రఘూజీ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యా వికాసంతో సంసిద్ధులను చేయాలి

చీపురుపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



అంగన్వాడీలలో చదువుకుంటున్న మూడు సంవత్సరాల ఉంచి ఆరు సంవత్సరాల లోపు వయస్సుగల విద్యార్థినీ విద్యార్థులను ఆటపాటలతో ఉన్నత చదువులకు సంసిద్ధం చేయాలని మండల విద్యాశాఖ అధికారులు బి.నాయుడు, విజయ్‌కుమారులు అన్నారు. డిపార్ట్‌మెంటు ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఉమెన్ డెవలప్‌మెంటు అండ్ చైల్డ్ వెల్ఫేర్ వారి ఆధ్వర్యంలో మంగళవారం నాడు చీపురుపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజులు పాటు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణ సమయంలో రిసోర్స్ పర్సన్స్ తెలియజేస్తున్న విషయాన్ని పూర్తి స్థాయిలో అవగాహన చేసుకుని ప్రతి ఒక్క కార్యకర్త వారి వారి కేంద్రాల ద్వారా విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత చదువులకు సంసిద్ధం చేయాలని సూచించారు. జ్ఞానజ్యోతి కార్యక్రమంలో భాగంగా 120 రోజుల అంగన్వాడీ విద్యార్థులలో మానసిక ఉల్లాసంతో పాటు సాంస్కృతిక క్రీడా విభాగంలో కూడా కార్యకర్తలు సిద్ధం చేయాలన్నారు. చీపురుపల్లి ఐసిడిఎస్ పిఒ, ఎం.రాజేశ్వరి, సూపర్‌వైజర్లు జై నాగేశ్వరరావు, అంగన్వాడీ కార్యకర్తలు శిక్షణ వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిసిడిపిఒ మాలతి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ బాలింతలకు అవగాహన : ఇన్‌చార్జి పిఒ

సాలూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో రెండు, నాలుగు సెక్టార్ల అంగన్వాడీ టీచరు ఇన్‌చార్జి పిఒ విజయలక్ష్మి ఆదేశాల మేరకు బియ్యంతో తయారు చేసిన వివిధ రకాలైన వంటకాలు గర్భిణీ బాలింతలు తింటే ఎంత బలవర్ధక ఆహారమని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బియ్యంతో తయారు చేసిన వివిధ రకాల వంటకాలు తింటే గర్భిణీ బాలింతలకు రక్తహీనత ఉండదన్నారు. అంతేకాకుండా ఇందులో పోలిక్ అలాగే ఐరన్ పుష్కలంగా లభిస్తుందని పలు విషయాలు అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడీలు స్వయంగా తయారు చేసిన వంటకాలు గర్భిణీ బాలింతలు రుచి చూశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమణమ్మ, అంగన్వాడీ లీడర్ వరలక్ష్మి, దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలించిన ఎంపిడిఒ

రామభద్రపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మండలంలోని సోంపురం గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న ఆధార్ స్పెషల్‌డ్రైవ్‌ను ఎంపిడిఒ రత్నం ఆకస్మిక తనిఖీ మంగళవారం నిర్వహించారు. ఈ డ్రైవ్ ఈ నెల 21వ తేదీ వరకు జరుగుతుందని ఎవరైతే ఆధార్ లేని పిల్లలు ఉన్నారో వారందరినీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ఆమె తెలియజేశారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు మూడురోజుల శిక్షణ

పాచిపెంట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల పాచిపెంట మండలంలో పని చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు పూర్వ ప్రాథమిక విద్యపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన శిక్షణా తరగతులు మంగళవారం ప్రారంభించారు. ఈ శిక్షణా తరగతులకు మండల విద్యాశాఖ వారు అవగాహన కల్పిస్తారు. ఈ శిఓణా కార్యక్రమం మండల కేంద్రమైన పాచిపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ శిక్షణ తరగుతులు గురువారం వరకు నిర్వహించినట్లు మండల విద్యాశాఖాధికారులు తెలిపారు. 120 రోజుల జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం అంగన్వాడీ కార్యకర్తలకు విద్యాశాఖ ఐసిడిఎస్ వారి సహకారంతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూజర్‌వైజర్లు ఇందిరా, రాజి, పలువురు అలాగే నలుగు టీచర్స్ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలమిత్ర పౌండేషన్ వితరణ

మెరకముడిదాం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మండలంలో కొత్తకర్ర ప్రాథమిక పాఠశాలకు హైదరాబాద్ బాలమిత్ర పౌండేషన్‌కి చెందిన బి.రామరాజు సుమారు ఇరవై వేలరూపాయలు విలువ చేసే మెటీరియల్‌ను పాఠశాలకు అందజేయడం జరిగింది. మంగళవారం ఈ మెటీరియల్‌ను మండల విద్యాశాఖాధికారి ఎం.చంద్రశేఖర్ చేతుల మీదుగా, పౌండేషన్ ప్రతినిధి, సిఆర్‌ఎంటి రెడ్డి శంకరరావుతో కలిసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.వి.వి.ఎల్ నరసింహులుకి అందించారు. గ్రీన్ చాక్ బోర్డులు, ఫర్నిచర్, పెన్‌లు, పిక్చర్‌చార్టులు పాఠశాలకు అందించారు. ప్రభుత్వ పాఠశాలకు ఈ రకమైనటువంటి చేయూత అందించడం పట్ల బాలమిత్ర పౌండేషన్ వారిని గ్రామస్తులు ఉపాధ్యాయులు సిబ్బంది కొనియాడారు.

## రైతులతో ముఖాముఖి


గరుగుబిల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మండలంలోని ఖడ్గవలస, నాగూరు గ్రామాలలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రైతులు తన అనుభవాలను వివరిస్తూ ఖరీఫ్ సీజన్‌లో వరి పంట వేసే ముందు జూన్ మొదటి వారంలో 30 రకాలు నవధాన్యాలు కలిపి వేయటం వల్ల ఈ విధమైన లాభాలు గమనించడం జరిగిందని, నవధాన్యాలు వలన నేల గుల్లబారి మెత్తగా మారి వరి పంటకు అవసరమైన సారవంతం అందించడం జరుగుతుందని నేలలో వానపాములు సంఖ్య పెరుగుతున్నాయని ప్రధాన పంట వరిలో అజోల్లావేయడం వల్ల నత్రజని లభించడంతో పాటు కలుపు రావడం లేదని పురుగులు, తెగుళ్ళు తట్టుకునే సామర్థ్యం కలిగి ఉండి పంట దిగుబడులు బాగా వస్తున్నాయని ఖర్చులు బాగా తగ్గాయని, ఈ విధంగా గ్రామంలో మొత్తం రైతులు వేసుకోవడం జరుగుతుందని రైతులు కె.చంద్రశేఖర్, బి.సింహాచలం, జోగినాయుడు, ఎం.రేగునాయుడు తమ అనుభవాలను ముఖాముఖి ద్వారా వివరించడం జరిగింది. అదేవిధంగా ఆర్‌టిజి హేమ సుందర్ మాట్లాడుతూ రైతులకు, కార్యకర్తలు అందుబాటులో ఉండి తగు సూచనలు, సలహాలు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సాధించే దిశగా అడుగులు ముందుకు వేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎఫ్‌ఎం అన్నపూర్ణ, మండల ఇనచార్జి వి.పోలినాయుడు, వెంకట్‌నాయుడు, రైతులు పాల్గొన్నారు.

## విలేఖరిపై దాడి హేయనీయం

బలిజిపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మక్కువ మండల విలేకరి మల్యాడ రామారావుపై దాడిని ఖండిస్తూ ప్రజాస్వామ్యాన్ని, పత్రిక స్వేచ్ఛని కాపాడండి ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేయండని టీడీపీ మండల అధ్యక్షుడు గుల్ల వేణుగోపాల నాయుడుపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని బలిజిపేట ప్రజా సంఘాల కార్యాలయం వద్ద మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిలా ప్రదాన కార్యదర్శి యమ్మల మన్మథరావు తదితరుల పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక రుగ్మతలకు ఆయుర్వేదంతో ఉపశమనం

పార్వతీపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు ఆయుర్వేదంతో మంచి ఫలితాలు వస్తాయని బూర్జ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ టి.హిమాక్షి అన్నారు. లక్ష్మీపురం గ్రామంలో మంగళవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని పలు అనారోగ్య లక్షణాలు, సమస్యలతో శిబిరానికి వచ్చిన గ్రామస్తులకు డాక్టర్ హిమాక్షి ఆరోగ్య తనిఖీలు చేపట్టారు. రోగులతో మాట్లాడి వారి సమస్యలను స్పష్టంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా వాత వ్యాధులు, జీర్ణ సంబందిత సమస్యలు, శ్వాసకోశ రుగ్మతలు, స్త్రీలకు సంబందించిన వ్యాధులకు తనిఖీలు నిర్వహించి ఆయుర్వేద మందులు అందజేశారు. వృద్ధులు, మధ్య వయస్కులు శిబిరాన్ని ఎక్కువగా వినియోగించుకున్నారన్నారు. మందులు ఉపయోగించు విధానాన్ని వారికి క్షుణ్ణంగా వివరించారు. డాక్టర్ హిమాక్షి మాట్లాడుతూ మన పరిసరాల్లో అనేక ఆయుర్వేద ఔషద గుణాలున్న మొక్కలు ఉన్నాయని ప్రచానీ కాలం నుంచి మన ఆయుర్వేద వైద్య విదానానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని దీర్ఘకాలికంగా ఇబ్బంది పడుతున్న పలు రుగ్మతలకు ఆయుర్వేదంతో ఉపశమనం కలుగుతుందని అలాగే మన శరీరంలో రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుందని అవగాహన కల్పించారు. ఆయుష్ ఎఎన్‌ఎం పద్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

తెర్లాం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



అంగన్వాడీ కార్యకర్తలు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ రేగు రాంబాబు తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో అంగన్వాడీల 120 రోజుల శిక్షణా కార్యక్రమం మండల అభివృద్ధి అధికారి వారిచే ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం సమగ్ర శిక్ష, స్త్రీ శివు సంక్షేమశాఖ సమన్వయంతో నిర్వహణ జరుగుతుందన్నారు. అంగన్వాడీ టీచర్స్‌కి పూర్వ శిశు విద్యలో బాషా బోదన, గణిత అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ విద్య పటిష్టతకు కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారులు సూచించారు.

## రిపోర్టర్‌పై దాడికి నిరసనగా తహాశీల్దార్‌కు వినతి పత్రం

కురుపాం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మక్కువ రిపోర్టర్ రామారావుపై టిడిపి నాయకుడు దాడి చేసిన నేపథ్యంలో సంఘీభావంగా కురుపాం ప్రెస్ ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. మంగళవారం పత్రికలలో వచ్చిన వార్తలకు అవసరమైతే ఖండించాలే తప్ప దాడులకు ప్పాలడటం తగదని టిడిపి నాయకుడుని అరెస్టు చేయాలని తహాశీల్దార్‌కు రవణమ్మకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కురుపాం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక మీడియా విలేకరు సంఘాలు మద్దతు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాలు మోడల్ కేంద్రాలుగా తీర్చిదిద్దాలి

గరివిడి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాలు మోడల్ అంగన్వాడీ కేంద్రాలుగా తీర్చి దిద్దేందుకు అంగన్వాడీ కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యం నాయుడు అన్నారు. అంగన్వాడీ టీచర్స్‌కు 120 రోజుల జ్యోతి శిక్షణలో భాగంగా కొండపాలెం ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న డిఈఓ మాణిక్యం నాయుడు మాట్లాడుతూ ఆటపాటలతో కేంద్రీకృత విద్యావిధానాన్ని అమలు చేసేందుకు ప్రపంచ బ్యాంకు సహకారంతో అంగన్వాడీలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిసుత్నున్నట్లు ఆయన తెలిపారు పిల్లలకు చదువు పట్ల ఆసక్తి కనబరిచేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఆంగ్లంలో కొన్ని పదాలు మాట్లాడించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కోర్స్‌డైరెక్టర మండ విద్యాశాఖాధికారి పి.రామారావు, ఎంఈఒ 2 దుర్గాసి అప్పనన, కాంప్లెక్స్ చైర్‌పర్సన్ ఎం.నిర్మల, సిడిపిఒ ఎస్.ఆరుద్ర తదితరులు పాల్గొన్నారు.

## బుక్ కీపర్లను తొలగించవద్దు

లక్కవరపుకోట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాలలో బుక్ కీపర్లుగా మహిళా సమాఖ్యలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వివిధ గ్రామాలకు చెందిన మహిళా ఉద్యోగినిలను టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొత్తం 16మందిని వెలుగు అధికారులు విధులకు హాజరు కాకుండా ఆపేయడంతో వీరిలో కొందరు హైకోర్టుకి వెళ్లగా వీరికి ప్రభుత్వ నిబంధన మేరకు మూడేళ్ళ వరకు కొనసాగించాలని స్టే ఆర్డర్ కోర్టు ఇవ్వడం జరిగింది దీంతో మండల వెలుగు అధకారులు కోర్టుకు వెళ్ళిన వారిని కొనసాగిస్తూనే వీరి స్థానంలోకి వచ్చిన కొత్తవారిని కూడా కొనసాగిస్తూ వస్తున్నారు. కోర్ట్ ఆర్డర్‌ని విధులలోకి తీసుకున్నా 2024 సెప్టెంబర్ 18న తీర్పు రాగా వీరిలో కొట్యాడ తలారీ గ్రామాలకి చెందిన ఎం.శ్యామల, మద్దిల బంగారమ్మల సమస్యను అధికారులు ఇప్పటి వరకు పరిష్కరించ లేకపోయారు. వీరు రోజూ విధులకు వస్తున్నారు. ఏడు నెలల జీతం రావాల్సి ఉండగా ఐదు నెలలు జీతం వేసి ఇక నుంచి విధులకు రానవసరం లేదని ఏపిఎం సోమవారం తెలిపినట్లు బాధితులు తెలిపారు. ఇప్పటికే ఎంప్లాయి ఐడి మార్చేసి కొత్తవారి పేరుల నమోదు చేశారని మండలంలో కేవలం దళిత వర్గానికి చెందిన తమ ఇద్దరని లక్ష్యంగా చేసుకుని రాజకీయాలు చేస్తూ అటు గ్రామ నాయకులంటూ ఇటు వెలుగు అధికారులు ఇబ్బంది పెడుతున్నారని విలేకర్లకు ముందు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. తమపై గ్రామ పొదుపు సంఘాల నుంచి ఎటువంటి ఫిర్యాదు లేక పోయిన ఎంఎల్‌ఎ చెప్పారని తమని అర్థాంతరంగా మార్చేసి నోటి కాడ కూడును లాగేస్తున్నారని దీనిపై జిల్లా అదికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో ఎవరికి తమ గోడు వినిపించాలో తెలియక కోర్ట్‌కి వెళ్ళమని ఇప్పుడు ఆ కోర్టు ఆర్డర్‌ను కూడా లెక్క చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు దృష్టికి తమ సమస్యను తీసుకెళ్తామని బాదితులు తెలిపారు.

## ఆటపాటలతో కూడిన విద్య అవసరం

గజపతినగరం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



ప్రైమరీ విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్య ఎంతో అవసరమని జిల్లా సమగ్ర శిక్ష ఏపిసి ఎ.రామారావు అన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం అంగన్వాడీ టీచర్స్‌కు ఆరు రోజుల జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతులను ఏపిసి రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిక్షణా తరగతులు జరుగుతున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిపి1, పిపి2, పిపి3 స్థాయిల గురించి వివరించారు. ప్రైమరీ విద్యార్థులకు సేవ చేసే బాగ్యం అంగన్వాడీ టీచర్స్‌కు కలిగిందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకుని, అంగన్వాడీ కేంద్రాలను ఆదర్శ అంగన్వాడీ కేంద్రాలుగా తీర్చదిద్దాలన్నారు. అంగన్వాఈ కేంద్రాల్లో పలులు చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు ఎస్.విమలమ్మ, ఇ.సాయి చక్రదర్, ప్రదానోపాధ్యాయులు సి.హెచ్.రమేష్‌కుమార్, కోర్స్ డైరెక్టర్‌లు శివాజీ అప్పలనాయుడు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## డీఎల్‌డిఓ కార్యాలయంకు నిధులు మంజూరు చేస్తాం

### జిల్లా ఉపప్రణాళికాధికారి ఆర్.వెంకటేశ్వరరావు

బొబ్బిలి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



ఉభయ జిల్లాలో 4గుడిఎల్‌డిఓ కార్యాలయాలు ఉన్నాయి. వీటికి బొబ్బిలిలో పూర్తిగా కార్యాలయం లేదని ఒక్కడ స్థలం ఉంటే నిధులు తక్షణమే మంజూరి చేస్తుందని జిల్లా ఉప ప్రణాలికాధికారి ఆర్ వెంకటేశ్వరరావు వెల్లడించారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం అవరణలో ఉన్న పాత ఎంపిడిఓ కార్యాలయం మర్మత్తులు చేసి అనంతరం కొత్త భవనంకు ప్రదిపాధనలు చేస్తామని అన్నారు. చీపురుపల్లి, విజయనగరం, ఒకొక్క కార్యాలయంకు 15మంది సిబ్బంది ఇస్తామని అన్నారు. వేలసవిలో నీటి ఎద్దుడి రాకుండా రేపటి నుంచి క్రాస్ ప్రోగ్రాం చేసి ఎక్కడి గ్రామాల వైజ్ ఎక్కడైనా నీటికి సమస్యలు వస్తే గుర్తించి వాటికి పరికరాలు అందజేస్తామని అన్నారు. 15ఫైనాన్స్ గ్రాంట్‌అందజేసామని అందజేసామని అన్నారు. 12శాతం తాగునీటికి మంజూరి చేస్తామని అన్నారు. సచివాలయ సిబ్బంది రేషనైజేషన్ చేస్తామని అన్నారు. 15సంవత్సరాలు అయిన ఆధార్‌కార్డులను అప్‌డేషన్ చేయంచుకొవాలని అన్నారు. డివిజన్‌లో 126సచివాలయాలు ఉన్నాయని అన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## నాల్గవ వారం తగ్గని జనం

మక్కువ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :



శంబర పోలమాంబ అమ్మవారి మారుజాతరకు పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారి దర్శనానికి వచ్చారు. నాలుగు వారాలు అయినప్పటికీ భక్తులు అమ్మవారి దర్శనానికి గత వారాల కంటే అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దర్శనానికి వచ్చిన యాత్రికులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కార్యనిర్వాహక అధికారి వి.వి. సూర్య నారాయణ క్యూలైన్లలో తగు ఏర్పాట్లను చేశారు. దేవాదాయశాఖ ఏర్పాటు చేసిన సౌకర్యాలు పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

## బారికబంద అక్రమణ

దత్తిరాజేరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మండలంలోని ఇంగిలాపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో గల సర్వే నెంబర్లు 179లో ఎకరా 68 సెంట్లు ప్రభుత్వ చెరువును విశాఖ జిల్లా పట్టణానికి చెందిన రాళ్ల బండి కిరణ్ కుమార్ అనే వ్యక్తి చెరువు చుట్టూ కంచితో పెన్సింగ్ వేసి ఆక్రమణకు గురైనట్లు గ్రామ సర్పంచ్ గర్భాపు విజయలక్ష్మి ఆమె భర్త శ్రీనివాసరావు గ్రామ రైతులు కిలపర్తి రామనాయుడు, నడుపూరు చిన్నప్పన్న, నడుపూరి ఆది నారాయణ, లెంక గురుమూర్తి, నెల్ల గణేష్, రాపాక అప్పలస్వామి వారితో పాటు మరో యాభై మంది సాగు రైతులందరూ పొలాల్లోకి వెళ్లనీయకుండా దారిలో గేటు వేశారని చెరువు చుట్టూ పెన్సెలింగ్ పెట్టి చెరువులోకి మా గ్రామ ప్రజలు గాని రైతులు పశువులను గొర్రెలు మేకలు కనీసం నీరు తాగడానికి దిగనీయకుండా పెన్సింగ్ వేశారన్నారు. చెరువు కింద సుమారు 150 ఎకరాలు భూమి ఉందని ఆ భూమికి వెళ్లడానికి రహదారి లేకుండా వేశారన్నారు. ఈ విషయాన్ని మంగళవారం తహాశీల్దార్ కార్యాలయానికి వెళ్ళి ఉప తహాశీల్దార్‌కి వినతి పత్రాని అందజేశామన్నారు. ఇప్పటికైనా అధికారులు అక్రమణకు గురైన చెరువును తొలగించి పొలానికి వెళ్ళడానికి రహదారిని ఇప్పిస్తారని కోరుతున్నారు.

## జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గుర్ల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



అంగన్వాడీ కార్యకర్తలంతా జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యం తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 120 రోజులు శిక్షణా కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం సమగ్ర శిక్ష, స్త్రీశిశు సంక్షేమశాఖ సమన్వయంతో నిర్వహణ జరుగుతుంది దీనిలో భాగంగా మండలంలోని గల అన్ని అంగన్వాడీ కేంద్రాలలో పని చేస్తున్న అంగన్వాడీ టీచర్స్‌కి ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు బాను ప్రకాష్, శ్రీనివాస్, సిడిపిఒ గురుమూర్తి, కామేష్, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం

చీపురుపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



చీపురుపల్లి మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం మహాదానం వంటిదని మంగళవారం నాడు అన్న ప్రసాద వితవరణ కార్యక్రమం నిర్వహించిన దాతలు నూరు నిర్మల పేర్కొన్నారు. స్థానిక వెంకటేశ్వనగర్‌కు చెందిన సూరి శాలిని, దిలిప్‌ల జన్మదిన సందర్భంగా మంగళవారం నాడు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు సహాయ కులకు ఉచితంగా అన్నదాన ప్రసాద కార్యరకమం అందజేశారు. ఈ కార్యక్రమంలో మోహనరావు మాస్టర్, సూరి రవి, తదతరులు పాల్గొన్నారు.

## బెదిరింపులతో జర్నలిస్టులను లొంగ తీసుకోలేరు

పాచిపెంట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



బెదిరింపులతో మక్కువ మండల టీడీపీ పార్టీ మండల అధ్యక్షుడు జి.వేణుగోపాల్‌నాయుడు జర్నలిస్టులను లోపర్చుకోలేరని సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు అన్నారు. దాడులు చేతకానితనం తప్ప మరకటి కాదు సమాజంలో సమస్యలను వెలికి తీసి అవినీతిని వెలికి తీసి ప్రజలను చైతన్యవంతం చేయడంలో చాలా కీలకపాత్ర వహిస్తున్న విలేకర్లపై తరచూ దాడులు జరగడం అమానుషమన్నారు. మంగళశారం మండల కేంద్రంలోని పాచిపెంటలో ఆయన మాట్లాడుతూ మక్కువ మండల విలేకరిపై రామారావుపై దాడి చేయడంతో పాటు చంపేస్తామని బెదిరించడం దుర్గార్గమైన చర్య అని పేర్కొన్నారు. వెంటనే వేణుగోపాల్‌నాయుడును అరెస్టు చేయాలని, వారిపైన చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉదృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు ఆటో కార్మిక సంఘ నాయకులు ఎ.శ్రీనివాసరావు, లంక తవుడు తదతరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు అప్రజాస్వామికం

మెరకముడిదాం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



జర్నలిస్టులపై దాడులు సరికాదని స్థానిక జర్నలిస్టు సంఘ నాయకులు అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం విలేకరిపై టిడిపి నాయకుడు దాడి చేయడాన్ని ఖండిస్తూ మంగళవారం మెరకముడిదాం పత్రికా విలేకర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక తహాశీల్దార్ అజురఫీ జాన్‌కు వినతి పత్రం అందజేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్మమంలో మెరకముడిదాం విలేకర్లు పాల్గొన్నారు.

## రీ సర్వే ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలి : సబ్ కలెక్టర్

బలిజిపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



రీసర్వే ప్ర క్రియను సక్రమంగా నిర్వహించాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సబల్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ అధికారులను ఆదేశించారు. బలిజిపేట మండలం శివరాంపురం గ్రామాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. రీ సర్వే ప్రక్రియలో ఎటువంటి తప్పిదాలకు తావులేకుండా పక్కాగా చేపట్టాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచనలు చేశారు. తొలుత రైతులకు రీసర్వేపై అవగాహన కల్పించారు. అనంతరం తహాశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సులు, గ్రామసభల్లో వచ్చిన సమస్యలపై అధికారులతో సమీక్షించారు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పద్ధతి ప్రకారం పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో తహాశీల్దార్‌కి కె.రత్నకుమార్, రెవెన్యూ సర్వే పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానజ్యోతి కార్యక్రమంపై అవగాహన

బొబ్బిలి, ఫిబ్రవరి18, ప్రభాతవార్త



ఐసిడిఎస్ ప్రోజెక్టుపరిధిలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలకు రెండు కేంద్రాలో శిక్షణ తరగతులు నిర్వహించారు. మంగళవారం స్థానిక పొట్టిశ్రీరాములు పాఠశాల, గొల్లపల్లి వేణుగోపాల పాఠశాలలో 5రోజులు పాటు శిక్షణ ఉంటుందని ప్రోజెక్టుఅధికారిణి విజయలక్ష్మి తెలియజేసారు. ఫ్రీస్కూల్ పౌండేషన్ మరియు న్యూమర్సీ కార్యక్రమంలో ఫ్రీస్కూల్ పిల్లుకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో నిర్వహిస్తునట్లు ఎంఇఒ గొట్టాపు వాసుదేవరావు తెలియజేసారు.

19-2-25 TERA PAGE 8.qxd:19-2-25 TERA PAGE 8.qxd 1/1/02 5:47 AM Page 1



# 'హరి హర వీరమల్లు'లో ఆకట్టుకుంటున్న నిధి అగర్వాల్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న "హరి హర వీరమల్లు" చిత్రంతో హీరోయిన్‌గా నటిస్తోంది నిధి అగర్వాల్. ఆమె ఫస్ట్ టైమ్ పవర్ స్టార్‌తో స్క్రీన్ షేర్ చేసుకుంటోంది. ఈ సినిమా నుంచి సెకండ్ సింగిల్ కొల్లగొట్టినాదిరో ఈ సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లో నిధి అగర్వాల్ బ్యూటిఫుల్ మేకోవర్ తో ఆకట్టుకుంటోంది. పాటలో లిరిక్స్ లాగే ఆడియెన్స్ మనసు కొల్లగొట్టేలా నిధి కనిపిస్తోంది. కొల్లగొట్టి నాదిరో పాట రిలీజ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ స్టిల్...నిధి అగర్వాల్ హరి హర వీరమల్లుకు వర్క్ చేసిన ఫస్ట్‌డే షూటింగ్ నుంచి తీసినది కావడం విశేషం. పవర్ స్టార్ తో వర్క్ చేయడం తన కెరీర్‌లో మర్చిపోలేని ఎక్స్‌పీరియన్స్ అని, ఈ సినిమాతో తాను పాన్ ఇండియా స్థాయి లో ప్రేక్షకులకు మరింతగా చేరువవుతానని నమ్మకంతో ఉంది నిధి అగర్వాల్. మార్చి 28న



రిలీజ్ అనౌన్స్‌మెంట్ చేశారు. ఈ నెల 24న ఈ పాట రిలీజ్ చేయబోతున్నారు. హరి హర వీరమల్లు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

# 'తకిట తధిమి తందాన' టీజర్ రిలీజ్

రెండు తెలుగు రాష్ట్రాలు, ఒవర్సీస్‌లో ఈ నెల 27న బ్రహ్మాండమైన విడుదల. తెలంగాణా రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ చేతుల మీదుగా "ఫస్ట్ లుక్ పోస్టర్" ఆవిష్కారం జరుపుకున్న వినూత్న యూత్ ఫుల్ ఎంటర్టైనర్ "తకిట తధిమి తందాన" చిత్రం తాజాగా భాజపా అగ్రనేత కేంద్రమంత్రి బండి



సంజయ్ చేతుల మీదుగా టీజర్ విడుదల జరుపుకుంది. యూత్‌తోపాటు, ఫ్యామిలీ ఆడియన్స్ ను అమితంగా ఆకట్టుకునేలా టీజర్ ఉందని ప్రశంసించిన బండి సంజయ్, "తకిట తధిమి తందాన" ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. "మర్డర్" ఫేమ్ ఘన ఆదిత్య కొత్తమ్మాయి ప్రియ జంటగా.. యువ ప్రతిభాశాలి రాజ్ లోహిత్ దర్శకత్వంలో ఎల్లో మ్యాంగో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై చందన్ కుమార్ కొప్పుల నిర్మించిన "తకిట తదిమి తందాన" చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని, ఈనెల 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం సినెటేరియా మీడియా వర్క్స్ ఆధ్వర్యంలో విడుదల కానుంది. ఈ చిత్రానికి పి.ఆర్.ఓ: ధీరజ్అప్పాజీ, సంగీతం: నరేన్ రెడ్డి, ఎడిటర్: హరి శంకర్, సినిమాటోగ్రఫీ: పి.ఎన్.అంజన్, లిరిక్స్: శ్రేష్ట, కోరైటర్: దిలీప్ అరుకొండ.




# 'మజాకా' రావులమ్మ సాంగ్ లైవ్ షూటింగ్

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్‌కి ట్రెమెండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ క్రియేటివ్ ప్రమోషన్స్‌తో ఆడియన్స్‌ని అలరించారు. షూటింగ్‌ని లైవ్ ద్వారా ప్రేక్షకులకు చూపించారు. షూటింగ్‌ని లైవ్‌లో ఇవ్వడం ఇదే తొలిసారి. లైవ్ షూటింగ్ ద్వారా సినీ ప్రేక్షకులు సరికొత్త అనుభూతిని అందించారు మజాకా మేకర్స్.



ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్‌లో హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఇంత దూరం వచ్చిన మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు. మేము క్రియేటివ్ గా ప్రమోషన్స్ చేయాలని భావించాం. కానీ ఇంత ఎండలో చాలా దూరం ప్రయాణం చేసి ఇక్కడకి వచ్చి మాకు సపోర్ట్ చేసినందుకు చాలా థాంక్ యూ. ఇది ఫస్ట్ ఎవర్ లైవ్ షూట్ ప్రెస్ మీట్ అని చెబుతుంటే నాకు చాలా సర్‌ప్రైజ్‌గా అనిపించింది. చాలా కొత్త ఎక్స్ పీరియన్స్ ఇది. వన్ మంత్‌గా డే అండ్ నైట్ షూటింగ్ చేస్తున్నాం. ఫెబ్రవరి 26న పెద్ద హిట్ కొడుతున్నామనే నమ్మకం వుంది. మీ అందరి సపోర్ట్ కావాలిఖిఅన్నారు. హీరోయిన్ రీతువర్మ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఇంత దూరం ప్రయాణం చేసిన వచ్చిన మీడియాకి థాంక్ యూ. ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశాం. మా డైరెక్టర్, ప్రొడ్యూసర్, రైటర్, టీం అంతా చాలా సపోర్ట్‌చేశారు. సందీప్ లవ్లీ కో స్టార్. సాంగ్స్‌ని ఆడియన్స్ థియేటర్స్‌లో చాలా ఎంజాయ్ చేస్తారు. మజాకాని థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేయాలని కోరుతున్నాను. థాంక్ యూ అన్నారు. దర్శకుడు త్రినాధరావు నక్కిన మాట్లాడుతూ, మజాకాలో ఇది సెకండ్ మాస్ సాంగ్. మూడు రోజుల క్రితం భారీ సెట్‌లో ఓ సాంగ్ చిత్రీకరించాం. సందీప్ కిషన్, రీతూ వర్మ ఇరగదీశారు. దాదాపు డెబ్బైమంది డ్యాన్సర్స్‌తో భారీ సెట్స్‌లో శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో సాంగ్ అద్భుతంగా షూట్ చేశాం. ఇప్పుడు కంప్లీట్ అవుట్ డోర్‌లో చేస్తున్న రావులమ్మ ఇంకో మాస్ సాంగ్. ఫుల్ ఫోక్ సాంగ్. థియేటర్స్‌లో దద్దరిల్లిపోతుంది. ఈసారి మళ్ళీ సీట్లు లేస్తాయి. ఇది ఫిక్స్. సినిమా రీరికార్డింగ్ చూసేశాను. ఎక్స్‌లెంట్‌గా వుంది. సందీప్ కిషన్ ఫ్యాన్స్ రెడీ అయిపోండి. మామూలుగా వుండదు అన్నారు. నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ, ఇది ఫస్ట్ టైం ఎవర్ లైవ్ షూట్. సినిమా కోసం అందరూ కష్టపడ్డారు. గత 25 రోజులుగా డే అండ్ నైట్ కష్టపడ్డారు. ఎంతో ఉత్సాహంతో మమ్మల్ని సపోర్ట్ చేయడానికి వచ్చిన మీడియాకి ధన్యవాదాలు. మా సినిమాకి మీ సపోర్ట్ చాలా అవసరం.

# 'సమంత' మ్యాజికల్ లుక్..

సినీ ప్రపంచంలో తన కంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సమంత రూత్ ప్రభు, తన అందం, అభినయం, స్టైల్‌తో ఎప్పటికప్పుడు ట్రెండింగ్‌లో నిలుస్తూనే ఉంటారు. సినిమాల్లో నటనలో తనదైన మార్క్ చూపించిన సమంత, ఫ్యాషన్ ప్రపంచంలో కూడా ఒక స్టైల్ ఐకాన్‌గా మారి పోయారు. ఇటీవల ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటోషూట్ స్టిల్స్ మరోసారి అభిమానులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. వైట్ అండ్ బ్లూ కలర్ డ్రెస్‌లో ఆమె స్టన్నింగ్ లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ ఫోటోల్లో సమంత ఒక వైట్ స్లీవ్‌లెస్ టాప్, బ్లూ షేడ్స్‌తో మిక్స్ అయిన ఫ్లోయింగ్ స్కర్ట్‌లో కనిపిస్తోంది. ఆమె స్టైల్‌ను మరింత హైలైట్ చేస్తూ ఉన్న ఈ డ్రెస్, సింప్లిసిటీకి,



క్లాసీ లుక్‌కి ఒక మంచి ఉదాహరణ. హై ఫ్యాషన్ అవుట్‌ఫిట్‌లో కూడా సమంత తన నేచురల్ బ్యూటీని కాపాడుకోవడం విశేషం. మెసీ హెయిర్, మృదువైన మేకప్, సాఫ్ట్ టోన్ లిప్ కలర్ ఆమె లుక్‌కు మరింత అందం తెచ్చాయి. ఈ ఫోటోషూట్‌లో సమంత ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్‌కు ప్రత్యేక ఆకర్షణ ఉంది. స్టిల్‌లో కనిపించే ఆమె నడక, గౌనులో ఉండే స్వభావిక మోషన్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంది. ఆమె క్యాప్షన్‌లో సెలీనా గోమెజ్ సాంగ్ లిరిక్స్‌ను జత చేయడం అభిమానుల్లో మరో ఆసక్తికరమైన చర్చకు దారి తీసింది. ఫ్యాన్స్ ఈ ఫోటోలను చూసి "క్లాసీ అండ్ ఎలిగెంట్" అంటూ కామెంట్స్ పెడుతున్నారు. కొంతమంది ఆమె గ్లామర్ వేరే లెవల్‌కి వెళ్లిపోయిందని అంటుంటే, మరికొందరు సమంత ఎప్పుడూ ట్రెండ్స్‌ను ముందే ఫాలో అవుతుందని ప్రశంసిస్తున్నారు. ప్రస్తుతం సమంత తన ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునే దిశగా ప్రయాణం కొనసాగిస్తూనే, కొన్ని ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్స్‌ను అంగీకరించినట్లు టాక్. మరోవైపు, ఓ వెబ్ సిరీస్‌తో బిజీగా ఉన్నారు. టాలీవుడ్‌లోనూ ఆమె తిరిగి సినిమాల్లో కనిపించే అవకాశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. కానీ ఎలాంటి సినిమా ఎనౌన్స్‌మెంట్స్ లేకున్నా, సమంత తన ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌తో మాత్రం ట్రెండింగ్‌లోనే కొనసాగుతోంది.

# సూట్‌లో అదిరిపోయిన 'రుహాని'

అందాల ముద్దుగుమ్మ రుహాని శర్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. మొదటి సినిమాతోనే మంచి హిట్ తన ఖాతాలో వేసుకున్న ఈ బ్యూటీ, తర్వాత పలు సినిమాలు చేస్తూ ఆడియన్స్‌ను ఆకట్టుకుంది. దీంతో ఈ ముద్దుగుమ్మకు టాలీవుడ్‌లో అమాంతం క్రేజ్ పెరిగిందని చెప్పవచ్చు. చిలసౌ సినిమాతో తెలుగు వెండి తెరకు పరిచయమైన బ్యూటీ రుహానీ. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా సరే ఫిదా అవ్వాల్సిందే. ఒక్క సినిమాతో ఏ హీరోయిన్ సంపాదించుకోని క్రేజ్ ఈ ముద్దుగుమ్మ సంపాదించుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు, అందానికి తెలుగు అభిమానులు ఫిదా అయి పోయారనే చెప్పాలి. చిలసౌ సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన బ్యూటీ రుహానీ. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా సరే ఫిదా అవ్వాల్సిందే. ఒక్క సినిమాతో ఏ హీరోయిన్ సంపాదించుకోని క్రేజ్ ఈ ముద్దుగుమ్మ సంపాదించుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు, అందానికి తెలుగు అభిమానులు ఫిదా అయి పోయారనే చెప్పాలి. ఈ సినిమా తర్వాత రుహానీ పలు సినిమాల్లో నటించినప్పటికీ అంత క్రేజ్ రాలేదు. దీని తర్వాత హిట్, సైంధవ్, అపరేషన్ వాలెంటైన్, శ్రీరంగ నీతులు వం టి పలు సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ సినిమా తర్వాత రుహానీ పలు సినిమాల్లో నటించినప్పటికీ అంత క్రేజ్ రాలేదు. దీని తర్వాత హిట్, సైంధవ్, అపరేషన్ వాలెంటైన్, శ్రీరంగ నీతులు వంటి పలు సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించింది. ఇక గతంతో పోలిస్తే ఈ అమ్మ డుకు ఇప్పుడు అంతగా అవకాశాలు ఏం రావడం లేదనే చెప్పాలి. దీంతో సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ అయి పోయింది ఈ ముద్దుగుమ్మ. ఎప్పటికప్పుడు వరస ఫొటో షూట్స్‌తో కుర్రకారు మనసు దోచుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ, సూట్‌లో యూత్‌ను ఆకట్టుకుంటుంది. హెయిర్ లీవ్ చేసి, విత్ అవుట్ ఇన్నర్‌లో సూట్ ధరించి తన అందంతో మాయచేసింది. ఇందులో ఈ రుహానీ అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. ఎప్పటికప్పుడు వరస ఫొటో షూట్స్‌తో కుర్రకారు మనసు దోచుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ, సూట్‌లో యూత్‌ను ఆకట్టుకుంటుంది. హెయిర్ లీవ్ చేసి, విత్ అవుట్ ఇన్నర్‌లో సూట్ ధరించి తన అందంతో మాయచేసింది. ఇందులో ఈ



రుహానీ అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సింది. ఇక తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఈ ఫొటోలు ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# టాలీవుడ్‌లో ప్రీతి ముకుంద హావా..

ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలలో తన కెరీర్‌ను ప్రారంభించింది. ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్‌లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆ తర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్‌గా మారింది. 'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. టాలీవుడ్‌ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. అలా టాలీవుడ్‌కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ఇప్పుడు కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుంద మంచు విష్ణు హీరోగా నటిస్తున్న కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. ఇప్పుడు కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతిముకుంద మంచు విష్ణు హీరోగా నటిస్తున్న కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలలో తన కెరీర్ ను ప్రారంభించింది.ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్‌లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్‌గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశం సలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్‌గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందు కుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈఅమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతోకుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది.



# గజిని దర్శకుడి దశ తిరిగినట్టే

పదమూడు సంవత్సరాల క్రితం 2012లో వచ్చిన గజిని సూర్య కెరీర్ ని గొప్ప మలుపు తిప్పడమే కాక దర్శకుడు ఏఆర్ మురుగదాస్ పేరు జాతీయ స్థాయికి తీసుకెళ్లింది. అమీర్ ఖాన్ వెంటపడి మరీ ఆయనతోనే రీమేక్ చేసి వంద కోట్ల గ్రాసర్ సాధించాడంటే చిన్న విషయం కాదు. ఆ తర్వాత తుపాకీ, కత్తి మాత్రమే మురుగదాస్ స్థాయిలో కంటెంట్ ఉన్న సినిమాలు. సర్కార్ నుంచి పూర్తి ట్రాక్ తప్పేశారు. స్పైడర్ దారుణంగా నిరాశపరచగా దర్బార్ రజనీకాంత్ రేంజులో ఆడలేకపోయింది. అయినా సరే కండల వీరుడు సల్మాన్ ఖాన్ కథను నమ్మి సికందర్ ఛాన్స్ ఇచ్చాడు.



రంజాన్ విడుదల లక్ష్యంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఇదింకా థియేటర్లకు రాకుండా మురుగదాస్ శివ కార్తికేయన్ కలయికలో రూపొందుతున్న మదరాసి టీజర్ వచ్చేసింది. విజువల్స్ చూస్తే తుపాకీ నాటి వింటేజ్ నెస్ కనిపిస్తోంది. యాక్షన్ బ్లాక్స్, టెర్రరిజం మాఫియా బ్యాక్ డ్రాప్ వగైరాలతో మరోసారి స్క్రీన్ ప్లే మేజిక్ చేసేలా కనిపిస్తున్నాడు. ఎప్పటిలాగే అనిరుధ్ రవిచందర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మాంచి ఎలివేషన్ ఇచ్చింది. నిజానికిది అమరన్ కన్నా ముందు కమిటైన సినిమా. మొదలుపెట్టాక సల్మాన్ నుంచి పిలుపు రావడంతో దాస్ అటువైపు వెళ్లారు. ఇప్పుడు మదరాసి మీద ఫోకస్ పెడుతున్నారు. చూస్తుంటే సీనియర్ దర్శకుడి మాములు స్పీడ్‌గా లేదు. ఇవి కనక హిట్ అయితే మురుగదాస్ పూర్తి ఫామ్‌లోకి వచ్చేసినట్టే. తిరిగి స్టార్ హీరోలతో కాంబోలు కుదురుతాయి. కొన్నేళ్లుగా టయర్ 1 స్టార్ హీరోలు ఈయన్ని దూరంగా ఉంచుతున్నారు. పుష్ప టైంలోనే అల్లు అర్జున్ కలయికలో ఒక భారీ చిత్రం తీయాలని జ్ఞానవేల్ రాజా అనుకు న్నారు కానీ సాధ్యపడలేదు. తర్వాత తమిళ తెలుగు హీరోలను మురుగదాస్ కలిసినా లాభం లేక పోయింది. ఇప్పుడు సరైన టైం వచ్చింది. సికందర్, మదరాసి కనక వర్కౌట్ అయితే డిమాండ్ అమాంతం పెరుగుతుంది. కథలకు లోటు లేకుండా బోలెడు సిద్ధం చేసి పెట్టుకున్న దాస్ ఈ రెండు సినిమాల మీద మీద బోలెడు నమ్మకంతో ఉన్నారు.

# ఎస్వీసీ 59వ చిత్రానికి ఆడిషన్స్ షురూ

స్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌లో మరో క్రేజీ మూవీలో నటిస్తున్నారు. సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాజా వారు రాణి గారు సినిమాతో ప్రతిభా వంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న రవి కిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్వీసీ సంస్థలో వస్తున్న 59వ చిత్రమిది. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంతో భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రూపొందనుంది. ఈ సినిమా నుంచి ఆడిషన్స్ అనౌన్స్‌మెంట్ చేశారు. 2565 ఏళ్ల వయసున్న మేల్, 2560 ఏళ్ల వయసు గల ఫీమేల్ ఆర్టిస్టులు, నటనలో ఆసక్తి గల 514ఏళ్ల బాయ్స్, 512ఏళ్ల గర్ల్స్ ఈ ఆడిషన్స్‌లో పాల్గొనవచ్చు. కాకినాడ హోటల్ శ్రీవత్సలో ఈనెల 15, రాజమండ్రి హోటల్ సూర్యలో ఈనెల 17న, భీమవరం హోటల్ గ్రాండ్ లీల కృష్ణలో ఈనెల 19న ఈ ఆడిషన్స్ నిర్వహిస్తున్నారు. ఔత్సాహిక నటీనటులకు ఇదొకగొప్ప అవకాశంగా చెప్పవచ్చు.



19-2pg10-f.qxd:19-2pg10-f.qxd 1/1/02 5:49 AM Page 1





### రంజీ ట్రోఫీ: తొలి ఇన్నింగ్స్‌లో

# విదర్భ 383 రన్స్

### 365 రన్స్ వెనుకబడిన ముంబయి

**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీలో విదర్భతో జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌లో ముంబై 365 పరుగులు వెనుకబడి ఉంది. విదర్భ భారత స్టార్ ఆల్‌రౌండర్ శివమ్ దూబే ఈ మ్యాచ్‌లో చెలరేగిపోయాడు. విదర్భతో జరుగుతున్న మ్యాచ్‌లో ముంబై తరపున దూబే 5వికెట్ల ప్రదర్శనతోమెరిశాడు. దూబే ధాటికి విదర్భ తొలిఇన్నింగ్స్ లో 383 పరుగులకు ఆలౌటైంది. ఓవర్‌నైట్ స్కోర్ 308/5 వద్ద రెండో రోజు ఆటను ప్రారంభించిన విదర్భ మరో 75పరుగులు మాత్రమే జోడించి మిగతా 5 వికెట్లు కోల్పోయింది. తొలిరోజు ఆటలో 2 వికెట్లు తీసిన దూబే రెండో రోజు చెలరేగిపోయి మరో 3 వికెట్లు తీశాడు. ఈ మ్యాచ్లో దూబే పార్థ్ రేఖడే, కీలకమైన కరుణ్ నాయర్, హర్ష్ దూబే, భూటే, యశ్ ఠాకూర్ వికెట్లు తీశాడు. ముంబై బౌలర్లలో షమ్స్ ములానీ, రాయ్‌స్టన్ డయాస్ తలో 2, శార్దూల్ ఠాకూర్ 1 వికెట్ తీశారు. విదర్భ ఇన్నింగ్స్ లో ధృవ్ షోరే (74), దనిశ్ మాలేవార్ (79), యశ్ రాథోడ్ (54) అర్ధ సెంచరీలతో రాణించగా, కరుణ్ నాయర్ (45), కెప్టెన్ అక్షయ్ వాడ్కర్ (34) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. అథర్వ తైడే4, పార్థ్ రేఖడే 23, హర్ష్ దూబే 18, భూటే 11, యశ్ ఠాకూర్ 3 పరుగులు చేసి ఔట్ కాగా, దర్శన్ నల్కండే 12 పరుగులతో అజేయంగా నిలిచాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ముంబై 18 పరుగుల వద్దే తొలి వికెట్ కోల్పోయింది. దర్శన్ నల్కండే బౌలింగ్‌లో దనిశ్ మలేవార్‌కు క్యాచ్ ఇచ్చి ఆయుశ్ మాత్రే (9) ఔటయ్యాడు. ప్రస్తుతం ఆకాశ్ ఆనంద్ (7), సిద్దేశ్ లాడ్ (0) క్రీజ్లో ఉన్నారు. విదర్భ తొలి ఇన్నింగ్స్ స్కోర్‌కు ముంబై ఇంకా 365 పరుగులు వెనుకపడి ఉంది.

## ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా రాహుల్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ తమ జట్టుకు కొత్త సారథిని నియమించనుంది. తాజా సమాచారం ప్రకారం, భారత క్రికెట్ జట్టు వికెట్‌కీపర్, బ్యాట్స్‌మన్ అయిన కేఎల్ రాహుల్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా ఎంచుకోనుంది. ఇప్పటి వరకు, రాహుల్ లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకునాయకత్వం వహించాడు. అయితే 2025 ఐపీఎల్ మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ రాహుల్‌ను రూ. 14 కోట్లకు కొనుగోలు చేసింది. రాహుల్‌కు ఐపీఎల్‌లో విశేష అనుభవం ఉంది. 2013లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతోతన ఐపీఎల్ ప్రయాణాన్ని ప్రారంభించిన రాహుల్, సన్‌రైజర్స్ హైదరాబాద్,కింగ్స్ ఎలెవన్ పంజాబ్ (ప్రస్తుతం పంజాబ్ కింగ్స్), లక్నో సూపర్ జెయింట్స్ వంటి జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. 2022 సీజన్‌లో లక్నో జట్టుకు కెప్టెన్‌గా నియమితులైన రాహుల్, 3సీజన్లపాటు ఆ జట్టుకు నాయకత్వం వహించాడు. 2025 సీజన్‌కు ముందు, లక్నో సూపర్ జెయింట్స్ జట్టు రిషభ్ పంత్‌ను కెప్టెన్‌గా నియమించుకుంది, దీంతో రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో చేరాడు. రాహుల్ మిడిల్ ఆర్డర్ బ్యాటింగ్‌ను మెరుగుపరచే అవకాశం ఉంది. అతని స్థిరత, క్లాస్ బ్యాటింగ్ శైలి జట్టుకు చాలా బలాన్ని అందించగలదు. ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్: అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, ట్రిస్టన్ స్టబ్స్, అభిషేక్ పోరెల్, మిచెల్ స్టార్క్, రీలి రాహుల్, హ్యారీ బ్రూక్, జేక్ ఫ్రేజర్‌మెక్‌గుర్క్, గి. నటరాజన్, కరుణ్ నాయర్, సమీర్ రిజ్వి, అశుతోష్ శర్మ, మోహిత్ శర్మ, ఫాఫ్ డు ప్లెసిస్, ముఖేష్ కుమార్, దర్శన్ నల్కాండే, విప్రజ్ నిగమ్, దుష్మంత చమీర, డోనోవన్ ఫెర్రేరా, అజయ్ మండల్, మన్వంత్ కుమార్, త్రిపురాన విజయ్, మాధవ్ తివారీ.

# నేటి నుండి ఛాంపియన్స్ ట్రోఫీ



### భారత్‌కు గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లే కీలకం

### పాకిస్థాన్, న్యూజిలాండ్‌తోనే అగ్ని పరీక్ష

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మకమైన ఛాంపియన్స్ ట్రోఫీకి సర్వం సిద్ధమైంది. ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్ క్లీన్‌స్వీప్ చేసిన టీమ్‌ఇండియా ఈ నెల 19 నుంచి జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం సన్నద్ధమవుతోంది. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో 8 జట్లు పోటీపడుతున్నాయి. ఈ సారి వన్డే ఫార్మాట్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. టీమ్‌ఇండియా మ్యాచులన్నీ దుబాయ్ లోనే జరగనున్నాయి.

ఇక గ్రూపు దశ మ్యాచ్‌లే భారత్‌కు కీలకం కానుంది. ఈ ట్రోఫీకి ఆతిథ్యం ఇస్తున్న డిఫెండింగ్ ఛాంపియన్ పాకిస్థాన్, తాజాగా ముక్కోణపు సిరీస్‌ను సొంతం చేసుకున్న న్యూజిలాండ్, సంచలనాలు సృష్టించే బంగ్లాదేశ్‌తో గ్రూప్ దశలో భారత్ తలపడనుంది. ముఖ్యంగా పాకిస్థాన్, న్యూజిలాండ్ నుంచి టీమ్‌ఇండియాకు పెద్ద అగ్ని పరీక్షే. గ్రూప్ దశలో టాప్2లో నిలిచే జట్లే సెమీస్‌కు అర్హత సాధించనున్న నేపథ్యంలో ప్రతీ మ్యాచ్ కూడా భారత్ జట్టుకు కీలకంగా మారింది. గ్రూప్ ఎ లో భారత్, పాకిస్థాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ ఉన్నాయి. గ్రూప్ ఎ లో భారత్ మూడు మ్యాచ్‌లు ఆడనుంది. టాప్2 జట్లు సెమీస్‌కు చేరుకుంటాయి. గ్రూప్ దశలో ఒక్క మ్యాచ్ ఓడినా సెమీస్ అవకాశాలు సంక్లిష్టంగా మారతాయి. ఏ మాత్రం భారీ ఓటమి ఎదురైనా సరే ఇంటి ముఖం పట్టాల్సిందే. ఈనట్రోఫీలో సెమీస్‌కు చేదాలంటే భారత్ మూడు మ్యాచుల్లోనూ గెలవాలి. ఏమాత్రం ఒక్క ఓడినా ఇతర జట్లు ఆడే మ్యాచ్‌ల ఫలితాలపై ఆధారపడాల్సి వస్తుంది. గ్రూప్ స్టేజ్‌ను దాటడం కష్టమవుతుంది. కాగా గ్రూప్ ఎ లో భారత్ తొలి మ్యాచ్ 20న బంగ్లాదేశ్‌తో ఆడనుంది. 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత ఆడిన 12 వన్డేల్లో కేవలం 4 మ్యాచ్‌లనే బంగ్లాదేశ్ నెగ్గింది. 2007 వన్డే ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియాకు బంగ్లా షాకిచ్చింది. అయితే బంగ్లా క్రికెటర్లకు 50 ఓవర్ల క్రికెట్ ప్రాక్టీస్ కూడా లేదు. వీరంతా నేరుగా బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ నుంచి వచ్చారు.

కెప్టెన్ షాంటోతో పాటు, మహ్మదుల్లా, ముష్ఫికర్ రహీం, ముస్తాఫిజుర్‌పైనే బంగ్లా ఎక్కువగా ఆధారపడి ఉంది. దీంతో బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో భారీ విజయం సాధించి సెమీస్ అవకాశాలు మెరుగుపర్చుకోవాలని భారత్ భావిస్తోంది. ఇక 23న దుబాయ్ వేదికగా దాయాదులు తలపడనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్‌గా పాకిస్థాన్ బరిలోకి దిగుతోంది. 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారత్‌పైనే పాక్ విజయం సాధించి టైటిల్‌ను నెగ్గింది. ఆ మ్యాచ్ ఓటమికి ఇప్పుడు ప్రతీకారం తీర్చుకోవాలని భారత్ పట్టుదలతో ఉంది. కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్, సల్మాన్ అఘా మంచి ఫామ్‌లో ఉండటం పాక్‌కు కలిసొచ్చే అంశం. స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్ పరుగులు చేయడంలో ఇబ్బంది పడుతున్నాడు. ఫామ్‌లో ఉన్న యువ సంచలనం సయీమ్ అయుబ్ గాయం కారణంగా వైదొలగడం పాక్‌కు నష్టమే. పాక్ పేస్ త్రయం షహీన్, రవూఫ్, నసీమ్ భారత్‌పై అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు ఎదురు చూస్తున్నారు. మరోపక్క భారత్‌కు న్యూజిలాండ్ నుంచి కఠిన సవాల్ తప్పదు. ఆ జట్టులోని ప్రధాన బ్యాటర్లు డేవన్ కాన్వే, టామ్ లేథమ్, కేన్ విలియమ్సన్, డారిల్ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్ మంచి ఫామ్‌లో ఉన్నారు. అయితే, ప్రధాన పేసర్లు టిమ్ సౌథీ, ట్రెంట్ బౌల్ట్, లాకీ ఫెర్గూసన్ లేకుండానే ఆడనున్న నేపథ్యంలో న్యూజిలాండ్ పేస్ విభాగం కాస్త బలహీనంగానే ఉంది. కివీస్ బౌలింగ్‌తో పోలిస్తే బ్యాటింగ్ బలంగా ఉంది.

### పింక్ లేడీస్ కప్ ఫుట్‌బాల్ టోర్నీకి..

## భారత్ జట్టు ఖరారు

### తెలంగాణ అమ్మాయికి చోటు

**న్యూఢిల్లీ:** నాలుగు దేశాలు పాల్గొనే పింక్ లేడీస్ కప్ అంతర్జాతీయ మహిళల ఫుట్‌బాల్ టోర్నమెంట్ కోసం భారత జట్టును ప్రటించారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని షార్జాలో ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు ఈ టోర్నీ జరుగుతుంది. 23 మంది సభ్యులతో కూడిన భారత జట్టులో తెలంగాణ అమ్మాయి, నిజామాబాద్ జిల్లాకు చెందిన



గుగులోత్ సౌమ్య చోటు సంపాదించింది. 7 నుంచి అనంతపురంలో శిక్షణ శిబిరంలో పాల్గొంటున్న భారత జట్టు మంగళవారం యూఏఈకి బయలుదేరివెళ్లింది. భారత జట్టు తమ తొలి మ్యాచ్‌ను ఈనెల 20న జోర్డాన్‌తోను, రెండో మ్యాచ్‌ను 23న రష్యాతో, మూడో మ్యాచ్ 26న దక్షిణకొరియా జట్టుతో ఆడుతుంది. ఈ ఏడాది మే-జూన్‌లో జరిగేఆసియా కప్-2027 క్వాలిఫయర్స్ టోర్నీకి సన్నాహాల్లో భాగంగా పింక్ లేడీస్ కప్‌లో భారత జట్టు బరిలోకి దిగుతోంది. పింక్ లేడీస్ కప్ టోర్నీ ద్వారా భారత క్రీడాకారిణులకు తమ సామర్థ్యమేంటో తెలుస్తుంది. కాగా రష్యాతో పోలిస్తే దక్షిణ కొరియా జట్టు పూర్తి భిన్నంగా ఉంటుంది. రష్యా శైలితో పోలిస్తే కొరియా ఆటలో చాలా వేగం ఉంటుంది. ఈ జట్ల బలా బలాలను పరిగణనలోకి తీసుకుని భారత జట్టు రెండు రకాలుగా వ్యూహాలు రచించి ఆడాల్సి ఉంటుంది. ఇక ఈ పింక్ లేడీస్ కప్‌లో తలపడే భారత మహిళల ఫుట్‌బాల్ జట్టులో ఎలాంగ్‌బమ్ పంథోయ్ చాను, పాయల్ బసుదె, శ్రేయా హుడా (గోల్కీపర్లు), అరుణ బాగ్, కిరన్ పిస్దా, మార్టినా థోక్‌చోమ్, నిర్మలా దేవి ఫాన్‌జుబమ్, పూర్ణిమ కుమారి, సంజు, సిల్కి దేవి హెమమ్, స్వీటీ దేవి ఎన్‌గాంగ్బమ్ (డిఫెండర్లు), బబీనా దేవి లిషామ్, గ్రేస్ డాంగ్మె, మోసుమి ముర్ము, ప్రియదర్శిని సెల్లాదురై, ప్రియాంక దేవి నోరెమ్, రత్నబాల దేవి నోంగ్మైథెమ్ (మిడ్ ఫీల్డర్లు), కరిష్మా పురుషోత్తమ్, లిండా కోమ్ సెర్టో, మనీషా, రేణు, సంధ్య రంగనాథన్, సౌమ్య గుగులోత్ (ఫార్వర్డ్స్) ఉన్నారు.



### మహిళల ప్రీమియర్ లీగ్‌లో దూసుకుపోతున్న

# రాయల్ ఛాలెంజర్స్

### రాణించిన స్మృతి, రేణుక

**8 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌పై గెలుపు**

**ఢిల్లీ:** ఉమెన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) టి20 క్రికెట్ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు దూసుకుపోతోంది. టోర్నీ తొలి పోరులో గుజరాత్ జెయింట్స్‌ను అలవోకగా ఓడించిన బెంగళూరు టీమ్ వరుసగా రెండో విజయాన్ని అందుకుంది. వడోదరలో ఏకపక్షంగా సాగిన పోరులో గత ఏడాది రన్నరప్ ఢిల్లీ క్యాపిటల్స్‌ను చిత్తు చేసింది. ముందుగా పదునైన బౌలింగ్‌తో ప్రత్యర్థిని కట్టడి చేసిన రాయల్ ఛాలెంజర్స్ ఆ తర్వాత స్మృతి వ్యాట్ దూకుడైన బ్యాటింగ్‌తో మరో 22 బంతులు మిగిలి ఉండగానే గెలుపు పూర్తి చేసుకుంది. దీంతో ఈ మ్యాచ్‌లో బెంగళూరు 8 వికెట్ల తేడాతో ఢిల్లీపై గెలిచింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ 19.3 ఓవర్లలో 141 పరుగులకే ఆలౌటైంది. జెమీమా రోడ్రిగ్స్ (22 బంతుల్లో 34; 4 ఫోర్లు, 2 సిక్సు) టాప్ స్కోరర్‌గా నిలవగా, సారా బ్రైస్ (19 బంతుల్లో 23; 2 ఫోర్లు) కాస్త పోరాడింది. మిగతా బ్యాటర్లంతా విఫలం కావడంతో జట్టు తక్కువ స్కోరుకే పరిమితమైంది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ రేణుకా సింగ్ (3/23), జార్జియా వేర్‌హామ్ చెరో 3 వికెట్లు పడగొట్టగా గార్త్, బిష్త్ చెరో 2 వికెట్లు తీశారు. అనంతరం బెంగళూరు 16.2 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 146 పరుగులు చేసింది. స్మృతి మంధాన (47 బంతుల్లో 81; 10 ఫోర్లు, 3 సిక్స్‌లు), డానీ వ్యాట్ (33 బంతుల్లో 42; 7 ఫోర్లు) తొలి వికెట్‌కు 65 బంతుల్లోనే 107 పరుగులు జోడించి జట్టు విజయాన్ని సునాయాసం చేశారు. స్కోరు వివరాలు చూస్తే ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్‌లో లానింగ్ (సి) పెరీ(బి) గార్త్ 17; షఫాలీ (సి) స్మృతి (బి) రేణుక 0; జెమీమా (స్టంప్డ్) రిచా (బి) వేర్హామ్ 34; నెదర్లాండ్ (సి) స్మృతి (బి) రేణుక 19; కాప్ (సి) వ్యాట్ (బి) బిష్త్ 12; జొనాసెన్ (సి) కనిక (బి) బిష్త్ 1; బ్రైస్ బ్రై (స్టంప్డ్) రిచా (బి) వేర్హామ్ 23; శిఖా (సి) బిష్త్ (బి) రేణుక 14; రాధ (సి అండ్ బి) వేర్హామ్ 0; అరుంధతి రెడ్డి (సి) పెరీ (బి) గార్త్ 4; మిన్ను మణి (నాటౌట్) 4; ఎక్ట్రాలు 12; మొత్తం (19.3 ఓవర్లలో ఆలౌట్) 141. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్‌లో స్మృతి (సి) అరుంధతి (బి) శిఖా 81; డానీ వ్యాట్ (సి) జెమీమా (బి) అరుంధతి 42; ఎలీస్ పెరీ(నాటౌట్) 7; రిచా (నాటౌట్) 11; ఎక్స్ట్రాలు 5; మొత్తం (16.2 ఓవర్లలో 2 వికెట్లకు) 142 పరుగులుగా ఉంది.

# వాణిజ్యం

# బంగారం దిగుమతులు పైపైకి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** జనవరిలో దేశంలో బంగారం దిగుమతులు 40.79శాతం పెరిగి 2.68 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. దేశీయ డిమాండ్ పెరగడం వల్ల బంగారం దిగుమతులు పెరిగాయి. ఈ సమాచారం వాణిజ్య మంత్రిత్వ శాఖ డేటా నుంచి అందింది. ఒక సంవత్సరం క్రితం జనవరి 2024లో బంగారం దిగుమతులు 1.9బిలియన్ డాలర్లు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-జనవరి కాలంలో బంగారం దిగుమతులు 32శాతం పెరిగి 50 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇది 37.85 బిలియన్ డాలర్లుగా ఉంది. దిగుమతుల పెరుగుదల ఈ విలువైన లోహాన్ని సురక్షితమైన ఆస్తిగా పెట్టుబడి దారుల బలమైన విశ్వాసాన్ని కూడా సూచిస్తుంది. ప్రపంచ అనిశ్చితుల కారణంగా పెట్టుబడులను వైవిధ్య పరచడానికి బంగారంలో పెట్టుబడి పెట్టడం, బ్యాంకుల నుంచి డిమాండ్, కస్టమ్ డ్యూటీ తగ్గింపు ఇతర కారణాలు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ యేడాది ఇప్పటి వరకు బంగారం ధర 11శాతం పెరిగి 10గ్రాములకు రూ.88,200కి చేరుకుంది. 2023-24లో భారత దేశ బంగారం దిగుమతులు 30శాతం పెరిగి 45.54బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. బంగారం దిగుమతులు దేశ కరెంట్ లోటుపై ప్రభావం చూపుతాయి. బంగారం దిగుమతులలో స్విట్జర్లాండ్ అతిపెద్ద వనరుగా ఉంది. దీని వాటా దాదాపు 40శాతం. దీని తర్వాత యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (16శాతం కంటే ఎక్కువ), దక్షిణాఫ్రికా (సుమారు 10శాతం) ఉన్నాయి. దేశ మొత్తం దిగుమతుల్లో ఈ విలువైన లోహం వాటా ఐదు శాతం కంటే ఎక్కువ. బంగారం దిగుమతుల పెరుగుదల జనవరిలో దేశ వాణిజ్య లోటు (దిగుమతులు, ఎగుమతుల మధ్య వ్యత్యాసం) 23 బిలియన్ డాలర్లకు చేరుకుంది. చైనా తర్వాత భారతదేశం ప్రపంచంలో రెండవ అతిపెద్ద బంగారం వినియోగదారు దేశం. దిగుమతులు ప్రధానంగా ఆభరణాల పరిశ్రమ అవసరాల కోసమే. గత నెలలో రత్నాలు, ఆభరణాల ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన 15.95శాతం పెరిగి దాదాపు 3 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. జనవరిలో దేశంలో వెండి దిగుమతులు 82.84 శాతం పెరిగి 883.2 మిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.



## ఇన్ఫోసిస్‌పై కాగ్నిజెంట్ ధ్వజం


**ముంబై, ఫిబ్రవరి 18:** ప్రముఖ ఐటిదిగ్గజ సంస్థలైన కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్‌ల మధ్య పోరు కొనసాగుతోంది. యుఎస్‌లో ఓ దావాపై ఈ ఇరు సంస్థలు గత కొంతకాలంగా పోరాడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇన్ఫోసిస్‌పై కాగ్నిజెంట్ పెద్ద ఎత్తున ఆరోపణలు చేసినట్లు తెలుస్తోంది. తమ హెల్త్ కేర్ సాఫ్ట్‌వేర్ ట్రెజెట్టో నుంచి వాణిజ్య రహస్యాలని ఇన్ఫీ దొంగిలించిందని విమర్శించింది. ఈ విషయాన్ని ఉటంకిస్తూ కొన్ని కథనాలు వెలువడ్డాయి. నాన్ డిస్‌క్లోజర్ అండ్ యాక్సెస్ అగ్రిమెంట్ ద్వారా ట్రెజెట్టో వాణిజ్య రహస్యాలను దుర్వినియోగం చేస్తూ ఇన్ఫోసిస్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిందంటూ కాగ్నిజెంట్ ఆరోపించింది. అంతేకాదు, ఈ విషయంపై ఆడిట్ చేసేందుకు ఆ కంపెనీ నిరాకరించిందని కాగ్నిజెంట్ తెలిపింది. హెల్త్ కేర్ సాఫ్ట్‌వేర్ ట్రెజెట్టో నుంచి వాణిజ్య రహస్యాలను ఇన్ఫోసిస్ దొంగిలించిందని ఆరోపించిన కాగ్నిజెంట్ 2024 ఆగస్టులో అమెరికా కోర్టులో దావా వేసింది. ఈ ఆరోపణల్ని ఇన్ఫోసిస్ తిరస్కరించింది. కాగ్నిజెంట్ హెల్త్‌కేర్ సొల్యూషన్స్ బహిరంగంగా ఉన్నాయని తెలిపింది. అంతేకాకుండా ప్రస్తుతం కాగ్నిజెంట్‌లో ఉన్న రవికుమార్, తమవద్ద పనిచేసిన సమయంలో హెల్త్‌కేర్ సాఫ్ట్‌వేర్ విడుదల చేయడాన్ని ఆలస్యం చేశారని




ఇన్ఫోసిస్ ప్రత్యారోపణలు చేసింది. కాగ్నిజెంట్‌లో ఉద్యోగం కోసం ఆయన చర్చలు జరిపారని పేర్కొంది. ఇన్ఫోసిస్ అధ్యక్షుడిగా వ్యవహరించిన రవికుమార్ 2022 అక్టోబర్‌లో ఆసంస్థను విడిచిపెట్టారు. ఆ మరుసటి యేడాది జనవరిలోనే కాగ్నిజెంట్‌లో సిఇఒగా చేరారు. ఈ రెండు ఐటి కంపెనీలు ఆరోగ్య సంరక్షణ సేవల రంగంలో పోటీపడుతున్నాయి. ఇన్ఫోసిస్ ఆదాయంలో దాదాపు 7.5శాతం లైఫ్ సైన్సెస్ విభాగం నుంచి పొందుతోంది.

## భారత్‌లో టెస్లా నియామకాలు షురూ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** టెక్ దిగ్గజం టెస్లా భారత్ మార్కెట్లోకి అడుగుపెట్టేందుకు ఎంతో కాలంగా ప్రయత్నాలుచేస్తోంది. కానీ సుంకాలు, ఇతరత్రా కారణాలతో ఆ ప్రణాళికలు ఇప్పటివరకూ కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు అందుకు సంబంధించి కీలక ముందడుగు పడినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ కంపెనీ భారత్‌లో నియామకాల ప్రక్రియ చేపట్టి, ఎంట్రీపై సంకేతాలిచ్చింది. భారత ప్రధాని నరేంద్రమోడీతో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ భేటీ అయిన కొన్ని రోజులకే ఈ పరిణామాలు చోటు చేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. కస్టమర్ రిలేటెడ్, బ్యాక్‌ఎండ్ జాబ్ సహా 13 ఉద్యోగాల భర్తీకి అభ్యర్థులు కావాలంటూ టెస్లా సోమవారం తమ లింక్డిన్ పేజీలో ఓ ప్రకటన చేసింది. ఇందులో సర్వీస్ టెక్నీషియన్, అడ్వైజరీ సహా కనీసం ఐదు పొజిషన్లకు ఉద్యోగులను ముంబై, ఢిల్లీ రెండు చోట్లా నియమించుకోనున్నట్లు కంపెనీ తెలిపింది. ఇక కస్టమర్ ఎంగేజ్‌మెంట్ మేనేజర్, డెలివరీ ఆపరేషన్స్ స్పెషలిస్ట్ వంటి ఉద్యోగులను కేవలం ముంబై కేంద్రంగా తీసుకోనున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొంది. టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించేందుకు 2021




నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందుకోసం 'ఇవి'లపై దిగుమతి సుంకాలను గణనీయంగా తగ్గించాలని మస్క్ కంపెనీ డిమాండ్ చేసింది. ఇందుకు కేంద్రప్రభుత్వం కొన్ని షరతులు విధించింది. దేశీయంగా తయారీ ప్రారంభించడంతో పాటు ప్రాంతీయంగానే విడిభాగాలు కొనుగోలు చేయాలన్న కండీషన్ పెట్టింది. ఇందుకు మస్క్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీంతో టెస్లా ఎంట్రీ ఆలస్యమవుతూ వస్తోంది. ఈ క్రమంలోనే ఇటీవల 40వేల డాలర్ల కంటే ఎక్కువ ఖరీదైన హైఎండ్ కార్లపై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని 110 శాతం నుంచి 70శాతానికి తగ్గించింది. మరోవైపు గత వారం అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీతో మస్క్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో సుంకాల అంశం చర్చకు వచ్చినట్లు తెలిసింది. తాజా పరిణామాలతో త్వరలోనే దేశీయ రోడ్లపై టెస్లా కార్లు చక్కర్లు కొట్టే అవకాశాలున్నట్లు ఆటో రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 18:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల మధ్య ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. రోజంతా తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొన్న సూచీలు, చివరికి ఫ్లాట్‌గా ముగిసాయి. సెన్సెక్స్ 20 పాయింట్లు క్షీణించి 75,967 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 14 పాయింట్లు నష్టపోయి 22,945 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి, టిసిఎస్, సన్‌ఫార్మా, ఏసియన్ పెయింట్స్, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, జొమాటో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్‌బ్యారెల్ ధర 75.84డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2,925.20 డాలర్ల వద్ద నిలిచింది. అదేవిధంగా డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.86.96 వద్ద స్థిరపడింది.



## రూ.81వేల కోట్లు బిగ్ ఇన్వెస్టర్ల సంపద హుష్‌కాకి!


**ముంబై, ఫిబ్రవరి 18:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గత కొన్ని నెలలుగా తీవ్రమైన అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్‌ఐఐ) విక్రయాలతో సూచీలు భారీగా పతనమయ్యాయి.దీంతో చాలా మంది రిటైల్ ఇన్వెస్టర్ల పోర్ట్ ఫోలియోలు కరిగిపోయాయి. ముఖ్యంగా కొత్తగా మార్కెట్లోకి వచ్చినవారు ఈ నష్టాలు చూసి తలలు పట్టుకుంటున్నారు. సాధారణ ఇన్వెస్టర్లే కాదు, దేశంలోని పెద్ద పెద్ద ఇన్వెస్టర్లుగా పేరొందిన వారి పోర్ట్‌ఫోలియోలూ ఇందుకు మినహాయింపు కాదని తాజా డేటా చెబుతోంది. సెన్సెక్స్ గతేడాది గరిష్టంగా 85వేల మార్కు దాటింది. నిఫ్టీ కూడా 26వేలమార్కును అందుకుంది. ఆ తర్వాత మొదలైన అమ్మకాల ఒత్తిడితో రెండు బెంచ్‌మార్క్ సూచీలు భారీగా పతనమయ్యాయి. సెన్సెక్స్ 11శాతం కరెక్షన్‌కు లోనైంది. నిఫ్టీ ఏకంగా 15శాతం క్షీణించి 22,800 పాయింట్ల స్థాయి వద్ద కొనసాగింది. డీమార్ట్ పేరుతో రిటైల్ చైన్ నిర్వహిస్తున్న రాధాకృష్ణ దమానీ వ్యాపారవేత్తే కాదే, ప్రఖ్యాత ఇన్వెస్టర్ కూడా. ఆయన సంపద అక్టోబరు 1 నుంచి దాదాపు 28వేల మేర క్షీణించింది. అంటే దాదాపు రూ.64వేల కోట్లు కోల్పోయారు. ఆయన పోర్ట్‌ఫోలియో విలువ రూ.2.31 లక్షల కోట్ల నుంచి రూ.1.67 లక్షల కోట్లకు తగ్గింది. ఒక్క దమానీ మాత్రమే కాకుండా ప్రముఖ ఇన్వెస్టర్ల దివంగత రాకేష్ ఝున్‌ఝున్‌వాలా కుటుంబం కూడా 18శాతం విలువను కోల్పోయింది. ప్రస్తుతం ఆ కుటుంబం పోర్ట్‌ఫోలియో విలువ రూ.59,709 కోట్లుగా ఉంది. వీరితో పాటు హేమంత్ కొఠారి 28శాతం, ఆకాష్ బన్సాలీ




15శాతం చొప్పున వారి పోర్ట్‌ఫోలియోలు క్షీణించాయి. ముకుల్‌అగర్వాల్, ఆశిష్‌ధావన్, నిమేశ్ షా, యుసప్ఫాలీ కదేర్, ఆశిష్ కచోలియా, అనిల్‌కుమార్ గోయల్ వంటివారు ఈటాప్-10 జాబితాలోఉన్నారు. వీరితోపాటు విజయ్‌కేడియా, హితేష్ దోషి, విశ్వాస్ పటేల్, అనుజ్ సేథ్ వంటి పేరొందిన ఇన్వెస్టర్ల సంపదా ఆవిరైంది.

## జియో థింగ్స్‌తో ప్యూర్ 'ఇవి' టైఅప్

**ముంబై, ఫిబ్రవరి 18:** ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారు ప్యూర్ 'ఇవి' తన ఉత్పత్తుల్లో స్మార్ట్ డిజిటల్ క్లస్టర్లను ఏకీకృతం చేయడానికి జియో ప్లాట్‌ఫామ్ లిమిటెడ్ అనుబంధ సంస్థ జియో థింగ్స్ లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం వల్ల అధునాతన ఐఒటి పరిష్కారాలు, అంతరాయం లేని కనెక్టివిటీ, పూర్తి డిజిటల్ ఇంటిగ్రేషన్‌ను అందించేందుకు తోడ్పడుతుందని కంపెనీ తెలిపింది. జియోథింగ్స్ ఇంటిగ్రేషన్ సాయంతో ద్విచక్రవాహనంలో ఎంటర్‌టైన్‌మెంట్, నావిగేషన్ సేవలు వంటి వాటిని వాయిస్ ద్వారా నియంత్రించవచ్చని సంస్థ తెలిపింది. వాహనదారులు వారి ప్రాధాన్యతలకు అనుగుణంగా వాహనంలోని టెక్నాలజీ ఇంటర్‌ఫేస్‌ను మార్చుకోవచ్చు. అందుకోసం వాయిస్ కమాండ్లను ఉపయోగించవచ్చు. దాంతో మెరుగైన రైడింగ్ అనుభూతిని పొందవచ్చని కంపెనీ స్పష్టం చేసింది. ప్యూర్ 'ఇవి' జియోథింగ్స్ స్మార్‌డిజిటల్ క్లస్టర్ల సాయంతో ఎండ్-టు-ఎండ్ ఐఒటి పరిష్కారాలు అందించేందుకు ప్రయత్నిస్తుంది. వాహనాల పనితీరును ట్రాక్ చేయడానికి 4జి కనెక్టివిటీ ఎనేబుల్ చేసిన టెలిమాటిక్స్ ద్వారా రియల్ టైమ్‌లో వాహనంకండిషన్‌ను పర్యవేక్షించవచ్చు. ఇందుకోసం జియోథింగ్స్ 4జి స్మార్ట్ డిజిటల్ క్లస్టర్ ఆండ్రాయిడ్ ఓపెన్ సోర్స్ ప్రాజెక్ట్ (ఎఒఎస్‌పి) 'అవ్ని ఒఎస్'ను ఉప యోగిస్తుంది. ఇది రియల్ టైమ్ డేటా అనలిటిక్స్, టూ వీలర్ ఇంటర్‌ఫేస్ కస్టమైజేషన్, ఫుల్ హెచ్‌డి టచ్‌స్క్రీన్ డిస్‌ప్లే కంపాటబిలిటీని అందిస్తుంది. జియోస్టోర్, మ్యూజిక్ స్ట్రీమింగ్, వెబ్‌బ్రౌజింగ్, హ్యాండ్స్ ఫ్రీవాయిస్ అసిస్టెన్స్, నావిగేషన్, గేమింగ్‌తో పాటు మరెన్నో సదుపాయాలను అందిస్తున్నారు. జియో థింగ్స్ ఐఒటి టెక్నాలజీసాయంతో ప్యూర్ 'ఇవి' ఉత్పత్తులను పరిశ్రమ అత్యున్నత ప్రమాణాలకు తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు, ఎండి డాక్టర్ నిశాంత్ దోంగారి అన్నారు. వాహనాల సామర్థ్యం, ఎలక్ట్రిక్ మొబిలిటీని పెంచాలనిలక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. సంస్థ వినియోగదారులకు సాంకేతికతసాయంతో మెరుగైన కనెక్టివిటీ,ఫంక్షనాలిటీని అందించనున్నట్లు చెప్పారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.